నిఖార్సయిన వార్తల నిజరూపం
# నేటిధాత్రి®
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY

20 YEARS ANNIVERSARY నేటిధాత్రి
20 ఏళ్ల వసంతం
మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్

మంగళవారం 22-10-2024 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 172 రూ॥ 6.00

# "సివిల్ సప్లై" ప్రక్షాళన జరిగే(నా)..!

# కలుపుతున్నారా! విడదీస్తున్నారా!!

భీఫి ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

## మిల్లర్ల మధ్య అగాధం పెంచుతున్నారా!

- డిఫాల్టర్లు ఎక్కువగా బాయిల్డ్ మిల్లర్లే వున్నారు.
- వారితో మాత్రమే చర్చలు జరిపి ఏం సంకేతాలు పంపిస్తున్నారు.
- హాలు సరిపోదని బాయిల్డ్ మిల్లర్ల సమావేశంతో మమ అనిపించారు.
- హాలు చిన్నదన్న సాకుతో రా రైస్ మిల్లర్లను దూరం పెడుతారా!

- తక్కువ సంఖ్యలో వున్న యూనియన్‌తో చర్చలతో ఏం సందేశమిస్తున్నారు.
- కమిషనర్ తో చర్చలకు హాజరైన యూనియన్ లీడర్లే వేల కోట్ల బకాయిలున్నారు.
- డిఫాల్టర్లకు వడ్లు ఇవ్వము అని మళ్లీ వారితోనే చర్చలు జరిపడాన్ని సబ్ కమిటీ ఎలా సమర్థించుకుంటుంది.
- సబ్ కమిటీ నిర్ణయం మిల్లర్ల మధ్య మరింత దూరం పెంచదా!
- సబ్ కమిటీ మిల్లర్లందరినీ ఏకతాటిపైకి తేస్తుందా లేదా!
- రా రైస్ మిల్లర్లు వేరు, బాయిల్డ్ రైస్ మిల్లర్లు వేరు.
- రెంటికీ వేరు వేరు సంఘాలున్నాయి.
- బాయిల్డ్ మిల్లర్ల యూనియన్‌తో చర్చలు జరిపితే సరిపోతుందా!
- రా రైస్ మిల్లర్లతో చర్చలు చేయరా!
- రా రైస్ మిల్లర్లు అడిగితే రేపు పిలుస్తామన్నారు.
- ఆ రేపు వెళ్లిపోయి వారం రోజులకొస్తోంది.
- ప్రభుత్వం వడ్లు సేకరించే పని మొదలు పెట్టింది.
- తెలంగాణలో రా రైస్ మిల్లర్ల సంఖ్య ఎక్కువ.
- బాయిల్డ్ రైస్ మిల్లర్లు తక్కువ.
- ఆధిపత్యపోరుకు దారి తీయదా!
- వారిని కూడా పిలిచి మాట్లడలేరా!
- మిల్లర్ల దోపిడీకి అడ్డుకట్ట వేయాలి.
- దళారులు దోచుకుపోకుండా చూడాలి.

- కమిషనర్ నిర్ణయం ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తుంది.
- మంత్రులను రాజకీయంగా ఇబ్బందుల పాలు చేస్తుంది.
- మిల్లర్ల తో మాట్లాడితేనే వారి సమస్యలు మంత్రులకు తెలుస్తుంది.
- కమిషనర్ మాత్రమే జోక్యం చేసుకుంటే మొదటికే మోసం వస్తుంది.
- ప్రతిపక్షాలకు మళ్ళీ ఆయుధమిచ్చినట్లౌతుంది.
- ప్రభుత్వం విమర్శల పాలౌతుంది.
- పెద్ద ఎత్తున ఆరోపణలు ఎదుర్కోవాల్సి వస్తుంది.
- రెండు రకాల మిల్లర్ల సమావేశం మంత్రుల సాక్షిగా జరగాలి.
- ఏక కాలంలో ఒకే వేదికపై సమస్యలు వినాలి.
- రా రైస్ మిల్లర్ల సమస్యలు కూడా తెలుసుకునే ప్రయత్నం చేయాలి.
- మిల్లర్ల వ్యవస్థలో ఆధిపత్య దోరణికి ఫుల్ స్టాప్ పడాలి.
- మొత్తంగా ప్రభుత్వానికి రావాల్సిన బకాయిలు వసూలు కావాలి.

## మిల్లర్ల మధ్య విభజన లేకుండా సమన్వయపర్చాలి.

హైదరాబాద్,నేటిధాత్రి:
రాష్ట్ర ప్రభుత్వం మిల్లర్లతో జరిపే చర్చల్లో కొన్ని తప్పులు దొర్లుతున్నాయి. మిల్లర్ల మధ్య అగాధాలకు కారణమౌతున్నాయి. వారి మధ్య దూరం మరింత పెంచేందుకు దారి తీస్తున్నాయి. తెలంగాణలో మిల్లర్లు రెండు రకాలు. మిల్లర్లతో సబ్ కమిటీ సాగించిన చర్చల్లో వారిని కలుపుతున్నారా? విడదీస్తున్నారా? అన్న సందేహాన్ని మిల్లర్లు వ్యక్తం చేస్తున్నారు. కమిటీకి చైర్మన్‌గా వ్యవహరిస్తున్న కమీషనర్ చర్యలు పరోక్షంగా సబ్ కమిటీకి చెడ్డపేరు తెచ్చేలా వుందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. తెలంగాణలో రా రైస్ మిల్లర్లు, బాయిల్డ్ రైస్ మిల్లర్లు వున్నారు. రెండు దశాబ్దాల క్రితం వరకు బాయిల్డ్ రైస్ మిల్లులే తెలంగాణలో ఎక్కువగా వుండేది. కాని ఇప్పుడు రా రైస్ మిలర్ల సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది. రా రైస్ మిల్లుల సంఖ్యతో పోల్చితే బాయిల్డ్ రైస్ మిల్లులు నాలుగో వంతు కూడా వుండవు. కాని యూనియన్ మాత్రం బాయిల్డ్ రైస్ మిల్లర్ల చేతిలోనే వుంది. ఆ విషయంలో ఎప్పుడూ రా రైస్ మిల్లర్లు కూడా పెద్దగా పట్టించుకోలేదు. కాని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చర్చలకు పిలిచిన సందర్భంలో బాయిల్డ్ రైస్ మిల్లర్లను మాత్రమే పిలిచారు. వారితో కమీషనర్ చర్చలు జరిపారు. ఈ విషయం తెలుసుకున్న రా రైస్ మిల్లర్లు మాతో సమావేశం ఎందుకు నిర్వహించలేదని ప్రశ్నించారు. అప్పుడు కమీషనర్ చెప్పిన సమాధానం విని రా రైస్ మిల్లర్లు ఆశ్చర్యపోయారట. మిల్లర్లతో సమావేశానికి అవసరమైన హాలు చిన్నది కావడం వల్ల బాయిల్డ్ రైస్ మిల్లర్లను మాత్రమే ఆహ్వానించడం జరిగిందన్నారట. పైగా ఒకటి రెండు రోజుల్లో రా రైస్ మిల్లర్లతో కూడా సమావేశం వుంటుందని చెప్పి పంపించారట. కాని ఇంత వరకు రా రైస్ మిల్లర్లకు ప్రభుత్వం నుంచి పిలుపు రాలేదు. సబ్ కమిటీ పేరుతో ఎలాంటి సమచారం అందలేదంటున్నారు. అసలు సమావేశానికి

మిగతా 12లో

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయండి

# నేటి ధాత్రి®

నిర్భయమైన వార్త నిజమైనం

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY

మంగళవారం 22-10-2024 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 172 రూ॥ 6.00

## దేశ భద్రత,ప్రజల రక్షణలో పోలీసుల పాత్ర ఎనలేనిది

- మరణించిన పోలీస్ కుటుంబాలకు 2కోట్ల వరకు సాయం
- ప్రజలు ప్రశాంతంగా ఉంటున్నారంటే పోలీసులే కారణం
- రాష్ట్ర అభివృద్ధిలోనూ పోలీసులదే కీలక బాధ్యత
- శాంతిభద్రతలతోనే రాష్ట్రానికి పెట్టుబడి అవకాశాలు
- అమరులైన పోలీస్ కుటుంబాలను ఆదుకుంటాం
- అమరపోలీసులకు నివాళి అర్పించిన సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,నేటిధాత్రి:
శాంతి భద్రతలు, నిఘా విషయంలో తెలంగాణ పోలీసుల పాత్ర కీలకమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దేశ భద్రత, ప్రజల రక్షణలో పోలీసుల పాత్ర ఎనలేనిదన్నారు. అమరులైన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు. విధి నిర్వహణలో మరణించిన అధికారులను గుర్తు చేసుకోవడం అందరికీ స్ఫూర్తిదాయకమని చెప్పారు. అమరులైన కానిస్టేబుల్, ఏఎస్సై కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్‌లోని గోషామహల్ స్టేడియంలో నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. విధి నిర్వహణలో అసువులుబాసి అమరులైన పోలీసులకు సీఎం

5 లో

## శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల కీలక పాత్ర

- అమరావతితోల శాశ్వత స్మారక స్థూపం ఏర్పాటు
- పోలీస్ అమరులకు నివాళి అర్పించిన సిఎం చంద్రబాబు

- విధి నిర్వహణలో ఎంతోమంది ప్రాణాలు విడిచారు

### ప్రజల మాన, ప్రాణ, ఆస్తులకు రక్షణగా నిలుస్తున్నారు

అమరావతి,నేటిధాత్రి:
శాంతి భద్రతల పరిరక్షణకు ఏపీ పోలీసులు అహర్నిశలు కృషి చేస్తున్నారని, ప్రజల మాన, ప్రాణ, ఆస్తులకు రక్షణగా నిలుస్తున్నారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్ర విభజన అనంతరం ఏపీ పోలీసు వ్యవస్థలో అనేక మార్పులు తీసుకువచ్చినట్లు ఆయన చెప్పారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సోమవారం విజయవాడలో అమరవీరుల స్థూపానికి సీఎం చంద్రబాబు ఘన నివాళులు అర్పించారు. ముందుగా ముఖ్యమంత్రితోపాటు హోంమంత్రి వంగలపూడి అనిత, ఏపీ డీజీపీ ద్వారక తిరుమలరావు పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. విధి నిర్వహణలో చాలా మంది పోలీసులు ప్రాణాలు విడిచి ప్రజల హృదయాల్లో త్యాగధనులుగా నిలిచారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అన్నింటికంటే పోలీసు శాఖ అత్యంత కీలకమని చెప్పారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. 'ఏ ప్రగతి జరగాలన్నా పోలీసులే కీలకం. ప్రజల ప్రాణాలు, ఆస్తులు కాపాడేందుకు రాత్రింబవళ్లు కష్టపడుతున్నారు. అహర్నిశలు శ్రమిస్తున్న పోలీసులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. ఉమ్మడి రాష్ట్రంలో నక్సలిజాన్ని ఉక్కుపాదంతో అణచివేశారు. ఫ్యాక్షనిజం, రౌడీల ఆట కట్టించారు.

శాంతిభద్రతలను కాపాడటంలో ఏమాత్రం రాజీలేదు. పోలీసుల సంక్షేమం మా ప్రభుత్వం బాధ్యత. పటిష్ఠ యంత్రాంగంగా తయారు చేయడం మా కర్తవ్యం. రాష్ట్ర విభజన తర్వాత పోలీసు వ్యవస్థలో అనేక మార్పులు

6 లో

సీఎం రేవంత్ రెడ్డి ఇంటి ముందు

## వీఆర్ఏల ధర్నా

వారసత్వ ఉద్యోగాలకు డిమాండ్

హైదరాబాద్ ,నేటిధాత్రి:
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి ముందు వీఆర్ఏలు ధర్నాకు దిగారు.

5 లో

## జీవో 29 రాజ్యాంగ విరుద్ధం

జీవో 29, 46 తప్పని హైకోర్టులో రుజువు చేయిస్తాం : కేటీఆర్

హైదరాబాద్,నేటిధాత్రి:
గ్రూప్-1 నియామకాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అభ్యర్థులకు జరుగుతున్న అన్యాయంపై బీఆర్ఎస్ పార్టీ చివరి వరకు పోరాడుతామని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తేల్చిచెప్పారు. జీవో 29, జీవో 46 తప్పని హైకోర్టులో రుజువు చేయిస్తామని, సమర్థవంతమైన న్యాయవాదితో వాదనలు వినిపిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. గ్రూప్-1 అభ్యర్థుల తరపున తమ పార్టీ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, దాసోజు శ్రవణ్.. పది మంది గ్రూప్ - 1 అభ్యర్థులతో కలిసి

5 లో

### గ్రూప్-1 పరీక్షల్లో జోక్యం చేసుకోలేం

- మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు సుప్రీం నిరాకరణ
- యధాతథంగా గ్రూప్ పరీక్షల నిర్వహణ

న్యూఢిల్లీ,నేటిధాత్రి:
తెలంగాణ గ్రూప్ - 1 అభ్యర్థుల పిటిషన్‌పై జోక్యం

## మోదీ వారసుడు జగన్

- మోడీకి అసలుసిసలు వారసుడు జగన్
- అందుకే చెట్టపట్టాలేసుకుని తిరిగాడు
- మీడియా సమావేశంలో షర్మిల ఘాటు విమర్శలు

విజయవాడ,నేటిధాత్రి:
మోడీకి అసలుసిసలు వారసుడు జగన్ అని, అందుకే చెట్టపట్టాలేసుకుని తిరిగాడని పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల ఘాటు విమర్శలు చేశారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తన జీవితం మొత్తం మత పిచ్చి బీజేపీనీ వ్యతిరేకిస్తే.. అదే బీజేపీకి జగన్ దత్తపుత్రుడు అయ్యాడని షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్ షర్మిల మీడియా సమావేశంలో వైసీపీ అధినేత

6 లో

ఉత్కంఠగా ముగిసిన గ్రూప్-1

## మెయిన్స్ తొలి రోజు పరీక్ష

హైదరాబాద్,నేటిధాత్రి:
తెలంగాణలో తొలిరోజు గ్రూప్-1 పరీక్ష ముగిసింది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 29 రద్దు చేయాలని కోరుతూ గ్రూప్ - 1 అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. పరీక్షను వాయిదా వేసేందుకు

5 లో

## మూసీపై పూటకో మాట

సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు కౌంటర్

హైదరాబాద్ ,నేటిధాత్రి:
మూసీపై పూటకో మాట మాట్లాడుతున్న సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. పలు సందర్భాల్లో.. పలు వేదికల్లో మూసీపై సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలను హరీశ్‌రావు గుర్తు చేశారు.
మూసీ పరివాహక అభివృద్ధి కోసం ఐదేండ్లలో రూ. లక్షా 50 వేల కోట్లతో ప్రణాళికలు సిద్ధం

5 లో

- చెత్త తరలింపు.. విద్యుత్ ఉత్పత్తిపై పరిశీలన
- అతిపెద్ద మాసో ప్లాంట్ పనీతిరుపై అధ్యయనం

## సియోల్‌లో మంత్రుల బృందం పర్యటన

హైదరాబాద్,నేటిధాత్రి:
దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో చెత్త నుంచి విద్యుదుత్పత్తి చేసే మాపో రిసోర్స్ రికవరీ ప్లాంట్‌ను మంత్రుల బృందం సందర్శించింది. అలాగే అక్కడ చెత్త సేకరణ, మురికి నీటి నిర్వహణ తదితర పద్ధతులను కూడా పరిశీలించింది. సియోల్‌లో తెలంగాణ మంత్రులు, అధికారుల బృందం పర్యటిస్తోంది. మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎంపీ

6 లో

## నేనేమైనా టెర్రరిస్టునా..?

పోలీసు అమరవీరులకు నివాళులర్పించే అర్హత నాకు లేదా..? : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

ఇంత భయపడుతున్నారు మేమంటే? ఎన్నాళ్లీ ఈ అరాచకాలు..? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

హైదరాబాద్,నేటిధాత్రి:
రాష్ట్ర ప్రభుత్వం గోషామహల్ పోలీసు స్టేడియంలో పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఐపీఎస్‌లతో పాటు పలువురు సీనియర్ ఐపీఎస్‌లను కూడా డీజీపీ జితేందర్ ఆహ్వానించారు.
అయితే పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా పరేడ్‌కు రావాలని మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు ప్రభుత్వం నుంచి అందింది. కానీ ఆర్ఎస్పీని నిన్న రాత్రిలో గృహ నిర్బంధంలో ఉంచారు పోలీసులు. ఇది సరైనా పద్ధతేనా అని డీజీపీని ఆర్ఎస్పీ ప్రశ్నించారు. విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు సోదరులకు నివాళులు అర్పించే అర్హత కూడా నాకు లేదా? నేనేమైనా టెర్రరిస్టునా..? అని నిలదీశారు. రేవంత్ రెడ్డి గారూ.. ఎందుకు

### ఆహ్వానించింది మీరే.. అరెస్ట్ చేసింది మీరే..

ఆర్ఎస్పీ హౌజ్ అరెస్ట్‌పై హరీశ్‌రావు ఫైర్

హైదరాబాద్,నేటిధాత్రి:
తెలంగాణ పోలీసుల అత్యుత్సాహంపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గోషామహల్

5 లో

## నేటికీ అందని వరదసాయం

- నిర్లక్ష్యంగా ప్రభుత్వం తీరు
- సీపీఐ ఆధ్వర్యంలో బాధితుల ఆందోళన

విజయవాడ,నేటిధాత్రి:
కృష్ణా నది వరదల వలన నష్టపోయిన వేల కుటుంబాలకు ఇప్పటికీ ప్రభుత్వం నుండి అందాల్సిన పరిహారం అందలేదని

6 లో

## జమిలి ఎన్నికలు కాదు.. మహిళలకు రక్షణ కల్పించాలి

భద్రాద్రి కొత్తగూడెం,నేటిధాత్రి:
దేశంలో మహిళలకు రక్షణ కరువు అయిందని సీపీఏం పోలిట్ బ్యూరో సభ్యురాలు బృందా కారత్ అన్నారు. కొత్తగూడెంలో ఐద్వా రాష్ట్ర మహాసభలు

5 లో

## మంత్రి చేయల్సిన పనులేనా?

- రోడ్డెక్కి ధర్నాలు చేయడం సబబేనా
- బండి సంజయ్‌పై కడియం ఘాటు విమర్శలు

జనగామ,నేటిధాత్రి:
కేంద్రమంత్రి అన్న ఇంగితం లేకుండా బండి సంజయ్ ఇష్టం వచ్చినట్లుగా రోడ్లపై ధర్నాలు చేయడమేమిటని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఘాటు వ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడతూ.. బండి సంజయ్ కేంద్రమంత్రి అని మరిచిపోయి సిగ్గు లేకుండా నడిరోడ్లపై దాడులు చేస్తున్నారని.. జ్ఞానం ఉందా అంటూ విరుచుకుపడ్డారు.

రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్య పరిష్కరించే విధంగా కృషి చేయాల్సింది పోయి రోడ్డు మీద

5 లో

## పత్తి రైతులను మోసం చేస్తే చర్యలు

- ప్రైవేటు వ్యాపారులకు మంత్రి తుమ్మల హెచ్చరిక
- ఖమ్మం జిల్లాలో పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మంత్రి

ఖమ్మం,నేటిధాత్రి:
పత్తి రైతులను మోసం చేసే ప్రైవేటు వ్యాపారులపై చర్యలు తప్పవని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు

హెచ్చరించారు. రైతులకు ఇబ్బంది లేకుండా రెవెన్యూ మార్కెటింగ్ అధికారులు దగ్గరుండి చూడాలని

5 లో

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
22-10-2024 మంగళవారం

## వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి

**వనపర్తి నేటిధాత్రి:**
వనపర్తి జిల్లా కేంద్రంలోని సోమవారం కలెక్టర్ కార్యాలయం ఐ.డి.ఓ.సి ప్రజావాణి హాల్లో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,అదనపు కలెక్టర్ లు సంచిత్ గంగ్వార్,నగేష్‌తో కలిసి ప్రజల నుండి ప్రజావాణి దరఖాస్తులు స్వీకరించారు.

## ఎబీఐ చైర్మన్ చల్ల శ్రీనివాసులు శెట్టికి సన్మానం

**వనపర్తి, నేటిధాత్రి :**
వనపర్తి పట్టణంలో పాత మార్కెట్ యార్డులో వినాయకుని దేవాలయంలో ఎస్బిఐ బ్యాంకు చైర్మన్ చల్ల శ్రీనివాసు లు శెట్టి దంపతులను ఆయన సోదరుడు చల్ల విజయ్ కుమార్ శెట్టి దంపతులను రాష్ట్ర జిల్లా ఆర్యవైశ్య సంఘం నేతలు ఘనంగా సన్మానం చేశామని జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి దాచ లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. సన్మానం కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి నాగబంది యాదగిరి మారం బాలేశ్వరయ్య శెట్టి గంజి మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు మారం బాలకృష్ణ శెట్టి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాశెట్టీ శ్రీనివాసులు జిల్లా ఆర్యవైశ్య సంఘం నేతలు ఆకుతోట దేవరాజ్ దాచ శివకుమార్ వనపర్తి పట్టణ అవోపా అధ్యక్షులు కలకొండ శ్రీనివాసులు వర్తక సంగం గౌరవ అధ్యక్షులు కొట్ర రామకృష్ణ వాసవి క్లబ్ వనితా క్లబ్ ఆర్యవైశ్య అనుబంధ సంఘాలు పాల్గొన్నారని ఆయన తెలిపారు..

# రైతులకు రైతుబంధు ఇవ్వాలి

- బీఆర్ఎస్ పార్టీ నాయకుల ధర్నా..
- రైతుబంధు రాకపోయి...
- కల్యాణ లక్ష్మి పెండ్లిలకు తులం బంగారం ఏమాయే...
- ప్రతి మహిళలకు 2500 రూపాయలు అసలుకే లేదాయే...
- కొల్చారం మండలం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఆవేదన.

**కొల్చారం (మెదక్), నేటిధాత్రి :**
కల్లబొల్లి మాటలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయలేదని కొల్చారం మండలం టిఆర్ఎస్ పార్టీ నాయకులు మండిపడ్డారు. రైతులకు రైతు భరోసా ఇవ్వాలని మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొల్చారంలో మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాంపల్లి గౌరీ శంకర్ గుప్తా ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మెదక్ – హైదరాబాద్ జాతీయ ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించి, కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రైతు రాజ్యమా రాక్షస రాజ్యమా.. రైతుబంధు రాకపోయే.. కల్యాణ లక్ష్మి పెళ్లిళ్లకు తులం బంగారం ఏమాయె... మహిళలకు 2500 అసలుకే లేదాయే... అని నినాదాలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం కల్లబొల్లి మాటలతో రైతులను మోసం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కల్యాణ లక్ష్మి ఆడపిల్ల పెళ్లి అయితే ఒక్క లక్ష ఒక్క వెయ్యి పదహరు రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పి ఇప్పటికి ఒక్క మహిళలకు కూడా ఇచ్చిన పాపాన పోలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఒక మహిళలకు 2500 రూపాయలు ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు మహిళలకు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు.
ఈ కార్యక్రమంలో కొల్చారం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్ గుప్తా, డిసిసి మాజీ చైర్మన్ ఎస్ నరేందర్ రెడ్డి, డిసిసి వైస్ చైర్మన్ అరిగే రమేష్ కుమార్, సీనియర్ నాయకులు సంతోష్ కుమార్, కాశీనాథ్, ముత్యం ప్రవీణ్ కుమార్, మండల యువత విభాగం అధ్యక్షుడు తుంకులపల్లి సంతోష్ రావు, రవితేజ రెడ్డి, బాగా రెడ్డి, వేమారెడ్డి, చిన్న ఘనపూర్ మాజీ సొసైటీ చైర్మన్ రంగారెడ్డి, సోమ నర్సింలు, ఆరే రవీందర్, నెల్లి కిష్టయ్య, రత్నయ్య, ఆంజనేయులు, తలారి దుర్గేష్ కొల్చారం మండలం మాజీ సర్పంచులు , ఎంపీటీసీలు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నష్ట పోయినా రైతులకు న్యాయం చేయాలి

### ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ శీలపాక నరేష్

**భూపాలపల్లి, నేటిధాత్రి :**
జంగేడు గ్రామంలో ఉన్నటువంటి పంట పొలాన్ని సందర్శించిన ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ శీలపాక నరేష్ అనంతరం బాధితులతో మాట్లాడుతూ జంగేడు గ్రామానికి చెందిన ఒంటేరు సమ్మయ్య అదే ప్రాంతంలో 32 గుంటల పంట పొలం ఉన్నది ఈ పంట పొలానికి సంబంధించి వాళ్ళు పట్టా పాస బుక్ దారులు తాతల కాలం నుంచి వాళ్ళు ఈ పొలాన్ని సాగు చేసుకుంటూ వస్తున్నారు యొక్క పొలాన్ని కొంతమంది అనగా కోడి సతీష్ కోడి మల్లయ్య కోడి అశోక్ రేణుకుంట్ల చంద్రయ్య అనే ఈ ముగ్గురు మా పంట పొలం మీద. 10/10/24 రాత్రి సుమారు రెండు గంటల ప్రాంతంలో గడ్డి మందుతో పంట పొలంపై పిచికారి చేయడం జరిగింది ఇలా గడ్డి మందు పంటపొలంపై కొట్టడం వలన ఆ పంట పొలం అంతా పూర్తిగా నాశనమైపోయింది దానివల్ల వారు ఎంతో నష్టపోయారు వాళ్లకు ఉన్నటువంటి ఏకైక దిక్కు ఈ పంట పొలం మాత్రమే దీని వల్ల వాళ్ళు ఎంతగానో ఇబ్బంది పడతా ఉన్నారు. ఇలా జరగడం వల్ల వాళ్ళు ఆత్మహత్యాయత్నానికి కూడా ప్రయత్నించడం జరిగింది. కావున అధికారులు వెంటనే స్పందించి పైన పేర్కొన్న వ్యక్తులు అందరి పై చట్టపరమైన చర్యలు తీసుకొని మా పంట పొలానికి మాకు రక్షణ కల్పించగలరు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అల్లూరి చందు,పింగిలి రమేష్ పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే

- కాంగ్రెస్ హయాంలో రైతులకు పెద్దపీట
- మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

**నిజాంపేట, నేటిధాత్రి :**
మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సోమవారం నిజాంపేట మండల కేంద్రములో పర్యటించారు. బచ్చురాజ్ పల్లి, రజక్ పల్లి, కల్వకుంట, కె.వేంకటాపూర్ గ్రామాల్లో సోసిటీ, ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రారంభించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మెదక్ జిల్లా వ్యాప్తంగా 478 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సన్న రకం ధాన్యానికి 500 రూ,, బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే ఆఖరి ధాన్యం వరకు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధరాములు, పంజా మహేందర్, నసిరుద్దీన్, మారుతి ,లింగం గౌడ్, లక్ష్మా గౌడ్ ,సత్యనారాయణ రెడ్డి, లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ,రైతులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకై వినతి పత్రం అందజేత

### ఐదవ వార్డ్ కౌన్సిలర్ జిలకర మహేష్

**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:**
క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డు అమరవాది గ్రామంలో అభివృద్ధి పనులు జరగడం లేదని, అభివృద్ధి పనులు సత్వరమే జరిపించేందుకు చొరవ తీసుకోవాలని సోమవారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ కు ఐదవ వార్డ్ కౌన్సిలర్ జిలకర మహేష్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ జిలకర మహేష్ మాట్లాడుతూ... డిఎంఎఫ్టి నిధులనుండి 59 లక్షల రూపాయలు 2023వ సంవత్సరంలో సిసి రోడ్ల, డ్రైనేజీల నిర్మాణాలకు మంజూరయ్యాయని, ఆర్ అండ్ బి అధికారులకు, కాంట్రాక్టర్లకు ఎన్నిసార్లు వినతి పత్రాలు అందించిన పనులు జరిపించడం లేదని అందువలననే సోమవారం మంచిర్యాల కలెక్టర్ కు పనులు జరిపించేలా చొరవ తీసుకోవాలని వినతిపత్రం అందించడం జరిగిందని పేర్కొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్

**తంగళ్ళపల్లి, నేటిధాత్రి :**
తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో నేరెళ్ల పాక్స్ చైర్మన్ కొండూరు భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేముల స్వరూపతిరుపతిరెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించాలని అలాగే ప్రభుత్వం కేటాయించిన మద్దతు ధరకు రైతులు వినియోగించుకోవాలని ముఖ్యంగా రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని రైతులకు తూకంలో ఎలాంటి పొరపాటు జరగకుండా సిబ్బందికి ఆదేశించామనిఈ సందర్భంగా తెలియజేశారు ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అనేక పథకాలు తీసుకొచ్చిందని తద్వారా రైతులు రుణమాఫీ గాని రైతు బీమా గాని ఇతర సంబంధించిన ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను రైతులు వినియోగించుకోవాలని రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి రైతుల అభివృద్ధికి కృషి చేయాలని ప్రభుత్వం రాష్ట్ర రైతులకు ఎప్పటికీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలోపాక్స్ వైస్ చైర్మన్ డైరెక్టర్లు ఏఎంసీ డైరెక్టర్లు మాజీ సర్పంచులు ఎంపీటీసీలుకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పార్టీ నాయకులురైతులు కార్యకర్తలు ప్రజలుతదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇచ్చిన హామీలు విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

- ఎటువంటి షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలి
- వానాకాలం రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ సర్కారు
- బీఆర్ఎస్ నాయకుల అధ్వర్యంలో నిరసన

**భద్రాచలం, నేటిధాత్రి :**
తెలంగాణ రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన రైతు హామీలు నెరవేర్చాలని వానాకాలం రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఫ్లకార్డులు చేతపట్టి స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ రైతాంగ వ్యతిరేక చర్యలు చేపడుతున్న కాంగ్రెస్ ద్వంద వైఖరి నశించాలని.. ఎన్నికల్లో సీట్ల కోసం రైతులకు రైతు కూలీలకు కౌలు రైతులకు రైతు భరోసా ఇస్తామని . బిఆర్ఎస్ ప్రభుత్వం 8000 ఇస్తున్నది. మేము 15000 ఇస్తామని మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు రైతు భరోసా రైతులకు ఎగబట్టి పెట్టుబడి సాయం మరిచి రైతులతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ విధానం నశించాలని అన్నారు.. ఆరు గ్యారెంటీలతో మహిళలకు మాయ మాటలతో గద్దెనీకిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు విస్మరించిందని ఎటువంటి సరదాలు లేకుండా రైతులకు రుణమాఫీ రైతులకు రైతు భరోసా రైతులకు ఎటువంటి సేవలు లేకుండా రైతు బీమా 24 గంటల వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు అందించాలని లేకపోతే రైతాంగ పోరాటం మరింత బలపడి కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పోరాటంలో కొట్టుకపోవడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు పార్టీ పడిసిరి శ్రీనివాస్. సీనియర్ నాయకులు బిరబోయిన వెంకట నరసమ్మ. అయినాల రామకృష్ణ .కోలా రాజు .గుంజా ఏడుకొండలు. తూటిక ప్రకాష్. కాపుల సూరిబాబు. బత్తుల నరసింహులు. పసుపులేటి రమేష్ .గోసుల శ్రీనివాస్. రాజుదేవర నాగరాజు.బడిశా నాగరాజు. కావూరి సీతామహాలక్ష్మి పూజల లక్ష్మి .నరసమ్మ .తేల్లం రాణి. సుశీలమ్మ. సలోమి .సలీమా . ప్రియాంక తదితరులు ఉన్నారు.

## జానకిరామ్ కు అరుదైన డాక్టరేట్ గౌరవ పురస్కారం

- యు.ఎస్. ఏ బార్కెల్ లోని తియోలాజికల్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ దీపక్ ఫెడ్రిడ్ చేతులమీదుగా సామాజిక సేవలో గుర్తించి డాక్టరేట్ పురస్కారం అందుకున్న డాక్టర్ జానకిరామ్

**కొల్చారం (మెదక్), నేటిధాత్రి :**
మానవతావాది, అందరి ఆత్మీయుడు, ప్రేమస్వరూపుడు, ప్రముఖ సమాజ సేవకుడు తూప్రాన్ ముద్దుబిడ్డ జానకిరామ్ కు అరుదైన డాక్టరేట్ గౌరవ పురస్కారం ను అమెరికా బర్కెల్ లోని తియోలాజికల్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ దీపక్ ఫెడ్రిడ్ చేతులమీదుగా సామాజిక సేవను గుర్తించి డాక్టరేట్ పురస్కారంను ఆదివారం సాయంత్రం నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ డాక్టర్ దీపక్ ఫిడ్రిడ్, డాక్టర్ వెంకటస్వామి ల చేతుల మీదుగా అందుకున్న డాక్టర్ జానకిరామ్ మాట్లాడుతూ తాను ఈ రోజు నా జీవితంలో మరువలేనిది, ఇది ఒక గొప్ప సువర్ణ అవకాశం అని అన్నారు. ఇందుకు ప్రోత్సహించిన డాక్టర్ వెంకట స్వామి గారికి, డాక్టరేట్ ప్రదానం చేసిన డాక్టర్ దీపక్ ఫీడ్రిడ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ దీపక్ ఫెడ్రిడ్ మాట్లాడుతూ గౌరవ డాక్టరేట్ ఒక నిర్దిష్ట రంగానికి, సమాజానికి విశిష్ట సేవలు అందించి, సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకున్న మహనీయుని తెలిపారు. ఆయన అందించిన సహకారాన్ని గౌరవించే మార్గంగా డాక్టరేట్‌ను జానకిరామ్ గారికి ఇవ్వబడిందనీ తెలిపారు. గౌరవ డాక్టరేట్ గ్రహీత జానకిరామ్ చేసిన సమాజ సేవకు గుర్తింపుగా అధికారికంగా అందించ బడిందన్నారు. ఉన్నత విద్యా అర్హతను కలిగిఉన్నారు. స్టింగర్ గా, మండల రిపోర్టర్ గా, తాలూకా రిపోర్టర్ గా, స్టాఫ్ రిపోర్టర్ గా, ప్రధాన సంపాదకులుగా, ఎడిటర్ గా, సి.ఈ.ఓ గా అంచలంచలుగా ఒక్కో మెట్టు ఎక్కుతూ ఓ దిన పత్రిక కు చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ జానకిరామ్ అన్ని రంగాల్లో రాణించారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ లో స్వయం సేవక్ గా, ఘట నాయకునిగా, ముఖ్య శిక్షక్ గా, ఓ.టి.సి ప్రథమ వర్ష పూర్తి చేసి సమాజ నిర్మాణానికి కృషి చేశారు. అంతే కాకుండా ప్రముఖ ఇంటర్ నేషనల్ లయన్స్ క్లబ్ లో చేరి క్లబ్ ప్రెసిడెంట్ గా, జోన్ చైర్మన్ గా, డిస్ట్రిక్ట్ చైర్మన్ గా వేల సంఖ్యలో సేవా కార్యక్రమాలు చేపట్టారనీ తెలిపారు. కరోనా సమయంలో నిరుపేదలకు నిత్యావసర వస్తువులు, మాస్క్ లు, మందులు అందించిన సేవాతత్పరుడన్నారు. కరోనా సమయంలో జాతీయ రహదారి బైపాస్ రోడ్డు గుండా కాలి నడకన వెళుతున్న వారికి కాళ్ళకు బొబ్బలు రావడం తో చెల్లించి 500 పాదరక్షలు (చెప్పులు) పంపిణీ చేశారు. ఆకలి తో అలమిటించిన వారి ఆకలి తీర్చడానికి భోజనం, పులిహోర ప్యాకిట్లు, త్రాగు నీటి సౌకర్యంతో పాటు ఉచిత వైద్య సేవలు అందించి సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్న జానకిరామ్ గారికి గౌరవ డాక్టరేట్ అవార్డు ప్రధానం చేయడం చాలా గర్వంగా ఉందని అన్నారు. గౌరవ డాక్టరేట్ అవార్డు అనేది డాక్టరేట్ సంస్థ తో ముందస్తు అందించబడిందన్నారు. అవార్డు గ్రహీత డాక్టర్ జానకిరామ్ సిఆర్ అడ్మినిస్ట్రేషన్‌లో డాక్టరేట్ గౌరవనీయుడు డాక్టర్ జానకిరామ్ అందుకని, అటువంటి డిగ్రీలు ఒకరి కరికులం విటే లో ఒక అవార్డుగా జాబితా చేయబడి ఉండి అందించబడిందన్నారు. ఈ గౌరవప్రదమైన డాక్టర్ జానకిరామ్ వినియోగానికి సంబంధించి, ఉన్నత సంస్థల విధానాల గౌరవ డాక్టరేట్ గ్రహీత డాక్టర్ జానకిరామ్ ఇక ముందు నుంచి డా" వారి పేరుకు ముందు వినియోగించడానికి ప్రధానం చేయడం జరిగింది. ఉన్నత సంస్థతో అనుసంధానించి మరింత సేవ చేయడానికి ప్రోత్సహిస్తూ జారీ చేయడం జరిగింది. ఇది వారి ఔన్నత్యానికి సంబంధించినది. విస్తృత సమాజంలో సంప్రదాయం ప్రకారం, గౌరవ డాక్టరేట్ గ్రహీత జానకిరామ్ కరస్పాండెన్స్‌లో "డా" శీర్షికను ఉపయోగించడానికి ప్రధానం చేయడం జరిగింది. గ్రహీత సంస్థ మౌఖికంగా, వ్రాతపూర్వకంగా "డా" అని సంబోధించవచ్చు అని అన్నారు. వారి వృత్తి/వ్యక్తిగత జీవితంలో "డా" అని సంబోధించవలెనని తెలిపారు. గౌరవాన్ని స్వీకరించడానికి జానకిరామ్ అర్హత పొందారని తెలియజేశారు. ఇక మీదట మౌఖికంగా, వ్రాతపూర్వకంగా ప్రసంగించడం కొనసాగుతుందనీ తెలిపారు. గౌరవ ఉపసర్గను జానకిరామ్ ఉపయోగించడానికి ప్రముఖ వ్యక్తుల జాబితాలో చేర్చడమైనందని పేర్కొన్నారు. డాక్టర్ జానకిరామ్ తన జ్ఞాపకాల ప్రక్రియ ఎడిటర్ గా రచయితగా కవిగా, సమాజ సేవకుడిగా ఆయన డాక్టరేట్ పొందారని, ఆయనకు డజన్ల కొద్దీ గౌరవ పురస్కారాలు లభించాయన్నారు. ఆయన కుటుంబం మరియు సన్నిహిత మిత్రులు అందరి వ్యక్తులచే "డా. జానకిరామ్" అని పిలవడానికి ఇష్టపడి. గౌరవ డాక్టరేట్ డిగ్రీలు పట్టా సర్టిఫికెట్ పొందారని తెలియజేశారు. గ్రాడ్యుయేషన్ వేడుకలో జానకిరామ్ కు ప్రధానం చేశారు. గ్రాడ్యుయేట్ల ముందు అంగీకార ప్రసంగం చేయడానికి డాక్టరేట్ గ్రహీత జానకిరామ్ ఆహ్వానించబడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమం వేడుక జానకిరామ్ జీవితంలో ముఖ్యాంశంగా ఉంటుందన్నారు. గౌరవ డాక్టరేట్ డిగ్రీ కోసం జానకీరాం నామినేట్ చేయగా అన్ని విషయాలు నిశితంగా పరిశీలించి అర్హుడిగా గుర్తించి డాక్టరేట్ ప్రదానం చేశామని స్పష్టం చేశారు. ఆమోదం పొందే ముందు అనేక కమిటీల ద్వారా అధికారిక ఆమోదం పొందిన తర్వాత మా ఆహ్వానం మేరకు జానకిరామ్ కు డాక్టరేట్ ప్రదానం చేశామన్నారు. సందర్భానుసారంగా జానకిరామ్ గారికి గౌరవ డాక్టరేట్లు ప్రదానం చేయబడ్డాయనీ తెలిపారు. ప్రామాణికత ద్వారా సంపాదించిన ప్రామాణికమైన డాక్టరేట్ గా పరిగణించబడుతుందని అన్నారు. డాక్టరేట్ అవార్డు గ్రహీత జానకిరామ్ అకడమిక్ స్కాలర్‌షిప్‌ను ప్రదర్శించి డాక్టరేట్ అవార్డుకు అర్హత సాధించాడని పేర్కొన్నారు. గణనీయమైన గౌరవ డాక్టరేట్ డిగ్రీల గ్రహీత జానకిరామ్ కు అకడమిక్ దుస్తులను అందించడం తో గౌరవ గ్రాడ్యుయేట్లు సముచితమైన పూర్తి–దుస్తుల గౌను ధరించి సర్టిఫికెట్ పొందారని తెలియజేశారు. డాక్టరేట్ అవార్డు డిగ్రీని గౌరవంగా పరిగణిస్తారనీ తెలిపారు. తగిన స్థాయి సాధించిన జానకిరామ్ గారికి శాశ్వతంగా ఇవ్వబడతాయన్నారు. నిర్దిష్ట పరిస్థితులలో జానకిరామ్ గారు నిర్వహించే కార్యాలయ స్వభావం, ప్రవచనం పూర్తి చేయడం రెండింటికీ డాక్టరేట్ అవార్డు డిగ్రీని ప్రదానం చేశామన్నారు. "డాక్టరేట్ అనేది పూర్తి అకడమిక్ డిగ్రీగా పరిగణించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటస్వామి, హర్షవర్ధన్ లు పాల్గొన్నారు.

## ముదిరాజ్ మహాసభ యువత విభాగం ఉపాధ్యక్షుడిగా జోడు ప్రదీప్

**భూపాలపల్లి, నేటిధాత్రి :**
తెలంగాణ ముదిరాజ్ మహాసభ జయశంకర్ జిల్లా భూపాలపల్లి యూత్ ఉపాధ్యక్షుడిగా జోడు ప్రదీప్ ముదిరాజ్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిరాజ్,రాష్ట్ర ముదిరాజ్ మహాసభ యువత విభాగం అధ్యక్షులు పండుగ బాలు ముదిరాజ్ నియామక పత్రం అందజేశారు. జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు జోరుక సదయ్య ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్ హాజరయ్యారు. ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడిగా జోడు ప్రదీప్ ముదిరాజ్ ను నియమించినట్లు ఆయన తెలిపారు ఈ సందర్భంగా ప్రదీప్ ముదిరాజ్ మాట్లాడుతూ తనమీద నమ్మకంతో జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించిన తెలంగాణ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంది అప్పజెప్పిన ఈ బాధ్యతలను పూర్తిగా న్యాయం చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు జోరుకా సదయ్య ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు చాడ కిష్ట స్వామి ముదిరాజ్ మత్స్య శాఖ జిల్లా చీఫ్ ప్రమోటర్ చేలుకల పాణి ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల రాజమౌళి ఉపాధ్యక్షులు జోడు శ్రీను,సాద మల్లయ్య గణపురం మండల అధ్యక్షులు బోయిని సాంబయ్య ముదిరాజ్ జిల్లా యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ దార్ల ఆనంద్ జిల్లా యూత్ అధ్యక్షులు మారబోయిన ధనుంజయ్ ప్రధాన కార్యదర్శి పిట్టల కేశవులు తదితరులు పాల్గొన్నారు.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
22-10-2024 మంగళవారం

# గుండెపోటుతో మరణించిన వేల్పుల శంకర్

**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:**
మందమర్రి మండలంలోని వెంకటాపూర్ ( గుడిపల్లి) అంబేద్కర్ కాలనీ లో మా పెద్ద నాన్న కుమారుడు వేల్పుల శంకర్ తండ్రి పెద్ద లింగయ్య. శంకర్ ఉదయం 9 గంటలకి లేచి స్నానం చేసి ఇంట్లోకి వెళ్తుండగా గుండె దగ్గర నొప్పివస్తుందని తన భార్యకి చెప్పగానే భార్య హడావిడిగా ఆటో కి ఫోన్ చేసి పిలిపించి ఆటోలో మం చిర్యాల ప్రభుత్వ హాస్పటల్‌కి తీసుకు వెళుతుండగా మార్గ మధ్యలో గుండెపోటుతో మరణించాడు. శంకర్ చాలా పెద్ద మనసు కలిగి ఉన్నవాడు ఎవరికి ఏ ఆపద వచ్చినా చాల. కంగారుగా వెళ్లి ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకుని సొంత కుటుంబంలో గా చూసేవారు చాలా నిరుపేద కుటుంబం ఇతనిది. రెక్క అడితే కానీ డొక్కాడని పరిస్థితి శంకర్ కుటుంబం. ఇతనికి భార్య, ముగ్గురు చిన్న పిల్లలు ఉన్నారు.

# కాలువల నిండా నిర్లక్ష్యమే!

## కాలువల గుండా నీరు అందక ఎండిపోతున్న పంటలు పట్టించుకోని అధికారులు.

**శాయంపేట, నేటిధాత్రి :**
రైతులకు ఎస్సారెస్పీ కాలువల ఆధారంగా పంటలు సాగవు తున్నాయి. ఎస్సారెస్పీ కాలువ అనేక మండలాల గుండా ప్రయాణించి పంటలకు నీరు అందుతుంది. మండలంలో రైతులు వాన కాలం,యాసంగి లో కాలువలద్వారా వచ్చే నీటితో చెరువులు నింపి సాగునీరు అందిస్తున్నారు కానీ మండల పరిధిలోని ఎస్సారెస్పీ 31 దాని ఉపకాల్వల అద్వా నంగా మారాయి ప్రధాన ఉప కాలువలు మరమ్మత్తులకు గురికాకపోగా పిచ్చిమొక్కలు పెరగడంలో సాగునీరు సాఫీగా పారడం లేదు.ఎస్సార్ ఎస్పీ కాలంలో దాదాపుగా 20 కిలోమీటర్ల మీద విస్తరించి ఉంది నిర్వాహన సక్రమంగా లేకపోవడంతో పిచ్చి మొక్కలతో నిండిపోయి దర్శనం ఇస్తుంది అలాగే చాలా చోట్ల సీసీ లేని దెబ్బతిండి కొన్ని చోట్ల మొక్కలు ఎక్కువగా పెరిగిన చెట్లను కొట్టి కాలువల పడేశారు కాలువలో పెరిగిన పిచ్చి మొక్కలు నిలిచిన మట్టి తొలగించేందుకు అధికారాలను దృష్టి సాధించలేక పోతున్నారు అధికారుల పర్యవేక్షణ కూడా రైతులు ఆరోపిస్తున్నారు వెంటనే మరమ్మత్తులు చేపట్టి కాలువల పూడికతీసి పిచ్చి మొక్కలను తొలగించి సాగునీరు అందించాలని రైతులు కోరుతున్నారు. ఒకవేళ ఇలా జరగకపోతే పంట పొలాలు ఎండిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు.

### రైతులు సొంత డబ్బులతో మరమ్మత్తు పనులు..

రైతులు సొంత డబ్బులతో పంట పొలాలకునీరు అందాలని కాలువ మరమ్మత్తు పనులు చేపట్టారు. కాలువ మధ్యలో రంధ్రము పడి వృధాగా పోతున్న నీటిని ఎండిపోతున్న పంటల వైపు తరలించారు.

### కాలువ మరమ్మతుచేసి నీరు అందేలా చూడండి..కాలువలను శుభ్రం చేయాలి..

### మూసికే అశోక్ రైతు (శాయంపేట మండలం)..

రైతులు వానకాలం యాసం గిలో ఎస్సారెస్పీ నీరు ఈసారి ఎక్కువగా వినియోగించుకునే అవకాశం ఉంది కానీ కాలువలు సరిగ్గా లేవు కాలువలో మట్టి పిచ్చి మొక్కలు పెరిగి, కొన్ని చెట్లను కొట్టి కాలువలో పడేయడం జరిగింది కాలువలు పరిస్థితి బాగాలేదు. ఎస్సాఎస్పి కాలువల్లో చెత్తా చెదారంతో పాటు కాలువలో మట్టిపూడిక పైరుకుపోయింది. కాలువలను శుభ్రం చేయించాలి దెబ్బతిన్న పలుచోట్ల మరమ్మతులు చేయించాలి. దీంతో కాలువలో చెట్లు పెరిగి పంట పొలాలకు నీరు అందడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలువను శుభ్రం చేయించి నీళ్లు అందేటట్లు చెయ్యాలని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఉద్యోగ నియామకాలలో మాదిగలకు అన్యాయం జరిగితే మలిదశ ఉద్యమమే

### ఎంహెచ్పీఎస్ వ్యవస్థపాక అధ్యక్షులు ఉపేందర్ మాదిగ

**పరకాల, నేటిధాత్రి :**
ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన వెంటనే అన్ని రాష్ట్రాల కంటే ముందే అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మైస.ఉపేందర్ మాదిగ తెలిపారు.ఎస్సీ వర్గీకరణను పక్కనపెట్టి ఉద్యోగ నియామకాలు చేస్తున్నారని మరోసారి తెలంగాణలో మాదిగ లను ఈ ప్రభుత్వం మోసం చేస్తుందని మండిపడ్డారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరాలోచించాలని ఉపసంఘం పేరుతో కాలయాపన చేయొద్దని కోరారు.వర్గీకరణ చేసేదాకా ఉద్యోగ ఖాళీలు చేయొద్దని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగ లకు తీరని అన్యాయం చేస్తుందని మరోసారి తెలంగాణలో మాదిగ మలిదశ ఉద్యమానికి ఈ ప్రభుత్వం ఉసిగోల్పుతుందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో మాదిగల పోరాటం ఎంతో ఉందని మాదిగల కృషి తోనే ఈరోజు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాడని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగలు జాతీయ స్థాయి ఉద్యమానికి సైతం సిద్ధమేనని హెచ్చరించారు.

# వరంగల్ జిల్లా డిఎంహెచ్‌వో ను వెంటనే సస్పెండ్ చేయాలి

### ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాలు

**వరంగల్, నేటిధాత్రి :**
స్థానిక వరంగల్ జిల్లా ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌ని ప్రజాసంఘాల,విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కలెక్టర్ ని కలిసి జిల్లాలో డిఎంహెచ్వోగా విధులు నిర్వహిస్తున్న వెంకట రమణ స్టాఫ్ నర్స్ రిక్రూట్మెంట్ లో మెరిట్ ఉన్న వ్యక్తుల వద్ద లంచాలు తీసుకోవడం,అంతేగాక పల్లె వెలుగు పోస్టింగ్ కోసం డాక్టర్ల నుండి డబ్బులు తీసుకోవడం, కంటి వెలుగు ప్రోగ్రాంలో ప్రతి యూనిట్‌కు ఒక వాహనాన్ని ఏర్పాటు చేసే దానిలో పూర్తిస్థాయిలో వాహనాలు కేటాయించకుండా అవినీతికి పాల్పడడం జరిగింది. ప్రైవేటు ఆసుపత్రి రెన్యువల్ కోసమని డాక్టర్ల నుండి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేయడం జరిగింది, గ్రామాలలోని ఆర్ఎంపిల వద్ద డబ్బులు వసూలు చేయడం, వీటన్నింటిలో బాధ్యులైన సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, మరియు సూపర్డెంట్‌లను వెంటనే సస్పెండ్ చేయాలని రెగ్యులర్ డిఎంహెచ్వో ను నియమించాలని కోరగా బదులుగా కలెక్టర్ 24 గంటల్లో విచారణ పూర్తి చేసి చర్యలు తీసుకుంటామని వివరించా రు. అనంతరం ప్రజా సంఘాలు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం అందించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో తడుగుల విజయ్ మాదిగ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు కట్ల రాజశేఖర్ మాదిగ ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు బొట్ల నరేష్ ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి కల్లెపెల్లి సురేష్ టిఆర్ఎస్ ఎస్సీ సెల్ నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి మాడ రంజిత్ టీజీవిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొడపాక రాజేందర్ డి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎండి రఫీ మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం

- ప్రభుత్వంలో దళితులకు ప్రత్యేక ప్రాధాన్యత
- ఎస్సీ విభాగం అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి

**పరకాల, నేటిధాత్రి :**
తెలంగాణ యూనివర్సిటీ, ఉస్మానియా యూనివర్సిటీకి దళిత జాతికి చెందిన ప్రొఫెసర్ యాదగిరికి మరియు నియామకమైన వారు దళిత జాతికి చెందిన వారిని వైస్ ఛాన్సలర్‌గా ఇటీవల ప్రకటించిన నేపథ్యంలో ఎస్సి విభాగం అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలి వద్ద ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చిత్రపటాలకు ఘనంగా పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా చంద్రమౌలి మాట్లాడుతూ దళితుల అభ్యున్నతి కోసం పాటుపడుతున్నటువంటిరాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల కోసం ప్రజాసంక్షేమ పథకాలతో మరియు ఎస్సీ సంక్షేమం కోసం మంచి పనులు చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే దళితులకు ప్రాధాన్యతనిస్తూ, ఇకముందు కూడా ప్రజా పాలనతో ప్రజా సంక్షేమం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమవుతుందని, ఈ తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ ద్వారానే త్వరలో రాబోయే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మరియు ఇతర సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గం ఎస్టీ సెల్ కన్వీనర్ పాలకుర్తి శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు పూరెల్ల సూర్యం, గోవింద సురేష్,ఒంటీరు వరుణ్, మడికొండ సంపత్,ఒంటేరు సుధాకర్,మడికొండ చంగల్, మేకల దేవరాజ్,తిక్క రామకృష్ణ,బొచ్చు రవికుమార్, ఎం.డి యాకూబ్ పాషా, రబ్బాని తదితరులు పాల్గొన్నారు.

# నూతన విద్యుత్ డిఈగా తిరుపతి బాధ్యతల స్వీకరణ

### మర్యాదపూర్వకంగా కలిసిన విద్యుత్ బీసీ అసోసియేషన్ సభ్యులు

**నర్సంపేట, నేటిధాత్రి :**
నర్సంపేట డివిజన్ విద్యుత్ శాఖ ఆపరేషన్ డివిజనల్ ఇంజనీర్ గా పీ.తిరుపతి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ విధులు నిర్వర్తించిన ఆర్.శ్రీదర్ కార్పొరేషన్ కార్యాలయానికి బదిలీపై వెళ్ళగా ఆయన మెట్ పెల్లి లో డీఈ విధులు నిర్వహిస్తున్న పి తిరుపతి నర్సంపేట డివిజన్ డీఈగా బదిలీపై వచ్చారు.ఈ నేపథ్యంలో సోమవారం పి తిరుపతి నర్సంపేట డివిజన్ డీఈగా తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.

**మర్యాదపూర్వకంగా కలిసిన విద్యుత్ బీసీ అసోసియేషన్ సభ్యులు..**

నర్సంపేట డివిజన్ విద్యుత్ శాఖ ఆపరేషన్ డివిజనల్ ఇంజనీర్ గా పీ.తిరుపతి సోమవారం బాధ్యతలు చేపట్టగా ఆయనను నర్సంపేట విద్యుత్ బీసీ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శాలువాతో సన్మచించారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ బి.జోగారావు,లైన్ మెన్ లు నాగార్జున,బేరి రాజు, హర్షవర్ధన్,ఏఎల్ఎంలు తోటరాజు, రాంబాబు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# భూమి అమ్మి మోసం చేసిన వారిపై కేసు నమోదు

**వీణవంక (కరీంనగర్ జిల్లా), నేటిధాత్రి:**
వీణవంక మండల పరిధిలోని హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన వ్యక్తి మేక రమేష్ తండ్రి రాజయ్య గారికి కరీంనగర్ నివాసులైన అన్ రెడ్డి ప్రకాష్ రెడ్డి అన్ రెడ్డి అరుణ వారికున్న 7 ఎకరాల 19 గుంటల వ్యవసాయ భూమిని 71,50,000/- అమ్ముతామని నమ్మించి మొత్తం రూపాయలు ముట్టిన తర్వాత 5 ఎకరాల 32 గుంటలు మాత్రమే పట్టా చేసి మిగతా భూమిని పట్టా చేయకుండా, ఇబ్బందులు పెడుతున్నారని, రిజిస్ట్రేషన్ చేయమని అడిగితే బెదిరిస్తున్నారని, నా వద్ద పైసలు తీసుకొని మోసం చేసినారు, అని మేక రమేష్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్సై తెలిపినారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హెల్త్ క్యాంపు

### ఆరోగ్య సూచనలు ఇచ్చిన డాక్టర్ ప్రహశిత్,మెడికల్ ఆఫీసర్ స్వాతి

**పరకాల, నేటిధాత్రి :**
పరకాల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం రోజున విద్యార్థులకు మెంటల్ హెల్త్ క్యాంపు కార్యక్రమంలో భాగంగా ప్రముఖ డాక్టర్ ప్రహశిత్ ఒత్తిడి నిర్వహణ గూర్చి మరియు ఒత్తిడి తగ్గించుకోవడానికి బాక్స్ బ్రీతింగ్ టెక్నిక్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది.అనంతరం రాయపర్తి మెడికల్ ఆఫీసర్ స్వాతి అయోడిన్ లోపిస్తే వచ్చే వ్యాధుల గూర్చి వివరించి హెల్త్ చెకప్ నిర్వహించి విద్యార్థులకు మందులను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కె.సంపత్ కుమార్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎండి.సర్దార్, అధ్యాపకులు,విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణలో బిజెపిని బలోపేతం చేయడమే లక్ష్యం

### ముఖ్య అతిథులుగా హాజరైన బీజేపీ రాష్ట్ర నాయకులు

**నెక్కొండ, నేటిధాత్రి:**
మండలంలోని పత్తిపాక తండాలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మండల బిజెపి అధ్యక్షుడు నాయిని అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్టి మోర్చా వరంగల్ జిల్లా అధ్యక్షుడు జాటు వీరన్న, వరంగల్ జిల్లా సభ్యత్వ నమోదు ఇంచార్జ్ కుసుమ సతీష్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నల వెంకటరమణ, హరి శంకర్, కుంభంపాటి పుల్లారావులు హాజరయ్యారు. అనంతరం కుసుమ సతీష్ మాట్లాడుతూ బిజెపితోనే బంగారు తెలంగాణ సాధ్యమవుతుందని భారత ప్రధాని నరేంద్ర మోడీ భారతదేశాన్ని బంగారు దేశంగా తీర్చిదిద్దాడని ప్రపంచంలోనే దేశాలన్నిటికీ భారతదేశం ఆదర్శంగా నిలవడంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ ఎంతో శ్రమించాడని బిజెపిలో చేరడం అంటే మన దేశాన్ని మనం కాపాడుకోవడం అని అన్నారు. అంతేకాక బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం లో ప్రజలందరూ ఉత్సాహవంతులుగా బిజెపి సభ్యత్వాన్ని తీసుకుంటున్నారని రానున్న పంచాయతీ ఎన్నికలలో 70 శాతం సర్పంచులు బిజెపి అభ్యర్థులు గెలవబోతున్నారని రానున్న రోజుల్లో తెలంగాణలో ఎదురులేని పార్టీగా బిజెపి నిలవబోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు అజ్మీర శ్రీనివాస్, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి పంజాల రాము, బిజెపి సీనియర్ నాయకులు దామరచర్ల రామారావు, శ్రీనివాస్, లక్ పతి, నరేష్, రాంపల్లి రాజగోపాల్, సాయిరాం, వీరస్వామి, భద్రమ్మ, లక్ష్మణ్ ,వెంకన్న, బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# స్వేరోస్ నేషనల్ కన్వెన్షన్ మహాసభను విజయవంతం చేయండి

**హనుమకొండ, నేటిధాత్రి:**
తేది 27-10-2024 ఆదివారం రోజున ఉదయం 10-00 గంటలకు సిద్దిపేట జిల్లా,బెజ్జంకి మండల కేంద్రంలో తలపెట్టిన స్వేరోస్ నేషనల్ కన్వెన్షన్-2024, 6వ మహాసభను విజయవంతం చేయాలని ఈరోజు చాతల్ల సదానందం ఎస్ఎన్సి-2024 వరంగల్ ఉమ్మడి జిల్లా ఇంఛార్జి ఆద్వర్యంలో హనుమకొండ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర గోడపత్రికను ఆవిష్కరణ చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీ పుల్ల కిషన్ రాష్ట్ర కో-కన్వీనర్, దారమల్ల ప్రకాష్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, హాజరై మాట్లా డుతూ విద్యా, ఆరోగ్యం,ఆర్థికం, గురించి స్వేరోస్ నెట్ వర్క్ పనిచేస్తుంది అని అన్నారు. ఇట్టి ఎస్ ఎన్ సి మహాసభకు ముఖ్యఅతిథిగా స్వేరోస్ ఫౌండర్ చైర్మన్ శ్రీ డాక్టరు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ వస్తున్నారు కావున విద్యార్థులు, తల్లితండ్రులు, ఉద్యోగులు,మేదావులు,కార్మికులు, కర్షకులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవతం చేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో మారపల్లి మ నోజ్ రాష్ట్ర ఈసీ సభ్యులు, పసుల శివ,రమాకాంత్,రా జేంద్ర ప్రసాద్, ఎస్ ఎస్ యు ఎల్తురి సాయి కుమార్, శివ,మామిడాల ప్రవీణ్, కొల్లూరి రజిత,మహేందర్, ఎర్ర చంద్రమౌళి, మనోజ్,బోల్లే మధుకర్,శనిగరం శ్రీనివాస్,సాజన్,చందు పాలుగొన్నారు.

# సమ్మెకే సిద్ధమంటున్న కార్మికులు

- జైపూర్ ఎస్టిపిపిలో త్వరలో మూగనున్న సమ్మె సైరన్
- 98 శాతం కార్మికులు సమ్మెకు సిద్ధం

**జైపూర్, నేటిధాత్రి:**
మంచిర్యాల జిల్లా జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్టు నందు ఎస్టిపిపి కాంటాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటుచేసిన అభిప్రాయ సేకరలో పోస్టల్ బ్యాలెట్ నందు 1021 మంది కార్మికులు సమ్మె చేయాలని తమ ఓటు హక్కు వేయడం జరిగింది.గత రెండు సంవత్సరాల కాలం నుండి పవర్ ప్రాజెక్టు నందు పనిచేస్తున్న మరియు భూమి కోల్పోయి రెగ్యులర్‌గా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు అలాగే అందరికీ అలవెన్సులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అనేకసార్లు సంబంధిత ఆఫీసర్లకు, కాంట్రాక్టర్లకు హెచ్ఎంఎస్ యూనియన్ వినతిపత్రాలు అందజేశారు.దాంతోపాటు ఆర్ఎల్ సి హైదరాబాదు వారి సమక్షంలో చర్చలు కూడా నిర్వహించడం జరిగింది. రీజినల్ లేబర్ కమిషనర్ తప్పకుండా ఎస్టిపిపి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించినప్పటి కూడా సంబంధిత ఆఫీసర్లు,కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడం జరిగింది.ఈ నేపథ్యంలో సమ్మె చేయడానికి హెచ్ఎంఎస్ యూనియన్ నిర్ణయించడం జరిగినప్పటికీ అంతకుముందు సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్టు నందు పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల అభిప్రాయాలను సేకరించడం కోసం సమస్యల సాధన కోసం సమ్మె చేద్దామా వద్దా అనే విషయంపై కార్మికులకే అట్టి నిర్ణయాన్ని వదిలివేసి సీక్రెట్ బ్యాలెట్ పేపరు నిర్వహించడం జరిగింది.ఈరోజు సోమవారం నుండి ఉదయం 7 గంటల నుండి 2 షిఫ్ట్ మూడు గంటల వరకు ఎస్టిపిపి నందు సుమారు 1400 మంది కార్మికులు పనిచేస్తుండగా 1021 మంది కార్మికులు ఇట్టి ఓటింగ్లో పాల్గొన్నారు.అందులో 9 మంది మాత్రమే సమ్మె వద్దని తమ అభిప్రాయాన్ని ఓటు హక్కు ద్వారా తెలియజేశారు. మిగతా 1021 మంది కాంటాక్ట్ కార్మికులు సమస్యల సాధన కోసం సమ్మె చేయాలని హెచ్ఎంఎస్ యూనియన్ కు మద్దతుగా ఓటు వేయడం జరిగిందనీ,కాబట్టి కార్మికుల సమస్యల కోసం హెచ్ఎంఎస్ యూనియన్ తొలుత ఒక్కరోజు టోకెన్ సమ్మె చేయాలని నిర్ణయం తీసుకుంది.సమస్యలు పరిష్కారం కానట్లయితే నిరవధిక సమ్మె కూడా చేయడానికి హెచ్ఎంఎస్ యూనియన్ సిద్ధంగా ఉందనీ,ఇప్పటికైనా సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్టు అధికారులు,కాంట్రాక్టర్లు అందరూ కూడా సహకరించి సమ్మె కాకుండా కాంట్రాక్టు కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని హెచ్ఎంఎస్ యూనియన్ డిమాండ్ చేస్తుంది. ఒకవేళ నిర్లక్ష్యం వహించినట్లయితే నిరవధిక సమ్మెను చేయడానికి హెచ్ఎంఎస్ సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం ఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహమ్మద్,శ్రీరాంపూర్ ఏరియా పాధ్యక్షుడు తిప్పరాపు సారయ్య,సెక్రెటరీ అనిల్ రెడ్డి, ఎస్టిపిపి హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి విక్రమ్ కుమార్, ఉపాధ్యక్షుడు చిప్పకుర్తి సంపత్,సాయి కృష్ణారెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రదీప్ రెడ్డి,ఆర్గనైజింగ్ సెక్రటరీ నవీన్ చారి,రిక్కుల సంతోష్ రెడ్డి,పబ్లిక్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రిక్కుల నరసింహారెడ్డి, శ్రీధర్,ట్రెజరీ సత్యనారాయణ చారి మరియు నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా పోలీస్ సంస్కరణ దినోత్సవం

- పోలీస్ అమరవీరులను స్మరించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిది
- ప్రిన్సిపాల్ చిలువేరు సురేందర్

**పరకాల, నేటిధాత్రి :**
జిల్లా పరిషత్ (బాలుర) ఉన్నత పాఠశాలలో పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా కొవ్వొత్తులు వెలిగించి వారికి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు చిలువేరు సురేందర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణాలు విడిచిన పోలీసులను స్మరిస్తూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21వ తేదీనాడు పోలీసుల సంస్కరణ దినంగా దేశవ్యాప్తంగా జరుపుకుంటామని తెలిపారు. 1959 అక్టోబర్ 21న డిఎస్పి కరణ్ సింగ్ నేతృత్వంలో పంజాబ్ కు చెందిన 21 మంది సభ్యుల బృందం సరిహద్దుల్లో విధులు నిర్వహిస్తుండగా చైనా రక్షణ బలగాలు సియాచిన్ భూభాగాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించడంతో సిఆర్పిఎఫ్ దళం హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో ఎదురొడ్డి పోరాడారు.ఆ పోరాటంలో 10 మంది భారత జవాన్లు ప్రాణాలను కోల్పోయారు హాట్ స్ప్రింగ్ అంటే వేటి నీటి బుగ్గ అని అర్థం కానీ భారత జవాను రక్తంతో తడిసిన హాట్ స్ప్రింగ్స్ నెత్తుటి బుగ్గగా మారి పవిత్ర స్థలంగా రూపు దిద్దుకుంది ప్రతి ఏడాది అన్ని రాష్ట్రాల పోలీస్ తో కూడిన బృందం ఈ ప్రాంతాన్ని సందర్శించి నివాళులు అర్పిస్తారని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం ఎండి.షేక్ దావుద్,డి.భద్రయ్య,పి.సుచరిత,ఓ.భాగ్యమ్మ,కే.అరుణ,టి.శ్రీనాథ్,ఎస్.కరిత కుమారి, డి.నాగయ్య, జి.సంజీవయ్య,ఏం.బిక్షపతి మరియు ట్రైనీ టీచర్లు,ఆఫీస్ సబడినేట్లు,లక్ష్మమ్మ,వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# దేశ భద్రత,ప్రజల రక్షణలో పోలీసుల పాత్ర ఎనలేనిది

**హైదరాబాద్,నేటిధాత్రి:**
శాంతి భద్రతలు, నిఘా విషయంలో తెలంగాణ పోలీసుల పాత్ర కీలకమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దేశ భద్రత, ప్రజల రక్షణలో పోలీసుల పాత్ర ఎనలేనిదన్నారు. అమరులైన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు. విధి నిర్వహణలో మరణించిన అధికారులను గుర్తు చేసుకోవడం అందరికీ స్ఫూర్తిదాయకమని చెప్పారు. అమరులైన కానిస్టేబుల్, ఏఎస్సై కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్‌లోని గోషామహల్ స్టేడియంలో నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. విధి నిర్వహణలో అసువులుబాసి అమరులైన పోలీసులకు సీఎం నివాళులర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ ప్రసంగిస్తూ.. అమరులైన పోలీస్ అధికారులందరికీ ప్రభుత్వం తరపున ఘన నివాళులర్పించారు. 140 కోట్ల దేశ జనాభా ప్రశాంతంగా ఉంటున్నారంటే అందుకు పోలీసులే కారణమన్నారు. రాష్ట్రం అభివృద్ధి పదంవైపు నడవాలంటే పోలీసులు కీలకమన్నారు. నిరుద్యోగుల సమస్య, శాంతి భద్రత లేని రాష్ట్రం ఉంటే పెట్టుబడులు రావని.. రాష్ట్రం అభివృద్ధికి పోలీసులు నిరంతరం శ్రమిస్తున్నందుకు అభినందనలు తెలియజేశారు. అమరులైన పోలీస్ అధికారుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని స్పష్టం చేశారు.

అమరులైన ఎస్సై, సీఐ కుటుంబాలకు రూ.కోటి 25 లక్షలు.. డీఎస్పీ, ఏఎస్పీ కుటుంబాలకు రూ.కోటి 50 లక్షలు.. ఎస్పీ, ఐపీఎస్ కుటుంబాలకు రూ.2 కోట్ల పరిహారం ఇస్తామన్నారు. శాశ్వత అంగవైకల్యం పొందిన పోలీసులకు పరిహారం ఇస్తామని ప్రకటించారు.'పోలీసు సిబ్బంది పట్ల నాకు ప్రత్యేక అభిమానం ఉంది. పోలీసులు, వారి కుటుంబాలు ఆత్మగౌరవంతో జీవించాలి. ఎవరి ముందో చేయి చాచే పరిస్థితి తెచ్చుకోవ ద్దని కోరుతున్నానని అన్నారు. విమర్శలకు అవకాశం ఇవ్వొద్దని కోరుతున్నా. విధి నిర్వహణలో పోలీసులకు ఎలాంటి లోటు లేకుండా చర్యలు తీసుకుంటాం. వారి ఖర్చులు, ఇతర ఏర్పాట్లకు నిధులు కేటాయిస్తాం. నేరగాళ్లు సరికొత్త విధానాలతో ముందుకొస్తున్నారు. పెరుగుతున్న ఆధునిక సాంకేతికత ద్వారా నేరాలు చేస్తున్నారని హెచ్చరించారు. తెలంగాణ పోలీసుల విధానాలను ఇతర రాష్ట్రాలు పాటిస్తున్నాయి. మన ఫోరెన్సిక్ ల్యాబ్ అనేక రాష్ట్రలకు ఆదర్శంగా నిలుస్తోంది. మన సైబర్ క్రైమ్ విభాగం దేశంలోనే గొప్పదని కేంద్ర హోంశాఖ అభినందించింది. ఇవాళ డ్రగ్స్ మహమ్మారి యువతను పట్టిపీడిస్తోంది. డ్రగ్స్ వల్ల పంజాబ్ అనేక కష్టాలు ఎదుర్కొంటోంది. మాదకద్రవ్యాల వినియోగం రాష్ట్రంలో క్రమంగా పెరుగుతోంది. వీటి నివారణకు రాష్ట్రంలో టీజీన్యాబ్‌ను ఏర్పాటు చేశాం. ఏఐ పరిజ్ఞానంతో ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించేవారిని గుర్తిస్తున్నాం. నేరస్థులను కఠినంగా శిక్షించేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. శాంతిభద్రతలను చేతుల్లోకి తీసుకోవద్దని ప్రజలను కోరుతున్నాం. వివిధ పండుగలు ప్రశాంతంగా జరుపుకోవడంలో పోలీసుల సేవలు మరచిపోలేము. జీతం కోసం వారు పనిచేయడం లేదని అన్నారు. బాధ్యతాయుతంగా భావించి సేవలు అందిస్తున్నారు' అని రేవంత్‌రెడ్డి తెలిపారు. తీవ్రవాదులు, మావోయిస్టు చేతుల్లో మరణించిన అధికారులను స్మరించుకోవడం అందరికి స్ఫూర్తిదాయకమన్నారు. సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయని.. డ్రగ్స్ మహమ్మారి యువతపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు.దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామన్నారు. మందిరాల మీద, మజీద్‌ల మీద దాడులు చేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఇటీవల ముత్యాలమ్మ గుడిపై దాడి చేసిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. శాంతి భద్రతలు తమ చేతిల్లోకి తీసుకునే వారి పట్ల కఠినంగా ఉండాలని తెలిపారు. వివిధ పండుగలు ప్రశాంతంగా జరుకోవడంలో పోలీస్ సేవలు మరచిపోలేమని కొనియాడారు. జీతం కోసం పోలీస్ సిబ్బంది పనిచేయడం లేదని.. బాధ్యతాయుతంగా భావించి పోలీసులు సేవలు అందిస్తున్నారన్నారు. క్రిమినల్స్‌తో పోలీసులు ఫ్రెండ్లీగా ఉండడం కాదని.. బాధితులతో ఫ్రెండ్లీగా ఉండాలని సూచించారు. క్రిమినల్స్ విషయంలో పోలీసులు కఠినంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. పోలీస్ కుటుంబాల కోసం యంగ్ ఇండియా స్కూల్‌ను ఈరోజు ప్రారంభిస్తున్నామన్నారు. 50 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తున్నామని.. ఈరోజు పునాది వేస్తున్నామన్నారు. వచ్చే అకాడమీ నుంచి విద్యా సంస్థ ప్రారంభిస్తామని చెప్పారు. నేరగాళ్ల పట్ల కఠినంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. 'పోలీస్ సమస్యలు ఏమున్నా నా దగ్గరికి తీసుకువస్తే నేను పరిష్కరిస్తాను' అని తెలిపారు. వీర మరణం పొందిన పోలీస్ కుటుంబాలకు ఇక నుంచి కోటి రూపాయలు నష్ట పరిహారం అందజేయనున్నట్లు ప్రకటించారు. కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్‌కు కోటి రూపాయలు, సబ్ ఇన్‌స్పెక్టర్, ఇన్‌స్పెక్టర్‌లకు కోటి 25 లక్షలు, డీఎస్పీ, అడిషనల్ ఎస్పీ, ఎస్పీలకు కోటి 50 లక్షలు, ఐపీఎస్ కుటుంబాలకు 2 కోట్లు ఇస్తామని.. అలాగే శాశ్వతంగా అంగవైకల్యం పొందిన కుటుంబాలకు కూడా నష్ట పరిహారం చెల్లిస్తామని స్పష్టం చేశారు. ఇంతే కాకుండా చనిపోయిన కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.

దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరులను స్మరించుకోవడం మన బాధ్యత అని డీజీపీ జితేందర్ అన్నారు. దేశ వ్యాప్తంగా ఈ ఏడాది మొత్తం 214 మంది పోలీసులు అమరులు అయ్యారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఒక పోలీస్ అధికారి ప్రాణాలు కోల్పోయారన్నారు. ప్రవీణ్ అనే కానిస్టేబుల్ అమరుడు అయ్యారని.. వారి కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిందని చెప్పారు. తెలంగాణ పోలీస్ శాఖ శాంతి భద్రతల విషయంలో ఎక్కడ రాజీపడడం లేదని స్పష్టం చేశారు. సైబర్ సెక్యూరిటీ వింగ్ ఏర్పాటు.. వాటికి కావాల్సిన సౌకర్యాలు అన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. సైబర్ నేరాలను అరికట్టడంలో తెలంగాణ పోలీస్ శాఖ ముందు వరుసలో ఉందని డీజీపీ జితేందర్ పేర్కొన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరులను స్మరించుకోవడం మన బాధ్యత అని డీజీపీ జితేందర్ అన్నారు. దేశ వ్యాప్తంగా ఈ ఏడాది 214 మంది పోలీసులు అమరులయ్యారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఒక పోలీసు అధికారి ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. సైబర్ నేరాలను అరికట్టడంలో తెలంగాణ పోలీసు శాఖ ముందు వరుసలో ఉందని వివరించారు.

# జీవో 29 రాజ్యాంగ విరుద్ధం

## జీవో 29, 46 తప్పని హైకోర్టులో రుజువు చేయిస్తాం : కేటీఆర్

**హైదరాబాద్,నేటిధాత్రి:**
గ్రూప్-1 నియామకాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అభ్యర్థులకు జరుగుతున్న అన్యాయంపై బీఆర్ఎస్ పార్టీ చివరి వరకు పోరాడుతామని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తేల్చిచెప్పారు. జీవో 29, జీవో 46 తప్పని హైకోర్టులో రుజువు చేయిస్తామని, సమర్థవంతమైన న్యాయవాదితో వాదనలు వినిపిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.

గ్రూప్-1 అభ్యర్థుల తరపున తమ పార్టీ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, దాసోజు శ్రవణ్.. పది మంది గ్రూప్-1 అభ్యర్థులతో కలిసి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తమ పిటిషన్ తరపున కపిల్ సిబల్ బలమైన వాదనలు వినిపించారు. పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించలేదు. ఇవాళ పరీక్ష ఉంది కాబట్టి.. ఈ సమయంలో ఆపడం కరెక్ట్ కాదు. గ్రూప్-1 అభ్యర్థులు దాఖలు చేసిన రిట్ పిటిషన్ మీద హైకోర్టు నిర్ణయం తీసుకునే వరకు ఫలితాలను ప్రకటించొద్దని ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. త్వరగా విచారణ జరిపి న్యాయం చేయాలని కూడా సుప్రీంకోర్టు చెప్పిందని కేటీఆర్ తెలిపారు.

### జీవో 29పై తాము జూన్, జులై నుంచి మొత్తుకుంటున్నాం..

కేసీఆర్ నాయకత్వంలో జీవో 55 తీసుకొచ్చాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అభ్యర్థులకు న్యాయం జరగాలని జీవో 55 తెచ్చాం. ఓపెన్ కోటాలో కూడా రిజర్వ్‌డ్ వారికి అవకాశం కల్పించే విధంగా జీవో 55 తీసుకొచ్చాం. జీవో 29పై తాము జూన్, జులై నుంచి మొత్తుకుంటున్నాం. శాసనసభలో హరీశ్‌రావు మాట్లాడారు. ప్రెస్‌మీట్ పెట్టి ఆర్ఎస్పీ, దాసోజు శ్రవణ్ పలుమార్లు హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూర?పు వైఖరి వల్ల గందరగోళాల మధ్య పరీక్ష నిర్వహించారని కేటీఆర్ ధ్వజమెత్తారు.

### జీవో 29 రాజ్యాంగ విరుద్ధం..

563 పోస్టులకు 30 వేల మంది పోటీ పడుతున్నారు. వారం రోజుల పాటు పరీక్షలు రాయాలి. మనసులో ఎంతో ప్రశాంతత ఉండాలి. కానీ ఈ ప్రభుత్వం వారిని హింసించింది. కోర్టులో కేసు ఉంది.. తెగేదాకా ఆగండి అంటే కూడా కనికరించలేదు. జీవో 29 రాజ్యాంగ విరుద్ధమని చెప్పారు. కానీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. తెలుగు అకాడమీ పుస్తకాలు ప్రామాణికం కాదంటే మేం ఎక్కడ చావాలి అని అడిగారు. పరీక్షలు ఎలా రాయాలని అడిగారు. కొంచెం వాయిదా వేయండని అడిగారు. ధర్నాలు, దరఖాస్తులు పెట్టుకున్నారు. కానీ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోంది. బలహీన వర్గాలను అణిచివేస్తోంది. జీవో 55కి తూట్లు పొడిచింది. తెలంగాణేతర పిల్లలకు ప్రయోజనం చేకూర్చేలా వ్యవహరిస్తోంది. హైకోర్టులో కూడా గ్రూప్-1 అభ్యర్థుల తరపున కొట్లాడుతాం. టాప్ లాయర్‌ను తీసుకొస్తామని కేటీఆర్ తెలిపారు.

# మంత్రి చేయల్సిన పనులేనా ?

**జనగామ,నేటిధాత్రి:**
కేంద్రమంత్రి అన్న ఇంగితం లేకుండా బండి సంజయ్ ఇష్టం వచ్చినట్లుగా రోడ్లపై ధర్నాలు చేయడమేమిటని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఘాటు వ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడతూ.. బండి సంజయ్ కేంద్రమంత్రి అని మరిచిపోయి సిగ్గు లేకుండా నడిరోడ్లపై దాడులు చేస్తున్నారని.. జ్ఞానం ఉందా అంటూ విరుచుకుపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్య పరిష్కరించే విధంగా కృషి చేయాల్సింది పోయి రోడ్డు మీద కూర్చోవడం పద్ధతేనా అని నిలదీశారు. తెలంగాణ అభివృద్ధిపై బీఆర్ఎస్‌కు, బీజేపీకి ప్రేమ లేదని.. అధికారం కోసం పోటీపడుతున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి చక్కగా పరిపాలిస్తున్నారని అన్న ఎమ్మెల్యే.. ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. ఏడు లక్షల కోట్ల అప్పులలో రాష్ట్రం ఉందన్నారు. వడ్డీలు, జీతాలు, పెన్షన్లు, అభివృద్ధి కార్యక్రమాలకు మిగులుబాటు లేదని.. సర్దుబాటు చేసుకునే పరిస్థితి ఉందన్నారు. రేవంత్ రెడ్డి సంకల్పానికి మనందరం సపోర్టుగా నిలవాలన్నారు. ఆయన ధైర్యంగా ముందుకు వెళ్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ మాయమాటలు నమ్మితే నష్టపోతామన్నారు. బీఆర్ఎస్ మొసలి కన్నీరు కారుస్తోందని వ్యాఖ్యలు చేశారు. ఐదేండ్లలో కల్వకుంట్ల కుటుంబం దోపిడి చేసిందని ఆరోపించారు. 2014లో కేసీఆర్ కుటుంబం మొత్తం ఆస్తులు ఎంత.. ఇప్పుడు కేసీఆర్ ఆస్తులు ఎంత.. దమ్ముంటే ప్రజల ముందుకు చర్చకు రావాలని సవాల్ విసిరారు. హరీష్ రావు నిజాయితీ గురించి కేటీఆర్ మాట్లాడుతున్నారు సిగ్గుందా అంటూ మండిపడ్డారు. జనగామలో ప్రతాపరెడ్డి నాయకత్వంలో వచ్చే స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలని ఆకాంక్షించారు. 10 ఏళ్లలో ఒక్క డీఎస్సీ నిర్వహించని బీఆర్ఎస్‌కు కాంగ్రెస్‌ను విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అమాయకులైన నిరుద్యోగులను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు.

బీఆర్ఎస్ పార్టీలో హరీష్ రావు, కేటీఆర్‌లు.. బీజేపీ పార్టీలో కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఈటల రాజేందర్ ఒకరిపై ఒకరు పోటీ పడుతున్నారన్నారు. ప్రతిపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వంపై ముప్పేట దాడులు చేస్తున్నాయన్నారు. రేవంత్ రెడ్డి సంకల్పానికి ప్రతి ఒక్కరు అండగా నిలబడాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేర్కొన్నారు. శనివారంగ్రూప్-1 అభ్యర్థులు హైదరాబాద్‌లో నిర్వహించిన చలో సచివాలయం ముట్టడి ర్యాలీలో బండి సంజయ్ పాల్గొన్నారు. దాదాపు నాలుగు గంటల పాటు ఉద్రిక్తత మధ్య జరిగిన ర్యాలీలో బండి సంజయ్‌ని పోలీసులు అదుపులో తీసుకొని.. బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి తరలించారు. జీవో నెంబర్ 29ని రద్దు చేసి జీవో నెం 55ను అమలు చేయాలంటూ నిరుద్యోగులు ఆందోళన లకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. వీరి నిరసనకు బండి సంజయ్ మద్దతు తెలిపారు. బండి సంజయ్‌తో పాటు బీజేపీ శ్రేణులు పెద్దఎత్తున అశోక్‌నగర్ చేరుకుని ఆందోళన చేస్తున్న అభ్యర్థులకు మద్దతు తెలుపుతూ రోడ్డుపై బైఠాయించి నిరసనకు దిగారు. దీంతో వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని కేంద్రమంత్రిని అడ్డుకునేందుకు ప్రయత్నించారు. చివరకు తెలుగు తల్లి ఫ్లైవర్ వద్ద బండిసంజయ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం అక్కడి నుంచి బీజేపీ కార్యాలయానికి కేంద్రమంత్రిని తరలించారు.

# ఉత్కంఠగా ముగిసిన గ్రూప్-1 మెయిన్స్ తొలిరోజు పరీక్ష

**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణలో తొలిరోజు గ్రూప్-1 పరీక్ష ముగిసింది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 29 రద్దు చేయాలని కోరుతూ గ్రూప్-1 అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. పరీక్షను వాయిదా వేసేందుకు నిరాకరించింది. షెడ్యూల్ ప్రకారం ఇవాళ మధ్యాహ్నం 2 గంటలకు మెయిన్స్ పరీక్షలు మొదలయ్యాయి. ఈ నెల 27 వరకు ఈ పరీక్షలు కొనసాగనున్నాయి. పలు చోట్ల పరీక్షకు ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చిన అభ్యర్థులను పోలీసులు కేంద్రాల్లోకి అనుమతించలేదు. పలుచోట్ల అభ్యర్థులు ఆలస్యంగా రావడంతో వారిని సిబ్బంది పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించలేదు. ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా గేట్లు తాళం వేయడంతో అక్కడే ఉన్న సిబ్బందిని అభ్యర్థులు చాలాసేపు వేడుకున్నారు. గేటు పట్టుకుని రోదిస్తూ దయచేసి పంపించాలని వేడుకున్నారు. కానీ నిబంధనల ప్రకారం అనుమతించేది లేదని సిబ్బంది చెప్పారు. దీంతో చాలామంది వెనుతిరిగారు. సికింద్రాబాద్‌లోని పరీక్షా కేంద్రానికి ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చిన మాథ్యూస్ అనే అభ్యర్థిని పోలీసులు అనుమతించలేదు. దీంతో గోడ దూకి పరీక్ష కేంద్రం వైపు పరుగులుపెట్టాడు. ఇది గమనించిన పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకుని బేగంపేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దుండిగల్‌లో ఓ అభ్యర్థిని పొరపాటున తన పరీక్షా కేంద్రానికి కాకుండా వేరే పరీక్షా కేంద్రానికి వెళ్లింది. అక్కడే విధులు నిర్వహిస్తున్న ఓ పోలీసు సిబ్బంది విషయం తెలుసుకుని ఆమెకు సాయం చేశాడు. వెంటనే ఆమెను తన బైక్‌పై ఎక్కించుకుని సకాలంలో సరైన పరీక్షా కేంద్రం వద్ద దింపాడు. ఇలాగే కీసరలో ఓ అభ్యర్థి పరీక్ష కేంద్రానికి రావడం ఆలస్యం కావడంతో.. ఇది గమనించిన ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్



వెంకటయ్య అతన్ని పెట్రోలింగ్ వాహనంలో గీతాంజలి ఇంజనీరింగ్ కాలేజీ పరీక్షా కేంద్రానికి తీసుకొచ్చాడు. దీంతో ఆ అభ్యర్థి సజావుగా పరీక్ష రాయగలిగాడు.

గ్రూప్-1 మెయిన్స్ పరీక్షకు సంబంధించిన పిటిషన్లు సుప్రీంకోర్టులో ఇవాళ విచారణకు ఉండటంతో పరీక్ష వాయిదా పడుతుందేమోనని అనుకున్నారు. దీంతో పరీక్ష కొనసాగుతుందా? లేదా? అని ఇవాళ మధ్యాహ్నం వరకు ఉత్కంఠ కొనసాగింది. కానీ గ్రూప్-1 మెయిన్స్‌ను వాయిదా వేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసేందుకు కూడా త్రిసభ్య ధర్మాసనం నిరాకరించింది. మెయిన్స్ పరీక్షల నిర్వహణలో హైకోర్టు ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని కోర్టు తెలిపింది. నవంబర్ 20లోగా విచారణ పూర్తి చేయాలని హైకోర్టును సుప్రీంకోర్టు ఆదేశించింది. ఇప్పటికే అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకున్న నేపథ్యంలో.. ఈ దశలో పరీక్షల వాయిదాపై జోక్యం చేసుకోలేమని సుప్రీంకోర్టు పేర్కొంది. దీంతో షెడ్యూల్ ప్రకారం గ్రూప్-1 పరీక్షలు మొదలయ్యాయి. పరీక్ష వాయిదా వేయాలని ఆందోళనలు జరుగుతున్న నేపథ్యంలో ఎగ్జామ్ సెంటర్ల వద్ద పోలీసులు పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. అన్ని కేంద్రాల వద్ద బీఎన్ఎస్ఎస్ 163 సెక్షన్ విధించారు. ఎగ్జామ్ హాల్, చీఫ్ సూపరింటెండెంట్, పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పరిస్థితిని గమనించారు.

# మూసీపై పూటకో మాట

## సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు కౌంటర్

**హైదరాబాద్ ,నేటిధాత్రి:**
మూసీపై పూటకో మాట మాట్లాడుతున్న సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. పలు సందర్భాల్లో.. పలు వేదికల్లో మూసీపై సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలను హరీశ్‌రావు గుర్తు చేశారు. మూసీ పరివాహక అభివృద్ధి కోసం ఐదేండ్లలో రూ. లక్షా 50 వేల కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేసినట్లు జులై 20వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. సెప్టెంబర్ 6న సీఎం చేతుల మీదుగా విడుదల చేసిన 'తెలంగాణ గ్రోత్ స్టోరీ ద రోడ్ టు వన్ ట్రిలియన్ డాలర్ ఎకానమీ' విజన్ డాక్యుమెంట్‌లోనూ.. రూ. లక్షా 50వేల కోట్లు అంటే సుమారు 18 బిలియన్ల డాలర్లతో ఐదేండ్లలో మూసీ రివర్ ఫ్రంట్ రీడెవలప్‌మెంట్ కొరకు ఖర్చు చేస్తున్నట్లుగా పేర్కొన్నారని హరీశ్‌రావు గుర్తు చేశారు.

మొన్న ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూ రూ. లక్షా 50 వేల కోట్లు ఎవరన్నారంటూ రేవంత్ ఆవేశంతో ఊగిపోయారు. పూటకో తీరుగా మాట్లాడుతున్న మిమ్మల్ని చూసి ఊసరవెల్లి కూడా సిగ్గు పడుతుంది. బిడ్డ పుట్టక ముందే కుల్ల కుట్టినట్లు డీపీఆర్ లేకుండా రూ. లక్షా 50వేల కోట్లు ఖర్చవుతాయని చెప్పడం కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లుతుంది. మూసీ రిజువినేషన్ అండ్ రివర్ ఫ్రంట్ పేరుతో ప్రజాధనం లూఠీ చేయాలనే మీ కుట్రలను బట్టబయలు చేస్తాం. మీ నిరంకుశ విధానాలను అడుగడుగునా ఎండగడతాం. తెలంగాణ ప్రజల తరుపున నిలదీస్తామని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు హెచ్చరించారు.

# పత్తి రైతులను మోసం చేస్తే చర్యలు

**ఖమ్మం,నేటిధాత్రి:**
పత్తి రైతులను మోసం చేసే ప్రైవేటు వ్యాపారులపై చర్యలు తప్పవని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు హెచ్చరించారు. రైతులకు ఇబ్బంది లేకుంగా రెవెన్యూ మార్కెటింగ్ అధికారులు దగ్గరుండి చూడాలని అన్నారు. గుర్రాలపాడులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు. తెలంగాణ వ్యాప్తంగా 40 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేశారని తెలియజేశారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఈ సారి పత్తి దిగుబడి తగ్గిందని, ఖమ్మం జిల్లాలో 17 లక్షల క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అంచనా వేశామన్నారు. ఖమ్మం జిల్లాల్లో తొమ్మిది సిసిఐ కొనుగోలు కేంద్రాలు ద్వారా పత్తి కొనుగోలు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. రైతులు సంప్రదాయ పంటలు నుంచి ఉద్యాన పంటల వైపు మళ్లాలన్నారు. పత్తి, మిర్చి స్థానంలో పామాయిల్ సాగు చేస్తే అధిక లాభం వస్తుందని, రైతులకు గిట్టుబాటు ధర అందించాలనేదే తమ ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. రైతులు నాణ్యమైన పత్తి తెచ్చి గరిష్ట ధర పొందాలని మంత్రి కొండా సురేఖ సూచించారు. ఎనుమాముల మార్కెట్‌లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు. ఎనుమాముల మార్కెట్‌కు వచ్చిన ప్రతి పత్తి బస్తాను కొనుగోలు చేస్తామని సురేఖ స్పష్టం చేశారు. ఎనుమాముల మార్కెట్ కు తెల్ల బంగారం పోటెత్తింది. వరంగల్ ఎనుమాముల మార్కెట్‌లో క్వింటాల్ పతి ధర రూ. 7521గా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా 40 లక్షల

ఎకరాల్లో పత్తి సాగు చేశారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఖమ్మం జిల్లాలోని గుర్రాలపాడులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఈసారి పత్తి దిగుబడి తగ్గిందన్నారు. ఖమ్మం జిల్లాలో 17 లక్షల క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అంచనా వేశారు. జిల్లాలో 9 సీసీఐ కొనుగోలు కేంద్రాల ద్వారా పత్తి కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. రైతులకు ఇబ్బంది లేకుండా రెవెన్యూ,మార్కెటింగ్ అధికారులే చూడాలన్నారు. అన్నదాతలను మోసం చేసే ప్రైవేటు వ్యాపారులపై చర్యలు తప్పవు. రైతులు సంప్రదాయ పంటల నుంచి ఉద్యాన పంటల వైపు మళ్లాలి. పత్తి, మిర్చి స్థానంలో పామాయిల్ సాగు చేస్తే అధిక లాభం. పంటలకు గిట్టుబాటు ధర అందించాలనేదే మా ప్రభుత్వ సంకల్పం' అని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఇదిలావుంటే వరంగల్‌లోని ఎనుమాముల మార్కెట్‌లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు. రైతులు నాణ్యమైన పత్తి తెచ్చి గరిష్ట ధర పొందాలని ఆమె సూచించారు. మార్కెట్‌కు వచ్చిన ప్రతి బస్తా కొనుగోలు చేస్తామని తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డి ఇంటి ముందు వీఆర్ఏల ధర్నా

**హైదరాబాద్ ,నేటిధాత్రి:**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి ముందు వీఆర్ఏలు ధర్నాకు దిగారు. జీవో నంబర్ 81, 85పై పునఃపరిశీలించాలని రేవంత్ రెడ్డికి విన్నవించేందుకు వారు సీఎం నివాసానికి చేరుకున్నారు. కానీ సీఎం ఇంట్లో లేకపోవడంతో.. బాధితులు అక్కడే నిరసన వ్యక్తం చేశారు. నిరసనకు దిగిన వీఆర్ఏలను పోలీసులు అక్కడ్నుంచి పంపించేశారు.

వీఆర్ఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ పేస్కేల్, 61 ఏండ్లు దాటినవారి వారసులకు ఉద్యోగాలు ఇస్తామని బీఆర్ఎస్ ప్రభుత్వం జీవో నం.81, 85 విడుదల చేసిందని వీఆర్ఏలు గుర్తు చేశారు.. ఈ మేరకు వీఆర్ఏల్లో డిగ్రీ చదివిన వారికి జూనియర్ అసిస్టెంట్‌గా, ఇంటర్ చదివిన వారికి రికార్డ్ అసిస్టెంట్లుగా, పదో తరగతి చదివిన వారికి ఆఫీస్ సబార్డినేట్లుగా వివిధ శాఖల్లో ఉద్యోగాలు ఇచ్చిందని వివరించారు.

61 ఏండ్లకు పైబడిన 3,797 మంది వారసులకు ఉద్యోగాలు ఇస్తామని జీవోలో ఆనాటి ప్రభుత్వం స్పష్టంగా చెప్పిందని పేర్కొన్నారు. ఇదే విషయమై ఎన్నికలకు ముందు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇతర నేతలు తమకు అనుకూల హామీలు ఇచ్చారని చెప్పారు. ఇప్పుడు నెలలు గడుస్తున్నా ఇప్పటికీ వారసులకు ఉద్యోగాలు ఇవ్వడం లేదని విమర్శించారు. వీఆర్ఏల సమస్యల పరిష్కారం కోసం సీసీఎల్ఏ నవీన్‌మిట్టల్ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం కమిటీ వేసిందని గుర్తుచేశారు. ఈ కమిటీ నివేదిక ఇచ్చి నెలలు గడుస్తున్నా అమలు చేయడమే లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఆహ్వానించింది మీరే.. అరెస్ట్ చేసింది మీరే..

## ఆర్ఎస్పీ హౌజ్ అరెస్ట్‌పై హరీశ్‌రావు

# శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల కీలక పాత్ర

- అమరావతితోల శాశ్వత స్మారక స్థూపం ఏర్పాటు
- పోలీస్ అమరులకు నివాళి అర్పించిన సిఎం చంద్రబాబు
- విధి నిర్వహణలో ఎంతోమంది ప్రాణాలు విడిచారు

ప్రజల మాన, ప్రాణ, ఆస్తులకు రక్షణగా నిలుస్తున్నారు

**అమరావతి,నేటిధాత్రి:**

శాంతి భద్రతల పరిరక్షణకు ఏపీ పోలీసులు అహర్నిశలు కృషి చేస్తున్నారని, ప్రజల మాన, ప్రాణ, ఆస్తులకు రక్షణగా నిలుస్తున్నారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్ర విభజన అనంతరం ఏపీ పోలీసు వ్యవస్థలో అనేక మార్పులు తీసుకువచ్చినట్లు ఆయన చెప్పారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సోమవారం విజయవాడలో అమరవీరుల స్థూపానికి సీఎం చంద్రబాబు ఘన నివాళులు అర్పించారు. ముందుగా ముఖ్యమంత్రితోపాటు హోంమంత్రి వంగలపూడి అనిత, ఏపీ డీజీపీ ద్వారక తిరుమలరావు పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. విధి నిర్వహణలో చాలా మంది పోలీసులు ప్రాణాలు విడిచి ప్రజల హృదయాల్లో త్యాగధనులుగా నిలిచారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అన్నింటికంటే పోలీసు శాఖ అత్యంత కీలకమని చెప్పారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. 'ఏ ప్రగతి జరగాలన్నా పోలీసులే కీలకం. ప్రజల ప్రాణాలు, ఆస్తులు కాపాడేందుకు రాత్రింబవళ్లు కష్టపడుతున్నారు. అహర్నిశలు శ్రమిస్తున్న పోలీసులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. ఉమ్మడి రాష్ట్రంలో నక్సలిజాన్ని ఉక్కుపాదంతో అణచివేశారు. ఫ్యాక్షనిజం, రౌడీల ఆట కట్టించారు. శాంతిభద్రతలను కాపాడటంలో ఏమాత్రం రాజీలేదు. పోలీసుల సంక్షేమం మా ప్రభుత్వం బాధ్యత. పటిష్ఠ యంత్రాంగంగా తయారు చేయడం మా కర్తవ్యం. రాష్ట్ర విభజన తర్వాత పోలీసు వ్యవస్థలో అనేక మార్పులు తీసుకొచ్చాం. వాహనాలతో పాటు పరికరాలు, సాంకేతిక సౌకర్యం కల్పించాం. ఏపీ పోలీసు అంటే దేశంలోనే మోడల్‌గా తీర్చిదిద్దాలని ముందుకెళ్లాం. 2014-2019 మధ్య రూ.600 కోట్లు ఖర్చు చేశాం. కొత్తగా వాహనాల కోసం రూ.150కోట్లు వెచ్చించాం. పోలీసు కార్యాలయాల మరమ్మతులు, నిర్వహణకు రూ.60కోట్లు ఖర్చుపెట్టాం. రూ.27కోట్లతో ఏపీఎఫ్ఎస్ఎల్ ఎక్విప్‌మెంట్ కొనుగోలు చేశాం. పోలీసు సంక్షేమానికి రూ.55 కోట్లు కేటాయించాం. సర్వే రాళ్లపై బొమ్మలకు తగలేసి.. నీనీ కెమెరాలకు రూ.700కోట్లు ఇవ్వలేకపోయారు..సవాళ్లను సమర్థంగా ఎదుర్కొనేందుకు దీటైన పోలీసు వ్యవస్థకు శ్రీకారం చుట్టాం. విశాఖపట్నంలో గ్రేహౌండ్స్ కోసం ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేశాం. కేంద్రం ఎప్పటికప్పుడు పోలీసు వ్యవస్థ ప్రక్షాళనకు ముందుకొస్తోంది. ఆధునిక ఆయుధాలు, సాంకేతిక పరిజ్ఞానం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అధికారంలోకి వచ్చిన 125 రోజుల్లో పెండింగ్‌లో ఉన్న బిల్లులన్నీ చెల్లించాం. దిశ పేరుతో వాహనాలకు రూ.16కోట్లు, కమ్యూనికేషన్ పరికరాల కోసం రూ.20కోట్లు పెండింగ్ పెడితే వాటినీ చెల్లించాం. తప్పు చేసిన వ్యక్తిని వెంటనే పట్టుకునే వ్యవస్థ అవసరం. గత ప్రభుత్వం కక్ష సాధింపులే పనిగా పెట్టుకుంది. రాగద్వేషాలకు అతీతంగా పనిచేసేదే పోలీసు వ్యవస్థ. సర్వే రాళ్లపై బొమ్మ కోసం రూ.700 కోట్లు తగలేసిన వ్యక్తి జగన్. సీసీ కెమెరాల కోసం మాత్రం రూ.700 కోట్లు ఇవ్వలేకపోయారు. నేరాల తీరు మారుతోంది.. పోలీసు వ్యవస్థ అప్రమత్తంగా ఉండాలి. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడేవారిని కఠినంగా శిక్షించాలి' అని చంద్రబాబు సూచించారు. దేశ రక్షణలో ప్రాణాలు అర్పించిన పోలీసులకు నివాళులు అర్పిస్తున్నా. శాంతిభద్రతల కోసం వారు అహర్నిశలు కృషి చేస్తున్నారు. సంఘ విద్రోహ శక్తులపై పోరాడిన ఉమేశ్ చంద్ర, వేదవ్యాస్ లాంటి పోలీసులు ఎందరో ప్రాణాలు కోల్పోయారు. అలాంటి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుంది. వారి స్ఫూర్తి ప్రతి పోలీసులో ఉంది. దేశానికి, రాష్ట్రానికి ఈ శాఖ చాలా కీలకం. రాత్రి, పగలు తేడా లేకుండా పని చేస్తారు. పోలీసు ఉద్యోగం సవాళ్లతో కూడుకుంది. 24 గంటలూ పని చేసే ఏకైక శాఖ పోలీసు శాఖ. వారికి పండగలు ఉండవు, ఎప్పుడూ విధుల్లోనే ఉంటారు. తిరుమల బ్రహ్మోత్సవాలు, దుర్గమాత ఉత్సవాలు, విజయవాడ విపత్తులో పోలీసుల పాత్ర అభినందనీయం. భారతదేశంలోనే ఏపీ పోలీసు వ్యవస్థ ఒక బ్రాండ్ అయిపోయిందన్నారు. ఆడబిడ్డలపై అత్యాచారాలు చేస్తున్నారు. ప్రతి కేసును సవాల్‌గా తీసుకుంటాం.. ఛేదిస్తాం. ఆడబిడ్డలు ట్రాప్‌లో పడొద్దు. నేరస్థులకు చట్టపరమైన శిక్షపడేలా ప్రభుత్వం చర్య తీసుకుంటుంది. పిల్లలను తల్లిదండ్రులు కంట్రోల్ చేయాలి. హిందూపూర్ గ్యాంగ్ రేప్, కడపలో యువతి హత్య కేసులో నేరస్థులకు కఠిన శిక్షలు పడే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది . ఆడబిడ్డల రక్షణే ప్రభుత్వ లక్ష్యం. రానున్న రోజుల్లో కానిస్టేబుల్ నియామకాలు చేపడతాం. ప్రతి ఏటా రూ.20 కోట్లు పోలీసు శాఖకు అందిస్తాం. రానున్న రోజుల్లో అమరావతిలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినం జరుపుకుందాం. అమరావతిలో శాశ్వత అమరవీరుల సంస్మరణ స్థూపం ఏర్పాటు చేస్తానని అన్నారు. రాయలసీమ ఫ్యాక్షనిజం, విజయవాడ రౌడీయిజం అణచివేసిందే పోలీసులే. ఇకపై రాష్ట్రంలో జీరో క్రైమ్ నమోదు కావాలి. శాంతి, భద్రతలు మొదటి ప్రాధాన్యతగా పనిచేయాలి. ఎవరైనా నేరం చేయాలనే ఆలోచన వస్తేనే భయపడాలి. పోలీసు వ్యవస్థలో అనేక మార్పులు తీసుకువచ్చాం. వారికి కావాల్సిన సదుపాయాలు అన్నీ సమకూర్చాం. వారి సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. సవాళ్లను ఎదుర్కొనేందుకు సమర్థవంతమైన వ్యవస్థను ఏర్పాటు చేశాం. నేను మొదట్నుంచీ పోలీసు వ్యవస్థపై ప్రత్యేక దృష్టి పెట్టా. సాంకేతిక పరిజ్ఞానాన్ని పోలీసులకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. నేరస్థులు లేటెస్ట్ టెక్నాలజీ వాడుతుంటే పోలీసులు పాత టెక్నాలజీ వాడుతున్నారు. ప్రభుత్వం పోలీస్ వ్యవస్థపై దృష్టి పెడుతోంది. ఇకపై టెక్నాలజీ పరిజ్ఞానం అందిస్తాం. ఆధునిక పరికరాలు సమకూరుస్తాం అన్నారు. నేటి సమాజంలో నేరాల తీరు మారుతోంది. నేరస్థుల కంటే పోలీసులు ఎక్కువ టెక్నాలజీ కలిగి ఉంటేనే వారిని కట్టడి చేయగలం. రాజకీయ నాయకుల ముసుగులో కొంతమంది నేరాలకు పాల్పడుతున్నారు. వారి రాజకీయ ముసుగు తీసి నేరాలు అరికట్టే బాధ్యత పోలీసులు తీసుకోవాలి. మీకు అండగా ప్రభుత్వం ఉంటుంది. భావితరాల కోసం నేను గతంలోనే టెక్నాలజీ తీసుకువచ్చాను. రియల్ టైమ్ మానిటరింగ్ చేయగలిగితే నేరాలు నియంత్రించవచ్చు. మూడో నేత్రానికి నాలుగో నేస్తం సాంకేతిక పరిజ్ఞానం. రౌడీలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తే అదే వారికి చివరిరోజు. డ్రగ్స్, గంజాయి, ఎర్రచందనం స్మగ్లింగ్‌కు అడ్డుకట్ట వేస్తాం. గత ప్రభుత్వ పెండింగ్ నిధులు విడుదల చేశాం. నేను కోరుకునేది విజుబుల్ పోలీసింగ్... ఇన్విజిబుల్ పోలీసింగ్. రాజకీయ వేధింపులకు పోలీసులను వైసీపీ ప్రభుత్వం వాడుకుంది. రూ.12 కోట్లతో కంచే ఏర్పాటు చేసుకున్నాడు గత ముఖ్యమంత్రి. మాజీ సీఎం జగన్ సర్వే రాళ్లపై రూ.700 కోట్లు వృథా ఖర్చు చేశారు. గత ప్రభుత్వం పోలీసులకు సరెండర్ లీవ్స్ కూడా ఇవ్వకపోవడం బాధాకరం. వారు చేసిన అప్పులు తీర్చే బాధ్యత ఎన్డీయే ప్రభుత్వంపై పడిందని బాబు చెప్పారు.

# మోదీ వారసుడు జగన్

**విజయవాడ,నేటిధాత్రి:**

మోడీకి అసలుసిసలు వారసుడు జగన్ అని, అందుకే చెట్టపట్టాలేసుకుని తిరిగాడని పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల ఘాటు విమర్శలు చేశారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తన జీవితం మొత్తం మత పిచ్చి బీజేపీనీ వ్యతిరేకిస్తే.. అదే బీజేపీకి జగన్ దత్తపుత్రుడు అయ్యాడని షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్ షర్మిల మీడియా సమావేశంలో వైసీపీ అధినేత జగన్‌పై వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు గుప్పించారు. బీజేపీతో చెట్టాపట్టాలు వేసుకుని మోదీ వారసుడు జగన్ తిరిగారని ఆరోపించారు. అలాంటి వాళ్లకు వైఎస్సార్ ఆశయాలు గుర్తుకు ఉంటాయని అనుకోవడం, ఆశయాలకు వారసులు అవుతారనడం పొరపాటేనని విమర్శించారు. వైఎస్సార్ మానస పుత్రిక ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అని గుర్తుచేశారు. నాడు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని వైఎస్సార్ అద్భుతంగా అమలు చేస్తే.. సొంత కొడుకైన జగన్ మోహన్ రెడ్డి తన హయాంలో పథకాన్ని నీరు గార్చారని ధ్వజమెత్తారు. విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజులు రూ.3500 కోట్లు పెండింగ్ పెట్టడం నిజంగా సిగ్గుచేటు అని షర్మిల అన్నారు.

కాయిలు చెల్లించకుండా వారి జీవితాలతో చెలగాటం ఆడారని విమర్శించారు. తల్లిదండ్రులను మనోవేదనకు గురి చేశారని చెప్పారు. దోచుకొని దాచుకోవడం మీద ఉన్న శ్రద్ధ, విద్యార్థుల సంక్షేమం మీద వైసీపీ ప్రభుత్వం పెట్టలేదని విమర్శించారు. నాడు జగన్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని నీరుగార్చి నిర్వీర్యం చేయాలని చూస్తే.. నేడు కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని వైఎస్ షర్మిల ఆరోపించారు. వైసీపీ చేసింది మహా పాపమైతే.. కూటమి సర్కారు విద్యార్థులకు పెడుతున్నది శాపమని విమర్శలు చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని సీఎం చంద్రబాబును కోరారు. బకాయిలు ఎవరు పెండింగ్‌లో పెట్టినా.. అవి విడుదల చేసే బాధ్యత ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై ఉందని తెలిపారు. వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని, పథకానికి ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలని షర్మిల డిమాండ్ చేశారు.

# గ్రూప్-1 పరీక్షల్లో జోక్యం చేసుకోలేం

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**

తెలంగాణ గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్‌పై జోక్యం చేసుకునేందుకు, మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. హైకోర్టు తన మధ్యంతర ఉత్తర్వుల్లో అన్ని అంశాలూ స్పష్టంగా చెప్పిందని సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం తెలిపింది. అభ్యర్థులు పరీక్షా కేంద్రాల్లో ఉన్నప్పుడు జోక్యం చేసుకోవడం సరికాదని పేర్కొంది. ఫలితాల విడుదలకు ముందే తుది విచారణ ముగించాలని హైకోర్టుకు సూచించింది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 29 రద్దు చేయాలని కోరుతూ గ్రూప్-1 అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తీర్పు వచ్చే వరకు పరీక్షలు వాయిదా వేయాలని కోరారు. జీవో 55నే అమలు చేయాలని కోరినా సీఎం పట్టించుకోవడం లేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించి 2022లో జారీ చేసిన జీవో 55కు సవరణ తీసుకొస్తూ ఫిబ్రవరి 8న జారీ చేసిన జీవో 29ని రద్దు చేయాలని గ్రూప్-1 అభ్యర్థులు కోరుతున్నారు. జనరల్ కేటగిరీలోని అభ్యర్థుల కంటే ఎక్కువ మార్కులు సాధించిన వారిని అన్‌రిజర్వుడుగానే పరిగణిస్తుండటం వల్ల దివ్యాంగ అభ్యర్థులకు అన్యాయం జరుగుతోందన్నారు. వారికంటే ఎక్కువ మార్కులు వచ్చినా.. రిజర్వేషన్ కేటగిరీగానే పరిగణించి 1:50 కింద అభ్యర్థులను మెయిన్స్‌కు పిలవాలని కోరుతున్నారు. దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించిన వివాదం నేపథ్యంలో గ్రూప్-1 పరీక్షలు నిలిపివేయాలని కొందరు అభ్యర్థులు కోరగా.. హైకోర్టు నిరాకరించింది. నోటిఫికేషన్ రద్దు చేయాలన్న అభ్యర్థనను తిరస్కరించిన ఉన్నత న్యాయస్థానం.. నియామకాలు తుది తీర్పునకు లోబడి ఉంటాయని విచారణ వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో గ్రూప్-1 అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీంతో సోమవారం నుంచి జరగాల్సిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు లైన్ క్లియర్ అయింది. మరికొద్ది గంటల్లో పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ప్రస్తుత దశలో పరీక్షల నిర్వహణలో తాము జోక్యం చేసుకోలేమని తెలిపింది. మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు న్యాయస్థానం నిరాకరించింది. ఈనెల 27వ తేదీ వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించాలని టీజీపీఎస్సీ షెడ్యూల్ విడుదల చేసింది. పరీక్షల వాయిదాకు నిరాకరిస్తూ పిటిషన్‌ను తిరస్కరించడంతో దీంతో తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. తెలంగాణలో గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల కోసం టీజీపీఎస్సీ పూర్తి ఏర్పాట్లు చేసింది. అక్టోబర్ 21 నుంచి 27వ తేదీ వరకు మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు 31,383 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో 46 పరీక్షా కేంద్రాల ఏర్పాటు చేశారు. హైదరాబాద్ జిల్లాలో 8, రంగారెడ్డి జిల్లాలో 11, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 27 పరీక్ష కేంద్రాలను టీజీపీఎస్సీ ఏర్పాటుచేసింది. అన్ని కేంద్రాల వద్ద ఏవిధమైన అవకతవకలు, అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు పోలీసు శాఖ తెలిపింది. పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టర్లు పర్యవేక్షిస్తారు. 2011 తర్వాత గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరుగుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి ఈ పరీక్షలను నిర్వహిస్తున్నారు. గతంలో నోటిఫికేషన్ ఇచ్చినప్పటికీ అనివార్య కారణాలతో వాయిదాపడుతూ వచ్చింది. దీంతో ఎలాంటి లోపాలు లేకుండా పరీక్షల నిర్వహణకు టీజీపీఎస్సీ ఏర్పాట్లు చేసింది. ప్రతి పరీక్ష హాల్, చీఫ్ సూపరింటెండెంట్ రూమ్, పరిసర ప్రాంతాలన్నింటిలోనూ సీసీ టీవీలను ఏర్పాటు చేసింది. టీజీపీఎస్సీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా సీసీ టీవీలను పర్యవేక్షించనుంది. పరీక్షల నిర్వహణలో ప్రతి షిఫ్ట్‌లో కచ్చితమైన నియమ నిబంధనలు పాటించేలా స్పష్టమైన మార్గదర్శకాలను అధికారులు జారీచేశారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల బయోమెట్రిక్ హాజరు తీసుకునేందుకై ప్రత్యేక సిబ్బందిని నియమించారు.

# హిందూదేవాలయాలపై దాడులు దుర్మార్గం

హైదరాబాద్,నేటిధాత్రి:

హిందూ దేవాలయాల మీద కొంతమంది దాడి చేస్తున్నారని.. దీనిపై ప్రభుత్వం నిమ్మకునీరెతినట్లు వ్యవహరిస్తోందని ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి ఘటనలు ఉపేక్షించడం సరికాదన్నారు. సోమవారం ఉదయం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిసిన బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు.. ముత్యాలమ్మ గుడిపై జరిగిన దాడి ఘటనపై ఫిర్యాదు చేశారు. అనంతరం నేతలు రాజ్‌భవన్ వద్ద మీడియాతో మాట్లాడారు. ముత్యాలమ్మ గుడి మీద దాడి చేస్తే నిందితుడిని పిచ్చోడని ముద్ర వేసి వదిలేసే ప్రయత్నం చేశారని ఈటల మండిపడ్డారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా కొంతమంది చేస్తున్నారన్నారు.

శాంతియుతంగా ర్యాలీ తీస్తుంటే పోలీసులు దుర్మార్గంగా లాఠీ ఛార్జ్ చేసి అరెస్టులు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉగ్రదాడులకు నగరంలో ఎంతో మంది బలయ్యారన్నారు. మళ్లీ అలాంటి దాడులకే దుర్మార్గులు కుట్ర చేస్తున్నారని.. నిందితులను కఠినంగా శిక్షించాలని గవర్నర్‌ను కోరినట్లు తెలిపారు.

ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకునేలా ప్రభుత్వానికి సూచించాలని గవర్నర్‌ను కోరామన్నారు. పోలీసులే మప్టీలో రెచ్చగొట్టి ర్యాలీలో దాడులు, లాఠీఛార్జ్ జరిగేలా చేశారని ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు. హిందూ దేవాలయాల మీద దాడి జరిగితే సీఎం రేవంత్ ఇంత వరకు ఖండించలేదని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజాం నిరంకుశ పాలన రాష్ట్రంలో కొనసాగుతోందన్నారు. హిందూ దేవాలయాల మీద దాడి చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. నిందితుల మీద ప్రభుత్వం కేసు పెట్టకుండా ఏం చేస్తోందని ప్రశ్నించారు. వంద మంది నగరంలో దాడులకు కుట్ర చేసినట్లు తెలుస్తోందని.. రాష్ట్ర ఇంటిలిజెన్స్ వ్యవస్థ ఏం చేస్తోందని నిలదీశారు. 'దేవాలయాల మీద దాడి మా తల్లి మీద దాడిలా భావిస్తాం... తిప్పికొడతాం' అని ఏలేటి మహేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. గవర్నర్‌ను కలిసిన అనంతరం బీజేపీ బృందం డీజీపీ ఆఫీసుకు బయలుదేరింది. గవర్నర్ కార్యాలయం నుంచి డీజీపీ ఆఫీస్‌కు ఒకే కారులో ఎంపీలు రఘునందన్ రావు, ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర రెడ్డి, బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి, ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు వెళ్లారు. ఈ సందర్భంగా నేతలున్న కారును ఎంపీ రఘునందన్ రావు స్వయంగా నడిపారు. కాసేపటికే డీజీపీ కార్యాలయానికి చేరుకున్న తెలంగాణ బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీల బృందం.. డీజీపీ జితేందర్‌ను కలిశారు. ముత్యాలమ్మ గుడి ఇష్యూ, హిందూ సంఘాల లాఠీఛార్జ్ అక్రమ కేసులపై ఫిర్యాదు చేశారు. బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు.

# నేటికీ అందని వరదసాయం

**విజయవాడ,నేటిధాత్రి:**

కృష్ణా నది వరదల వలన నష్టపోయిన వేల కుటుంబాలకు ఇప్పటికీ ప్రభుత్వం నుండి అందాల్సిన పరిహారం అందలేదని బాధితులు వాపోయారు. విజయవాడ 17, 18, 20, 21 డివిజన్‌లలోని రాణీగారితోట, కృష్ణలంక పరిధిలోని తారకరామానగర్, భూపేష్‌గుప్తా నగర్, గీతానగర్, రణదివేనగర్ ప్రాంతాల్లో బాధితులు ఆందోళనకు దిగారు. ఈ విషయమై విజయవాడలోని సెంట్రల్ యం.ఆర్.ఓ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో బాధితులతో కలిసి సోమవారం నిరసన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ రిటైనింగ్‌వాల్ నిర్మాణం జరిగినా ఈ ప్రాంతంలోని కుటుంబాల్లో వరద వలన విషాదం మిగిలిందన్నారు. కట్టు బట్టలతో రోడ్లపైకి చేరి, పునరావాస కేంద్రాల్లో తలదాచుకోవాల్సి వచ్చిందని చెప్పారు. సుమారు 5 రోజులు వరద నీటిలో ఈ ప్రాంత ప్రజల ఇండ్లు మునిగి ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వరదల్లో నష్టపోయిన ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటామని, ఆఖరి కుటుంబానికి నష్టపరిహారం అందిచేంత వరకు కంకణం చేస్తామని చెప్పారనీ? కానీ ఈ ప్రాంతాల్లో సగానికి పైగా బాధితులకు పరిహారం అందలేదు అని తెలిపారు. ఇప్పటికే అనేక పర్యాయాలు అధికారులకు, సచివాలయాల్లో అర్జీలు పెట్టుకుని ఉన్నారని, అనేకసార్లు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. కానీ వారికి ఇప్పటికీ న్యాయం జరగలేదు అని వివరించారు. నెలలు గడుస్తున్నా బాధితులకు పరిహారం అందకపోవడం విచారకరమన్నారు. ప్రభుత్వం నిర్వహించిన ఎన్యూమరేషన్‌లో అనేక లోపాలు ఉన్నాయన్నారు. అదేవిధంగా తోపుడు బండ్లు, కిరాణా షాపులు, చిరు వ్యాపారులకు, వాహనాలకు నష్టపరిహారం అందాల్సి ఉందని చెప్పారు. అనేక మంది దాతలు ఉదారంగా బాధితుల కోసం ప్రభత్వానికి వందల కోట్లు డబ్బు అందించారు అని, ప్రభుత్వం ప్రచార ఆర్భాట కార్యక్రమాలే తప్ప ప్రజలకు, బాధితులకు అండగా నిలిచి బాధితులందరినీ ఆదుకునే ప్రయత్నం చేయడం లేదు అని అసహనాన్ని వ్యక్తం చేశారు. రెండు నెలలైనా పరిహారం అందని వారికి ఇప్పటికీ న్యాయం జరగలేదన్నారు. 10 రోజులకు పైగా వరదల వలన పనులు నష్టపోయారనీ, ఇప్పుడు ప్రభుత్వ నష్టపరిహారం కోసం పనులు మానుకుని తిరుగుతున్నారు అని తెలిపారు. బ్యాంక్ లింక్, ఆధార ఈకెవైసి, మ్యాపింగ్ వంటి సాకులు చూపించి బాధితులకు పరిహారం అందించకుండా తప్పించుకుంటున్నారని ఆరోపించారు. సగంమందికి పైగా ఆశతో ప్రభుత్వం తమను ఆదుకుంటుందని ఎదురుచూస్తున్నారు? కానీ ప్రభుత్వం వారు నిర్ణయించు కున్న వారికే పరిహారం అందిస్తున్నారు తప్ప బాధితుల గోడు వినడం లేదు అని ధ్వజమెత్తారు. క్షేత్రస్థాయిలో సర్వే జరిపి పరిహారం అందని వారికి కచ్చితంగా అందించేలా చూడాలని కోరారు. ఇప్పటి వరకు గుర్తించిన లబ్దిదారులలో ఎంతమందికి పరిహారం అందించారు ? ఇంకెంతమందికి అందించాలి ? పూర్తి స్థాయి సమాచారాన్ని పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలి అని కోరారు. ఇప్పటికీ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న బాధితులకు సరైన రీతిలో స్పందించి వారికి ఎందుకు పరిహారం అందలేదో తెలిపి తక్షణమే వారికి వరద పరిహారం అందించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆటోల రిపేర్లకు ప్రభుత్వం ప్రకటించిన పరిహారం ఏమాత్రం సరిపోవడం లేదన్నారు. సుమారు 50 వేల రూపాయలు రిపేర్లకు ఖర్చు అవుతున్నదని తెలిపారు. వాహన దారులకు ఇచ్చే పరిహారం పెంచాలన్నారు. ప్రభుత్వం తరపున నష్టపరిహారం అందనివారికి పరిహారం అందించేందుకు అవసరమైతే మళ్లీ రీ సర్వే చేయించాలన్నారు. అర్హులైన అనేక కుటుంబాలకు పరిహారం అందించేలా ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం సెంట్రల్ డిప్యూటీ తహసీల్దార్ కి వినతిపత్రం, బాధితుల అర్జీలు అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి.కృష్ణ, నగర నాయకులు, టి.చంద్రశేఖర్, కోరాడ రమణ, ఎన్.నాగేశ్వరరావు, వై.కృష్ణ, కోటి రెడ్డి, ఆదామ్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో భార్యతో గొడవ

## గొంతు కోసం భార్యను హత్యచేసిన దుర్మార్గుడు

**విజయవాడ,నేటిధాత్రి:**

మద్యం మత్తులో భార్యను హతమార్చాడో భర్త. ఈ ఘటన విజయవాడ టూ టౌన్ కొత్తపేట పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. షేక్ నగీనా అనే మహిళ తన భర్త బాజీతో కలిసి కంసాలిపేటలో నివాసం ఉంటోంది. బాజీ పెయింటర్.. నగీనా ఓ సమోసాల తయారీ కేంద్రంలో కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. బాజీ మద్యానికి బానిసై రోజూ భార్యతో గొడవపడేవాడు. ఈ క్రమంలో మద్యం మత్తులో ఆమెతో వాగ్వాదానికి దిగాడు. ఈ క్రమంలోనే కత్తితో నగీనా గొంతు కోసి హతమార్చాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు.. బాజీని అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సియోల్‌లో మంత్రుల బృందం పర్యటన

**హైదరాబాద్,నేటిధాత్రి:**

దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో చెత్త నుంచి విద్యుదుత్పత్తి చేసే మాపో రిసోర్స్ రికవరీ ప్లాంట్‌ను మంత్రుల బృందం సందర్శించింది. అలాగే అక్కడ చెత్త సేకరణ, మురికి నీటి నిర్వహణ తదితర పద్ధతులను కూడా పరిశీలించింది. సియోల్‌లో తెలంగాణ మంత్రులు, అధికారుల బృందం పర్యటిస్తోంది. మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, పలువురు ఎమ్మెల్యేలు, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి దానకిషోర్, జీహెచ్ఎంసీ, మూసీ రివర్‌ఫ్రంట్ అధికారులు ఈ బృందంలో ఉన్నారు. మాపో ప్లాంట్‌లో రోజుకు వెయ్యి టన్నుల వ్యర్థాలను రీసైక్లింగ్ చేసి విద్యుదుత్పత్తి చేస్తున్నారు. వ్యర్థాల రీసైక్లింగ్‌కు వేస్ట్ టు ఎనర్జీ ట

## ఓ మానవుడా నువ్వు పుట్టిన క్షణం..
# నీకు గుర్తులేదు

**కొల్చారం (మెదక్), నేటిధాత్రి :**

ఓ మానవుడా నువ్వు పుట్టిన క్షణం
నీకు గుర్తులేదు
మరణ సమయం గుర్తులేదు
ఎప్పుడు పుట్టాము ఎప్పుడు పోతామో
తెలియని దానికి
ఇన్ని వేషాలు అవసరమా
నువ్వు సంపాదించింది చాలానే
అయినా
అవసరానికి ఆదుకోకపోతే దానికి
విలువేముంది
నడుమంతరపు సిరి నిన్ను
ఆవహించిందని
ఎగిరెగిరి పడిపోకు అది
నిన్ను ఎన్ని అవస్థలు పెడుతుందో
ఎవరికి ఎరుక
జీవితమనే పాఠంలో
ఎన్నెన్నో గుణపాఠాలు
ఎన్నెన్నో ఆరోధాలు
అన్నింటినీ దాటుకుని
మంచి భవిష్యత్తుకు పునాదులు వేసుకో
నలుగురి నోటా నీ పేరును
పలకాలే తప్ప
ఛీ వీడ అనే పరిస్థితికి
దిగజారకూడదు
చేతనైనంత మంచి పనులు చేయి
కాటికి వెళ్లే సమయంలో
కన్నీరు కార్చే వారిని సంపాదించు పో
పుట్టుకకు చావుకు ఉన్న సమయాన్ని
వృధా చేయకు
నువ్వు చేసే మంచి పనులే
నీకు కీర్తి ప్రతిష్టలను తెచ్చిపెడతాయి
జీవితమనే ఉచ్చులో ఎన్నో బంధాలు
ఆ బంధాల నుండి బయటపడి
ఆ భగవంతుడే నీకు అన్నీ అని
తెలుసుకో
నీ మొదటి రోజుకు చివరి రోజుకు
ఉన్నట్టి సమయాన్ని సంతోషంగా
గడుపు
మొదటి స్నానం చివరి స్నానం నీకు
తెలియదని మరవకు
ఓ మానవా నీవైనా నేనైనా
ఏదో ఒక రోజు కాటిలో కలిసి
పోవాల్సిందే..

– (స్వామి.ఏంఏ, బి.ఎడ్)

## ప్రమాణ స్వీకరోత్సవానికి ప్రతి ఒక్కరూ పాల్గొనండి

### ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు రాములు యాదవ్

**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాలమూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్ ప్రమాణ స్వీకారం తేది: 23-10-23, బుధవారం ఉదయం 10:30 కు మహబూబ్ నగర్ పట్టణం ఏనుగొండలోని జేజేఆర్ ఫంక్షన్ హాల్ నందు మూడ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేయుచున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక కాంగ్రెస్ పార్టీ మంత్రులు,ఎమ్మెల్యేలు, పాల్గొననున్నారు. కావున ఈ కార్యక్రమనికి జిల్లా నాయకులు, కార్యకర్తలు మరియు ఐ ఎన్ టి యు సి అన్ని సంఘాల నాయకులు మరియు ఆటో డ్రైవర్స్ మరియు ఓనర్స్ పెద్ద మొత్తంలో జేజేఆర్ ఫంక్షన్ హాల్ కు రాగలరని ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షుడు మరియు కాంగ్రెస్ పార్టీ టౌన్ ఉపాధ్యక్షుడు రాములు యాదవ్ పిలుపునిచ్చారు.

## శ్రీను కుటుంబానికి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ అండ

**పాలకుర్తి, నేటిధాత్రి :**

ఇటీవలే పాలకుర్తి పోలీస్ స్టేషన్‌లో ఒంటిపై పెట్రోలు పోసుకొని ఆత్మహత్య కు పాల్పడిన మండలంలోని కొండాపురం శివారు మేకల తండాకు చెందిన లాకావత్ శ్రీను కుటుంబానికి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ అండగా నిలిచింది. ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి సోమవారం శ్రీను కుటుంబానికి 20 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అతి చిన్న వయసులో శ్రీను పెట్రోలు పోసుకుని ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు. తెలంగాణ రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్ శ్రీను కుటుంబానికి అండగా నిలవాలని, ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరడంతో శ్రీను కుటుంబానికి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక చేయూత నందించామని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా, కుల మతాలతో సంబంధం లేకుండా ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. పేద విద్యార్థిని, విద్యార్థులకు విద్య, వైద్యం కోసం ప్రత్యేక దృష్టి పెడుతున్నామని అన్నారు. సేవా కార్యక్రమాలతో పాటు ఆర్థికంగా ఆదుకునేందుకు తండాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. తండాలకు, గ్రామాలకు కావలసిన అవసరాలు సౌకర్యాలను గుర్తించి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలతో పాటు ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని శ్రీనివాసరెడ్డి తెలిపారు. క్షణికావేశాలతో విలువైన ప్రాణాలను బలిచేసుకుని తల్లిదండ్రులకు కడుపు కోత ఉండే విధంగా నిర్ణయాలు తీసుకోకూడదని సూచించారు. లకావతు శ్రీను చావుకు కారణమైన నిందితులు ఎంతటి వారినైనా శిక్షించాలని డిమాండ్ చేశారు. లాకావత్ శ్రీనుకు జరిగిన అన్యాయం మరే కుటుంబానికి జరగకూడదని, సమస్యను ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగాలని సూచించారు. పేద కుటుంబాల అందరికీ ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోహౌ కొండాపురం మాజీ సర్పంచ్ లాకావత్ కాళు రామ్ నాయక్, యూత్ నాయకులు లాకావత్ సురేష్ నాయక్, మొగుళ్ళ కుమార్, లాకావత్ సోమన్న తో పాటు మృతుడి కుటుంబ సభ్యులు, తండా పెద్దలు, గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ విద్యార్థిని దీప్తికి "ఎంపీ వద్దిరాజు" ఆశీస్సులు

**"నేటిధాత్రి" ఖమ్మం :**

క్రమశిక్షణ,దృఢ సంకల్పం,పట్టుదల ఉంటే మనిషి సాధించలేనిదంటూ ఏది ఉండదని ఆచరణలో నిరూపించింది సరస్వతి పుత్రిక దీప్తి. పేద కుటుంబానికి చెందిన దీప్తి కష్టపడి చదివి కొత్తగూడెం ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సోమవారం ఖమ్మం బురహాన్ పురంలోని తన క్యాంప్ కార్యాలయంలో చదువుల తల్లి దీప్తిని శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆశీస్సులు అందజేశారు. ఖమ్మం నగరంలోని బొక్కలగడ్డకు చెందిన హమాలీ పని చేసే వెంకటేశ్వర్లు-మంగ దంపతుల కూతురు దీప్తి మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలలో చదివి పదవ తరగతిలో 10/10, ఇంటర్మీడియట్ లో 1000కి 958 మార్కులు సాధించి అందరి ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా దీప్తిని ఎంపీ రవిచంద్రతో కలిసి టీఆర్ఎస్ నాయకులు తోట రామారావు తదితర ప్రముఖులు ప్రశంసించారు, శుభాకాంక్షలు చెప్పారు.

## మాల మహానాడు ను జయప్రదం చేయండి

**మంచిర్యాల, నేటిధాత్రి:**

జాతీయ మాల మహానాడు మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గజెల్లి లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఎస్ సి వర్గీకరణను వ్యతిరేకిస్తూ ఈ నెల 25 న భద్రాచలం నుండి ప్రారంభమయ్యే మాలల పాదయాత్ర ను జయప్రదం చేయడం కొరకు మంచిర్యాల పట్టణం ఐబీ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా జాతీయ మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి మంచిర్యాల జిల్లా ఇన్చార్జి బైరి రమేష్ పాల్గొనీ దేశంలోని మాల కులస్తులంతా ఒక్కటై ఎస్సీ కుల వర్గీకరణను వ్యతిరేకించి మన ఉనికిని కాపాడుకోవాలని,మన శక్తి సామర్థ్యాలను ప్రభుత్వాలకు తెలియజేయాలని,కలిసికట్టుగా పోరాడి మన హక్కులను కాపాడుకోవాలని,మాల మహానాడు ను చరిత్రలో నిలిచిపోయేంత ఘనంగా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర,జిల్లా,నియోజకవర్గ,మండల,పట్టణ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ పర్మిషన్ లేకుండా ఇంటి నిర్మాణం



**వనపర్తి, నేటిధాత్రి :**

మున్సిపల్ అనుమతి లేకుండా ఇంటి నిర్మాణం చేపట్టడంపై కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశామని బీ ఆర్ ఎస్ నాయకులు గంధం పరంజ్యోతి సెల్ 9640027455 తెలిపారు. గాంధీనగర్ లో పాత ఇల్లు 24 సంవత్సరాల నుండి ఉన్నదని ప్లాట్ నెంబర్ 24 లో మున్సిపల్ పర్మిషన్ ఎలాంటి డాక్యుమెంటు లేకుండా ఇల్లు నిర్మాణం చేస్తున్నారని గంధం పరంజ్యోతి తెలిపారు . ఎలాంటి మున్సిపల్ పర్మిషన్ డాక్యుమెంట్ లేకుండా ఇళ్ళు నిర్మాణం చేస్తున్న నిలుపుదల చేయాలని జిల్లా కలెక్టర్ ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేశామని పరంజ్యోతి తెలిపారు

## పేద కుటుంబానికి ఎంపీ, ఎమ్మెల్యే ల ఆర్థిక సహాయం

**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డు కనకదుర్గ కాలనికి చెందిన బర్ల లలితమ్మ కుమారుడు బర్ల హర్ష వర్ధన్ ఇటీవల అనారోగ్య కారణాల బారినపడి మరణించిన విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే వివేక్, ఎంపీ వంశీకృష్ణ దృష్టికి వెళ్లడంతో సోమవారం ఆ కుటుంబానికి స్థానిక కాంగ్రెస్ నాయకుల చేత ఆర్థిక సహాయాన్ని అందించారు. కాంగ్రెస్ పార్టీ తరపున కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే వివేక్, ఎంపీ వంశీకృష్ణ తెలియజేశారని పట్టణ అధ్యక్షులు పల్లె రాజు పేర్కొన్నారు ఆర్థిక సహాయాన్ని అందించిన వారిలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, రెండో వార్డ్ కౌన్సిలర్ ఫుల్లురి సుధాకర్, మహంకాళి శ్రీనివాస్, నీలం శ్రీనివాస్ గౌడ్, బొడ్డు వెంకటేష్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక లారీల రవాణా కొరకు బైపాస్ ఏర్పాటు చేయాలి

### జిల్లా కలెక్టర్ తహసిల్దార్ లకు గ్రామస్తుల వినతి.

**మహాదేవపూర్- నేటిధాత్రి:**

పెద్దంపేట పంకెన ఇసుక క్వారీల నుండి అంబడ్ పెల్లి గ్రామ మధ్య నుండి లారీలు వెళ్లడం తో ప్రమాదాలు జరిగి మృతి చెందడం జరుగుతుందని పాత రహదారిని బైపాస్ ఏర్పాటు చేసి లారీలు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కలెక్టర్ మరియు తహసిల్దార్ లకు వినతి పత్రం అందించారు. మహాదేవపూర్ ఉమ్మడి మండలంలో నూతన మండలం పలిమెల గ్రామంలో ఏర్పాటు చేసిన పెద్దంపేట, పంకెన, ఇసుక క్వారీల నుండి అధిక లారీలు అంబటి పెల్లి గ్రామం మధ్యనుండి వెళ్లడంతో ఇప్పటికే ప్రమాదాలు జరిగి మృతి చెందిన సంఘటనలు చోటు చేసుకోవడం జరిగిందిఅని, అలాగే అధిక లారీలు వెళ్లడంతో గ్రామంలో పిల్లలు పెద్దలు అనారోగ్యానికి గురి కావడం జరుగుతుందని, గ్రామస్తులు కలెక్టర్ మరియు తాసిల్దార్ లకు ఇచ్చిన దరఖాస్తులో పేర్కొన్నారు. అంబడ్ పెల్లి గ్రామానికి సంబంధించి పాత రహదారిని బైపాస్ రోడ్డుగా మార్చి ఇసుక లారీలు వెళ్లే విధంగా తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. కలెక్టర్ తహసిల్దార్లకు వినతి పత్రం ఇచ్చిన వారిలో గ్రామస్తులు, సూర్యనారాయణ, గుజ్జుల శంకర్, దామరకుంట శ్రీనాథ్, అమృత సంతోష్ ,పినిగాని దేవేందర్, వావిలాల దేవేందర్, బింగిరి రవి, పత్తి మల్లేష్ ,తో పాటు ఇతర గ్రామస్తులు ఉన్నారు.

## అమరవీరుల కుటుంబాలకు పోలీసు శాఖ
# ఎప్పటికీ రుణపడి ఉండాలి

### డీఐజి ఎల్ ఎస్ చౌహాన్ ఐపీస్..

**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :**

పోలీస్ అమర వీరుల స్మరించుకుంటూ పోలీసు ఫ్లాగ్ డే ను నిర్వహించే కార్యక్రమానికి మహబూబ్ నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం నందు కవాతు మైదానము నందు జరిగే స్మృతి పరేడ్ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా జోగులాంబ జోన్ డి ఐ జి ఎల్.ఎస్.చౌహాన్, ఐపీఎస్ పాల్గొన్నారు. పరేడ్ అనంతరం డి ఐ జి మాట్లాడుతూ...విధి

నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్ట లేనివని,వారి స్ఫూర్తి నిత్యం మనతో ఉంటుందని అన్నారు. అమరవీరుల కుటుంబాలకు పోలీసు శాఖ ఎప్పటికీ రుణపడి ఉంటుందని, వారి సంక్షేమం కోసం అన్ని విధాలా కృషి చేస్తామని డీఐజీ తెలిపారు. 30 సంవత్సరాల కిందట ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో మావోయిస్టుల ప్రాబల్యం అధికంగా వుండేదని, అప్పటిలో పోలీసులు విధి నిర్వహణలో ఎన్నో అడ్డంకులు ఎదురైనా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించారు అని కొనియాడారు.

### అమరవీరుల త్యాగాలను అనుక్షణం స్మరించుకోవాలి : జిల్లా ఎస్పీ

గత సంవత్సర కాలంలో దేశంలో అమరులైన 214 మంది పోలీసు అధికారులు ఉగ్రవాదులు, తీవ్రవాదులతో పోరాడి దేశ రక్షణ కోసం అమరులయ్యారని అన్నారు. ఈ పోలీసు అమరవీరుల త్యాగాలను మనమందరం అనుక్షణం స్మరించుకుంటూ దేశ రక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఆకాంక్షించారు. అనంతరం అమరవీరుల స్మారక స్థూపంనికి డి ఐ జి, విశిష్ట అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయెందిర బాయి, ఐఏఎస్ మరియు జిల్లా ఎస్పీ శ్రీమతి డి జానకి ఐపీఎస్ లతో నివాళులు అర్పించారు. మహబూబ్ నగర్ జిల్లా నుండి అమరులైన వారికుటుబలతో డి ఐ జి, కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ కలిసి సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలున్నా వారి కుటుంబ సభ్యులను తెలుసుకోని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. తదనంతరం పోలీసు కవాతు మైదానము నుండి స్వర్గీయ పరదేశి నాయుడు చౌక్ (1 టౌన్ పీస్ ) వరకు అమరులైన వారి త్యాగాలను సమ్మచుకుంటూ, నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, ఏ ఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్ స్పీ వెంకటేశ్వర్లు,జైల్ సూపరింటెండెంట్ వెకటేశం,డీసీఆర్ బీ డీఎస్ స్పీ రమణా రెడ్డి, ఏఆర్ డీఎస్ స్పీ శ్రీనివాసులు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది మరియు అమరవీరుల కుటుంబ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌ను ఓడించి ప్రజా ప్రభుత్వానికి పట్టం కట్టారు

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్.

**భూపాలపల్లి, నేటిధాత్రి :**

బంగారం లాంటి తెలంగాణలో అన్ని వనరులను,ప్రజా సంపదను సర్వనాశనం చేసి అప్పుల గొప్పగా చేసిన బిఆర్ ఎస్ నాయకులు, రైతులకు రైతు భరోసా రావడం లేదని రైతులు లేకుండానే రోడ్డుపై ధర్నా చేయడానికి కొంచమైనా సిగ్గుండాలని కాంగ్రెస్ పార్టీ టేకుమట్ల మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రం లో ఆయన మాట్లాడుతూ, నిజమైన రైతులకు మాత్రమే రైతు భరోసా ఇవ్వాలని రైతుల పేరు చెప్పి కోట్లకు రూపాయలు కొల్లగొట్టిన మీ నాయకుడు గండ్ర వెంకటరమణారెడ్డి లాంటి వ్యాపారస్తులకు,రాజకీయ నాయకులకు ప్రజాధనం అయిన రైతు భరోసా డబ్బులు వెళ్లకుండా ఉండేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్న సందర్భంలో కొంత ఆలస్యం అవుతుంది. కానీ బిఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో దొంగ హామీలు ఇచ్చి ఎన్ని అమలు చేసిందో ఆత్మ విమర్శన చేసుకోవాలన్నారు. బిఆర్ఎస్‌పై నమ్మకం లేక నే గత ఎన్నికల్లో చిత్తుగా ఓడించి ప్రజా ప్రభుత్వానికి బ్రహ్మాండమైన మెజారిటీ ఇచ్చే కొట్టం కట్టారన్నారు. ప్రజా ప్రభుత్వం 10 నెలల్లోనే ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని అది గమనించిన ప్రజలు బిఆర్ ఎస్ నాయకులు చేస్తున్న దొంగ ధర్నాను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ప్రజలు పూర్తిగా బిఆర్ఎస్ నాయకులను మరిచి పోతున్నారని,స్థానిక సంస్థల ఎన్నికలు సమయపిస్తున్న తరుణం లో ఇలా రోడ్లెక్కడం చేస్తున్నారని. మీ ప్రవర్తన 10 సంవత్సరాలు చూసిన ప్రజలు మిమ్మల్ని ఎట్టి పరిస్థితుల్లో ఆదరించే స్థితిలో లేరని స్థానిక సంస్థలు ఎన్నికల్లో కూడా లేదు తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి వైయినాల రవీందర్. మండల ప్రధాన కార్యదర్శులు దాసరపు సదానందం,బండి రవీందర్. ఉపాధ్యక్షులు మాధం కొమురయ్య. బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నాంపల్లి వీరేశం,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్. మండల నాయకులు తోట గట్టయ్య,సంగీ రవి,కోయ్యల చిరంజీవి,ఎలబోయిన రాజేందర్, వంగ నరేష్,దాసరి కుమారస్వామి, మండల యూత్ అధ్యక్షుడు నూనేటి రమేష్ టౌన్ యూత్ అధ్యక్షుడు కోల్గురి అనిల్. పేసరు విగ్నేష్,కౌడగాని అనిల్. తదితరులు పాల్గొన్నారు..

## జోనల్ స్థాయికి అథ్లెటిక్స్
# పోటీలో విద్యార్థి ఎంపిక

**నేటిధాత్రి, కథలాపూర్ :**

కథలాపూర్ మండలంలోని అంబరిపేట్ గ్రామం జగిత్యాల జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడాల్లో భాగంగా నిన్న జరిగిన అథ్లెటిక్స్ పోటీలలో ఏనుగందుల రాజ శేఖర్ వంద మీటర్లా విభాగంలో రానించి జోనల్ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని పీడీ రాజేష్ తెలిపారు. వీరిని ప్రధానోపాధ్యాయులు కిషన్ రావు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## ఎమ్మెల్యే పాయంవెంకటేశ్వర్లు పర్యటన విజయవంతం చేయండి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు

**కరకగూడెం (భద్రాద్రి కొత్తగూడెం జిల్లా) నేటిధాత్రి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం రేపు అనగా మంగళవారం నాడు ఉదయం 9.30. గంటలకు కరకగూడెం మండలంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పర్యటించనున్నారని కాంగ్రెస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు సయ్యిద్ ఇక్బాల్ హుస్సేన్ తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని నూతన సిసి రోడ్లు ప్రారంభోత్సవం శంకుస్థాపన కార్యక్రమాలు గ్రామపంచాయతీలలో సమీక్ష సమావేశాలు ఉంటాయని తెలియజేశారు కావున ఈ కార్యక్రమనికి మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పత్రిక మిత్రులు, అభిమానులు, సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల అధ్యక్షులు కోరారు.

## పార్థివ దేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

**చిట్యాల, నేటిధాత్రి :**

చిట్యాల మండల కేంద్రం రామ్ నగర్ కాలనీ చెందిన హెూంగార్డు ముత్యాల మొగిలి కండక్టర్ సాంబయ్య ల తండ్రి ముత్యాల నరసయ్య అకాల మరణం పొందగా చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతిలి మరియు జిల్లా మండల నాయకులు వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ నరసయ్య కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసనిచ్చి ధైర్యాన్ని వెలిబుచ్చారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, లి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్లకొండ కుమార్‌లి ,టౌన్ పార్టీ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్,లి బీసీ సెల్ మండల అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ , ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బొట్ల రవి ఎస్సీ సెల్ మండల నాయకులు పార్లపల్లి కుమార్ ,చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మట్టికే రవీందర్, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు నేరెళ్ల సమ్మయ్య ,యూత్ మండల్ నాయకులు గోల్కొండ నాగరాజు , నాయకులు కార్యకర్తలు ఆరేపల్లి నరసింహ రాములు ,దూడపాక సురేష్ ,గుర్రపు అశోక్ తదితరులు పాల్గొన్నారు..

## మాదిగల ధర్మ యుద్ధ మహాసభను విజయవంతం చేయండి

### ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి అంబాల చంద్రమౌళి మాదిగ

**భూపాలపల్లి, నేటిధాత్రి :**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దోర్నాల రాజేందర్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ ఎం ఎస్పి జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి అంబాల చంద్రమౌళి మాదిగ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా దేశంలోనే మొదటిసారి తానే వర్గీకరణ చేస్తానని అవసరమైతే గతంలో ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్ లకు ప్రత్యేకంగా ఆర్డినెన్స్ ను తీసుకు వచ్చి మాదిగలకు న్యాయం చేస్తానని చెప్పి రెండు నెలలు గడుస్తున్న చేయక పోగా కమిటీలు కమిషన్ల పేర్లతో కాలయాపన చేస్తూ మాదిగలను నమ్మించి మోసం చేయడం మరియు గ్రూప్-1 గ్రూప్-2 తో పాటు డిసెంబర్ నాటికి లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తానని చెబుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ లేకుండానే వాటిని పూర్తిచేసే పనిలో ఉన్నారని మాదిగల ను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఖండిస్తూ మహాజన నేత మంద కృష్ణ మాదిగ తెలంగాణలో ఉన్న ఉమ్మడి జిల్లాల్లో పర్యటనలో భాగంగా ఈ నెల 26 న ఉమ్మడి వరంగల్ జిల్లా ధర్మ యుద్ధ మహాసభను జిల్లా లోని ప్రతి ఒక్క మాదిగ విద్యార్థి నిరుద్యోగులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని స్పష్టం చేశారు.

ఈ కార్య క్రమంలో ఎమ్మార్పీఎస్ఎంఎస్పీ జిల్లా సీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్ మాదిగ ఎం ఎస్ పి నియోజకవర్గ ఇన్చార్జి గాజుల బిక్షపతి మాదిగ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి అంతడుపుల సురేష్ మాదిగ యువసేన జిల్లా అధ్యక్షులు మంద తిరుపతి మాదిగ జిల్లా అధికార ప్రతినిధి మడిపెల్లి సుమన్ మాదిగ అంబాల అనిల్ మాదిగ మండల సీనియర్ నాయకులు నేర్పటి అశోక్ మాదిగ మోరే రవి మాదిగ మంద కిరణ్ మాదిగ మంచినీళ్ల వైకుంఠం బొడికల శ్రీకాంత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

**నిజాంపేట, నేటిధాత్రి :**

ఆర్థిక ఇబ్బందులతో మనస్థాపానికి గురై వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన నిజాంపేట మండల పరిధిలోనీ నార్లపూర్ గ్రామంలో చోటుచేసుకుంది.. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నార్లపూర్ గ్రామానికి చెందిన బోయిని రమేష్ (35) అను వ్యక్తి ఆర్థిక ఇబ్బందులతో మనస్థాపం చెంది జీవితంపై విరక్తి తో కల్వకుంట గ్రామ శివారులో రోడ్డు పక్కన ఓ చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య భాగ్యలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# మంత్రి కొండా సురేఖమ్మకు ఘన సన్మానం

## పుష్పగుచ్చం అందించి..శాలువాతో ఘనంగా సన్మానిస్తున్న వేముల మహేందర్ గౌడ్

**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి :**
కాటమయ్య రక్షణ కవచ కిట్ల పంపిణీ కార్యక్రమం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం వరంగల్ ఏనుమాముల మార్కెట్ యార్డు ప్రాంగణంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖమ్మను బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి..శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మహేందర్ గౌడ్ గౌడ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి సురేఖమ్మ దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి సురేఖమ్మ సానుకూలంగా స్పందించి గౌడ కులస్తుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి సురేఖమ్మ హామీనిచ్చారని మహేందర్ గౌడ్ తెలిపారు. అనంతరం ఈనెల 23న మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ జన్మదినాన్ని పురస్కరించుకొని అభిమానులు ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరం వాల్ పోస్టర్లను ఆమె ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జై గౌడ ఉద్యమ సంఘం జిల్లా నాయకుడు చర్లపల్లి శ్రీధర్ గౌడ్, కొండా దంపతుల అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలను మరువలేము

## ఎస్ఐ ఎం.రమేష్

**పరకాల, నేటిధాత్రి :**
విధినిర్వహణలో భాగంగా శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణత్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులు ప్రజల గుండెల్లో చిరస్మరణీయం నిలిచిపోతారని పరకాల ఎస్ఐ ఎం.రమేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సేవకోసం తమ ప్రాణాలను ఆర్చించిన పోలీసులు మహనుభావులని, పోలీసు అమరవీరుల చూపిన మార్గదర్శకాన్ని అనుసరిస్తూ, ప్రజల శ్రేయస్సు కోరకు పాటుపడాలని పోలీసు అమరవీరుల త్యాగాలను మరువలేమని వారు ఎల్లప్పుడు మన గుండెల్లోనే వుంటారని ఎస్ఐ రమేష్ తెలిపారు.

# ఐటీడీఏ పీవోకి మెమోరాండం

## గోండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం

**భద్రాచలం, నేటిధాత్రి :**
లక్ష్మీ దేవిపల్లి మండల తసిల్దార్ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికి తప్పుడు భూమి సర్వే రిపోర్టు లు ఇస్తున్నారని రాష్ట్ర గోండ్వాన సంక్షేమ పరిషత్ అధ్యక్షులు పాయం సత్యనారాయణ ఆరోపించారు ఈ సందర్భంగా భద్రాచలం ఐటీడీఏ ఆవరణలో మాట్లాడుతూ లక్ష్మీ దేవిపల్లి తసిల్దార్ నిజానికి భూమి సర్వే చేసేటప్పుడు భూమి పట్టదారులకు సమాచారాన్ని అందించాలి కానీ ఎటువంటి సమాచారం యజమానులకు ఇవ్వకుండా తప్పుడు సమాచారం అందిస్తున్నారు అమాయక ఆదివాసీల ను మోసం చేస్తూ ఆదివాసీ చట్టాలను1/59,1/70,పటిష్టంగా అమలు చేయకుండా గిరిజనేతరులకు కబ్జా దారులకు కొమ్ము కాస్తున్న తసిల్దార్ పై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
లక్ష్మీ దేవి పల్లి మండలం సంజయ్ నగర్ పంచాయితీ సర్వే నెంబర్(6) చింతా నర్సయ్య పట్టదారుడు %బా% కోయ 1 ఎకరం 26 గుంటలు భూమి వారి ఏర్పాటు చేసుకున్న రేకుల షెడ్ రూములకు వలస గిరిజనేతరుల కబ్జా కి గురి అవ్వినది అని చింతా నరసయ్య వారికుంటుంబానికి తనకు చెందిన వరసత్వపు భూమిపై చింతా రాములు ఏజెన్సీ చట్టాలను కాపాడాలని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికి పిర్యాదు చేసారు. మాభూమి కొందరు వలస గిరిజనేతరులు కబ్జా చేసినారు వారినుండి మా భూమి మాకు ఇప్పించగలరు అని %బా=% చట్టం ద్వారా కేసు వేసినారు ఈ కేసు దర్యాప్తులో భాగంగా లక్ష్మీ దేవిపల్లి మండల అధికారి విచారణ %వీ=బా% ఇట్టి భూమిలో 30 సంవత్సరాల నుండి ఇల్లులు ఉన్నాయి అని తప్పుడు సర్వే రిపోర్ట్ ఐటిడిఎ పిఓ కి ఇస్తు పీవో నే తప్పు దారి పట్టిస్తున్నారు అని వాపోయారు.ఇందులో కబ్జా చేసుకొని 2019 నుండి అవినీతి మార్గాన ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా పంచాయతీ అధికారుల ద్వారా ఇంటి పన్నులు పొంది రేకుల షెడ్ ల నిర్మాణం చేసుకున్నారు అని ఆరోపించారు.ఇంటి పన్నులు పొందాలంటే భూమి మీకు వారసత్వం హక్కు ఎలా చెందింది అని పంచాయతీ అధికారులు విచారణ చేసి ఇంటి పన్ను కోసం దారస్తులు దారులు ఇచ్చిన వాటిని పూర్తిగా పరిశీలించి ఇస్తారు. కానీ లక్ష్మీ దేవి పల్లి పోలీస్ స్టేషన్లలో భూ వివాదంపై కేసు నమోదు కాబడి ఉండిన సమయంలో లక్ష్మీ దేవి పల్లి పంచాయితీ సెక్రెటరీ 2019 లో కబ్జా దారులకు రేకుల షెడ్ లకు ఇంటి పన్నులు మంజూరు చేశారు విద్యుత్ మీటర్లు ఇచ్చారు ఇది ఇలా ఉండగా లక్ష్మీ దేవిపల్లి మండల తసిల్దార్ ని సర్వే రిపోర్ట్ కోరగా సర్వే రిపోర్ట్‌లో 30 సంవత్సరాల నుండి ఇల్లులు ఉన్నాయి అని తప్పుడు సర్వే రిపోర్ట్ ఇస్తున్నారు పంచాయితీ అధికారులు 2019లో ఇంటి పన్నులు ఇస్తే గత 30 సంవత్సరాల నుండి ఇల్లులు ఉన్నాయి అని రెవిన్యూ అధికారుల రిపోర్ట్ ఏది నిజం అని తేల్చాల్సి ఉంది ఈ యొక్క భూమిలో ఎన్ని ఇల్లులు ఉన్నాయి అనేది తేల్చలేదు భూమి పై సర్వే చేసేటప్పుడు సర్వే అధికారులు తసిల్దార్ భూమి పట్టదారులకు ఎటువంటి నోటీసులు ద్వారా సమాచారం ఇవ్వలేదు కానీ సర్వే జరిగింది పేపర్ల రూపంలో మాత్రమే ఉంది అందుకే నిజ నిర్ధారణ కమిటి వేయాలని ఐటీడీఏ పీవోని కోరారు జిల్లా సర్వేర్ అధికారుల చేత సర్వే చేపించాలని ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానానికి సైతం తప్పుడు రిపోర్టు అందించి తప్పుదోవ పట్టించారు. ఆదివాసీ భూమి హక్కులను పరిరక్షించాలని ఏజెన్సీ చట్టాలను కాపాడాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులకు విన్నవించుకున్నాము కానీ బాధితుల తరుపున న్యాయం కోసం పోరాడే న్యాయ వాదులకు తప్పుడు రిపోర్ట్ ఇస్తూ న్యాయాన్ని అన్యాయంగా చూపిస్తూన్నారు. కబ్జా దారులకు కొమ్ము కాసే అవినీతి అధికారులు తోడై న్యాయాన్ని అన్యాయం చేస్తున్నారని అన్నారు. అసలు లక్ష్మీ దేవిపల్లి లో రెవిన్యూ కార్యాలయం అద్దెకు ఉంటున్న %వీ=బా% ఆఫీస్ ఎవరి పేరుమీద ఉంది ఈ భూమి కబ్జా చేసిన వారికి రెవిన్యూ మండల అధికారులకు ఏంటి సంబంధం మండలంలో ఉన్న ప్రభుత్వ భూములు చెరువులు ట్రైబుల్ భూములు కబ్జాదారుల చేతిలో ఉన్నాయి అని ఈ సందర్భంగా ఆరోపించారు. ఇట్టి విషయంపై లక్ష్మీ దేవి పల్లి తసిల్దార్ కార్యాలయం అధికారుల పనులతీరు పై ఉన్నత జిల్లా కలెక్టర్ మరియు భద్రాచలం ఏజెన్సీ ప్రాజెక్టు అధికారి పీవో గారు దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా తెలిపారు నా వారసత్వపు భూమి కబ్జా దారుల చేతినుండి కాపాడుకోవడంలో న్యాయ పోరాటం ఆగదు అని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో కొమరం ధర్మయ్య, కొండ్రు సాయమ్మ, తెల్లం సత్యవతి, కారం నరసింహా రావు,కారం సీతమ్మ, ఇర్ప రామకృష్ణ, కొండ్రు నాగమణి, కారం దాసరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి

- పోలీసు అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుంది
- కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ కిరణ్ ఖరే

**భూపాలపల్లి, నేటిధాత్రి :**
విధి నిర్వహణలో, దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణిమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం పోలీస్ ఫ్లాగ్ డే ను పురస్కరించుకుని జిల్లాలోని అర్మ్డ్ రిజర్వు ప్రధాన కార్యాలయంలోని అమరవీరుల స్థూపం వద్ద, స్మృతి పరేడ్‌లో భాగంగా కలెక్టర్, ఎస్పీ, బోనాల కిషన్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, పోలీసు అమరవీరులకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావసరాల కోసం, సంరక్షణ కోసం ఏర్పడ్డ వ్యవస్థ, పోలీస్ శాఖ అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత, ప్రజల రక్షణ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భంలోనూ పోలీసు వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు. శాంతిభద్రతలు సక్రమంగా ఉంటే మారుమూల గ్రామాలకు కూడా అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ గారు తెలిపారు. అక్టోబర్ 21 నుంచి అక్టోబర్ 31 వరకు ప్రజలకు పోలీసులు మరింత చేరువయ్యేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారని ,ఇది అభినందనీయమని, అలాగే పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులకు జిల్లా అడ్మినిస్ట్రేషన్ తరపున ఎలాంటి సహాయ సహకారాలైన అందిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. విధి నిర్వహణలో పోలీసులు చేసిన త్యాగాలను నిరంతరం స్మరించుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ.. అక్టోబర్ 21,1959 సంవత్సరంలో లడక్ ప్రాంతంలో హాట్ స్ట్రింగ్ వద్ద మన పోలీసులు విధులు నిర్వహిస్తుండగా చైనా ఆర్మీ మన వారిపై అక్రమంగా దాడి చేసి 10 మంది పోలీసులను హతమార్చినదన్నారు. అప్పటి నుంచి వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ క్రమం తప్పకుండా ప్రతి ఏటా అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణార్థం పోలీస్ ఫ్లాగ్ డే ను ఘనంగా నిర్వహిస్తోందన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలర్పించి అమరవీరులైన పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివని, ముఖ్యంగా జయశంకర్ భూపాలపల్లిలో దశాబ్దాల క్రితం మావోయిస్టుల ప్రాబల్యం ఎక్కువగా ఉండేదని,జిల్లా పరిధిలో 18 మంది పోలీసులు సంఘవిద్రోహశక్తులతో పోరాడి చిరస్మరణీయులైన విషయం గుర్తు చేశారు. అలాగే పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులతో ఎస్పీ సమావేశం అయి, వారి సమస్యలు తెలుసుకున్నారు. ఎలాంటి అవసరాలైన జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓ ఎస్ డి బోనాల కిషన్, కాటారం సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్, డిఎస్పీలు సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, నారాయణ నాయక్, జిల్లా పరిధిలోని సిఐలు, రిజర్వు ఇన్స్పెక్టర్ లు ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లెల్ల గ్రామంలో కుట్టు మిషన్ల పంపిణీ

**తంగళ్ళపల్లి, నేటిధాత్రి :**
తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల కార్స్ వద్ద హార్వెస్ట్ మినిస్ట్రీస్ సహకారంతో తిరుపతి మెమోరియల్.ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు నెలలు శిక్షణ నేర్చుకుని శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా వారికి ఈరోజు కుట్టు మిషన్లు మరియు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు అలాగే మహిళలు శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించుకొని ఆర్థికంగా స్వతంత్రంగా ఎదగాలని ఈ సందర్భంగా తెలియజేశారు.
ఇట్టి కార్యక్రమంలో ఆరోజు మినిస్ట్రీస్ డైరెక్టర్ కేలాబ్ రాయపాటి కోఆర్డినేటర్ శ్రీధర్ పోస్టర్ సామ్యూల్ దళిత పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి సందీప్ గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ విద్యా విధానం అమలు ఆలోచన విరమించుకోవాలి

- రాష్ట్ర ప్రభుత్వం జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలి
- మామిడిపల్లి హేమంత్

**కరీంనగర్, నేటిధాత్రి:**
రాష్ట్రంలో జాతీయ విద్యావిధానం-2020 అమలు చేసే అలోచనను రాష్ట్ర ప్రభుత్వం విరమించకొని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యనిర్వాహ కార్యదర్శి మామిడిపల్లి హేమంత్ డిమాండ్ చేశారు. సోమవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో నూతన జాతీయ విద్యావిధాన అమలు అలోచన విరమించాలని డిమాండ్ చేస్తూ జిల్లా ఆడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ కి ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా హేమంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో నూతన జాతీయ విద్యా విధానం అమలు ద్వారానే యూజిసి నిధులు వస్తాయని ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. కానీ నేడు దేశంలో నూతన విద్యావిధానం పేరుతో యూనివర్శీటీల స్వయం ప్రతిపత్తి దెబ్బ తీసే ప్రయత్నం చేస్తున్నారని హేమంత్ విమర్శించారు. యూనివర్శీటిలను మూడు, నాలుగు రకాలుగా విభజన చేసి విద్యను కార్పోరేటీకరణ, ప్రైవేటీకరణ, కమర్షలైజేషన్, కాషాయికరణ చేస్తుందని, ఈవిధానాలు ప్రభుత్వం విద్య వ్యవస్థను ధ్వంసం చేయడానికి తీసుకుంటున్న చర్యలే కేంద్రీయ విశ్వ విద్యాలయాలలో ఆరెస్సెస్ ఎజెండా అమలుకు బిజెపి ప్రయత్నం చేస్తుందని, ఆరెస్సెస్ నేపథ్యం ఉన్నవారినే యూని వర్శీటీలలో నియమాకాలు చేస్తుందన్నారు. కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి కనీసం పదిశాతం బడ్జెట్ కేటాయింపులు చేయకుండా, జిడిపిలో ఆరుశాతం నిధులు కేటా యించకుండా ఎలా నూతన విద్యావిధానం అమలు చేస్తారని, నూతన విద్యావిధానం, విశ్వవిద్యాలయాల ఫండ్ కట్స్, ఫెలోషిప్స్ ఇవ్వకపోవడం, ఖాళీలు భర్తీ చేయకుండా ఉండడం, యూనివర్శీటీలలో ప్రజాస్వామ్య వాతావరణం లేకుండా చేయడంపై ఉద్యమించాలని హేమంత్ కోరారు. నూతన జాతీయ విద్యా విధానంలో ఎక్కడ కూడా ఉచిత విద్య అనే పదాన్ని కూడా పొందుపరచకుండా నూతన జాతీయ విద్యా విధానంలో పేదవారికి ఉచిత విద్యా లేనట్లేనని పాఠ్యపుస్తకాలలో ప్రజాస్వామ్యం, సెక్యులర్ పదాలను, డార్విన్ సిద్ధాంతాన్ని తొలగించి దాని స్థానంలో బ్రిటిష్ ముస్కర్లకు తోత్తగా వ్యవహరించిన ఆర్ఎస్ఎస్, హెడ్వార్గ్, వీరసావర్కర్ మొదలగు వారి జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. దేశ చరిత్రను, తెలంగాణ సాయుధ పోరాట వాస్తవాలను వక్రీకరించ డంలో బిజెపి ముందుందన్నారు. విభిన్న జాతులు కలిగిన వారు భారతదేశంలో ఉన్నారని, భిన్నత్వంలో ఏకత్వంగా ఉన్న దేశంలో ఒక కులాన్ని ఒక మతాన్ని ప్రోత్సహించే బిజెపి భారతదేశ చరిత్రను వక్రీకరిస్తున్నదని, తక్షణమే రాష్ట్రంలో జాతీయ నూతన విద్యా విధాన అమలు అలోచన ఉపసహరించుకోవాలని లేనియె డల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులను ఏకంచేసి ఉద్యమిస్తామని ఈసందర్భంగా హేమంత్ హెచ్చరించారు. ఈవినతిపత్ర కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర నాయకులు సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారునితో ఆనాటి జ్ఞాపకాలు

**వేములవాడ (రూరల్), నేటిధాత్రి :**
తెలంగాణ రాష్ట్ర సాధనే తన అడుగులు వేసిందు ఉవ్వెత్తిన ఎగిసిన ఉద్యమ సమయంలో తాను ముందుండి ధర్నాలకి రాస్తారోకాలకి వంటావార్పులకి ముందు అడుగు వేసిన వ్యక్తి ఎక్కడ తెలంగాణ ప్రకటన 2009లో తెలంగాణ రాష్ట్ర సాధన కాదేమో అని తెలంగాణ రావాలని తెలంగాణ వస్తే మన బతుకులు మారతాయి పేద కుటుంబాలు బాగుపడతాయి అని తనకు తాను తెలంగాణ కోసం తన గొంతు కోసుకున్న వ్యక్తి రక్తం దారులై పారుతున్న జై తెలంగాణ అంటూ నినాదాలు చేసిన వ్యక్తి అతన్ని గమనించిన దగ్గర్లో ఉన్న వ్యక్తులు సమయస్ఫూర్తితో అతని హాస్పిటల్లోకి తీసుకెళ్లడంతో ప్రాణాపాయ స్థితి నుండి బయటపడ్డ వ్యక్తి అతనే వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామానికి చెందిన తలారి రవి కరీంనగర్ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కార్యాలయంలో జిల్లా చైర్మన్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి ఆనాడు తెలంగాణ కోసం ఆత్మహత్యయత్నానికి పాల్పడినటువంటి సంఘటనలను గుర్తు చేశారు ఆరోజు ప్రధాన పత్రికల్లో తెలంగాణ కోసం ఆత్మహత్య ప్రయత్నం చేసుకున్నటువంటి సంఘటనలు పత్రిక ప్రకటనలు వాటి ఆధారాలను గుర్తు చేసుకుంటూ తెలంగాణ ఉద్యమకారులకు సరైనటువంటి గౌరవం రావాలని ఈ ప్రభుత్వంలో తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు ఇవ్వాలని ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని వారు పేర్కొనడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా చైర్మన్ కనకం కుమార్ స్వామి మాట్లాడుతూ తప్పకుండా ఈ ప్రజా ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చినటువంటి హామీలను అమలు పరుస్తుందని అటువంటి నమ్మకం ఉందని త్వరలోనే తెలంగాణ ఉద్యమకారులకు మంచి రోజులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు కుడుది శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రెండవ విడత యునాని వైద్య శిబిరానికి విశేష స్పందన

## వాసవి క్లబ్ ద్వారా సేవలు విస్తృతపరచాలి ఎస్సై రాజమౌళి, ప్రభుత్వ వైద్యులు మనీష్ రెడ్డి

**గుండాల (భద్రాద్రికొత్తగూడెం జిల్లా), నేటిధాత్రి :** గుండాల వాసవి క్లబ్ తన సేవను విశిష్టపరిచి మారుమూల ప్రాంత ప్రజలకు చేదోడు వాదోడుగా ఉండాలని గుండాల ఎస్సై రాజమౌళి, ప్రభుత్వ వైద్యులు మనీష్ రెడ్డి సోమవారం గుండాల మండల కేంద్రంలోని మానాల వెంకటేశ్వర్లు నివాస ప్రాంగణంలో వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్, ఆర్యవైశ్య సంఘం గుండాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన యునాని వైద్య శిబిరానికి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగిస్తూ మారుమూల ప్రాంతాల్లో వాసవి క్లబ్ సేవలు విస్తృతపరిచి ప్రజలకు అండగా నిలవాలని కోరారు. గుండాల వాసవి క్లబ్ ప్రజలకు అనేక సేవలందిస్తుందని కొనియాడారు. వాసవి క్లబ్ గ్రీన్ఫీల్డ్ అధ్యక్షులు మానాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వాసవి క్లబ్ ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహించామని మారుమూల ప్రాంతంలోని ప్రజలు గత మూడు నాలుగు నెలల నుండి కాళ్ల నొప్పులు ఒంటినొప్పులతో ఇబ్బందులు పడుతున్న సంఘటన చూసి చలించి రెండవ విడతగా యునాని మందులు ఎనిమిది వందల మందికి అందించామని ఇప్పటికే వాసవి క్లబ్ ద్వారా 20 కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు సేవ చేసామన్నారు. ఈ కార్యక్రమంలో యునాని వైద్య శిబిరం దాతలు మానాల వెంకటేశ్వర్లు, మానాల నారాయణమూర్తి,మానాల శ్రవణ్, మానాల సతీష్, మానాల ప్రణీత్ సుమారు 50 వేల విలువచేసే యునాని మందులు అందించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్ ఆర్యవైశ్య సంఘ సభ్యులు ఐతా శ్రీశైలం, నాగ మల్లయ్య, పూజిత్, పాలడుగు భరత్, తవిడిశెట్టి రాంబాబు, తాటికొండ వీరన్న, కిరణ్,మానాల ఉపేందర్, తవిడిశెట్టి నాగరాజు, తాటిపల్లి సత్యనారాయణ,పాపా చారి, రంజిత్,రామకృష్ణ,దడిగల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# సీసీఐ నిర్ణయించిన ధరకు పత్తి కొనుగోలు చేయాలి

## సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్.

**చిట్యాల, నేటిధాత్రి :**
చిట్యాల మండలంలోని గ్రీన్ మార్కెట్లో రైతులుపండించినటువంటి పత్తిని సిసిఐ... ద్వారా కొనుగోలు చేయాలి కనీస మద్దతు ధర 7521 రూపాయ లకు కొనుగోలు చేయాలి. 18 శాతం తేమ ఉన్న పత్తికి మద్దతు ధర కల్పించాలి అని డిమాండ్ చేస్తా ఉన్నాం కానీ.రైతు లు ఆరు కాలం కష్టపడి పండించిన పత్తికి ఎనిమిది శాతం తేమ ఉంటేనే మద్దతు ధర కల్పిస్తామని ప్రైవేట్ జిన్నింగ్ మిల్ యజమాని అంటున్నారు కనీస మద్దతు ధర పెట్టకుండా 5000 రూపాయలకు7000 రూపాయలకు కొనుగోలు చేస్తున్నారు.. రైతులు పండించిన పంట దిగుబడి రాక పత్తికి తెగుళ్లు ఎక్కువ రావడం వల్ల అధిక వర్షాల వల్ల పంట దిగుమతి తగ్గింది పెట్టిన పెట్టుబడి కూడా రాలేని పరిస్థితి ఒక పక్క పత్తి గింజల ధరలు ఎరువుల ధరలు పిచికారి చేసే మందుల ధరలు పెంచినారు రైతులు అప్పుల పాలవుతున్నారు తప్ప మిగిలింది ఏమీ లేదు చిల్లర కాంటా లు రద్దుచేసి వ్యవసాయ మార్కెట్ లోని వ్యాపారులు కొనుగోలు చేసే విధంగా మద్దతు ధర కల్పించే విధంగా మధ్య దళారి వ్యవస్థను రద్దుచేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని అన్నారు గత సంవత్సరం చిట్యాల మండలంలోని శాంతినగర్ దగ్గర ఉన్నటువంటి జిన్నింగ్ మిల్లులో సీసీఐ ద్వారా కొనుగోలు చేసినారు కానీ రైతులకు అన్యాయం చేస్తున్నారు అని అన్నారు, ఈకార్యక్రమంలో సీపీఐ ఎం ఎల్ నాయకులు పాల్గొన్నారు.

# అమ్మ అనాధ వృద్ధాశ్రమంలో మరణించిన యాదమ్మ అంత్యక్రియలు

**తంగళ్ళపల్లి, నేటిధాత్రి :**
తంగళ్ళపల్లి మండలం ఓబులాపూర్ గ్రామంలో అమ్మ అనాధ వృద్ధాశ్రమంలో అనాధ అయిన సంగే వారు యాదమ్మ ఆరోగ్యం బాలేక పరిస్థితి విషమించడంతో చనిపోయిందని ఇట్టి సమాచారాన్ని జిల్లా సంక్షేమ అధికారికి స్థానిక ఎస్సై గ్రామ కార్యదర్శి తెలియజేశామని అలాగే యాదమ్మ బంధువులను రప్పించుకొని అమ్మ అనాధ వృద్ధాశ్రమం ట్రస్ట్ తరపున యాదమ్మ అంత్యక్రియలు నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకులు గడ్డం తిరుమల శ్రీనివాస్ పురుషోత్తం కనకమ్మ కృష్ణవంశీ దిలీప్ కుమార్ గణేష్ సారథి కళాకారుడు గ్రామపంచాయతీ సిబ్బంది ఈ శంకరయ్య బి సుమన్ తస్సలు తిరుమల ట్రస్ట్ అమ్మ అనాధ వృద్ధాశ్రమం వారు పాల్గొన్నారు

# బ్రహ్మోత్సవాల్లో లడ్డు తయారీలో అన్యమతస్తుల ప్రమేయం లేదు

## సిరిసిల్ల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్లు

**సిరిసిల్ల, (నేటిధాత్రి):**
సిరిసిల్లలో జరిగిన బ్రహ్మోత్సవాల్లో లడ్డు తయారీలో అన్యమతస్తులు ప్రమేయం లేదని, హిందువుల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని దగ్గరుండి లడ్డులను తయారు చేయించామని సిరిసిల్ల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్లు ఉప్పల విట్టల్ రెడ్డి, తీగల శేఖర్ గౌడ్, చేపూరి నాగరాజు తెలిపారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్బులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా తాము దేవస్థానం చైర్మన్గా పనిచేస్తూ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా లడ్డు టెండర్ హిందువు అయినా పులి మల్లేశంకు అప్పగించినట్లు తెలిపారు. లడ్డు మరియు పులిహోర తయారీ కూడా దేవస్థాన ఆవరణలోనే జరిగిందని ఇందులో అన్యమతస్తుల ప్రమేయం ఏమీ లేదని తెలిపారు. లడ్డు పులిహోర అమ్మకాలప్పుడు స్కానర్ వాడకంలో ముస్లిం వచ్చిందని భక్తుల నుండి ఫిర్యాదు రాగానే వెంటనే స్కాన్ అండ్ తొలగించామని తెలిపారు. ఎక్కడ కూడా హిందువుల మనోభావాలు దెబ్బ తీయలేదని, తామంతా సనాతన ధర్మాన్ని పాటించే వాళ్లమేనని వారు స్పష్టం చేశారు. రాజకీయ లబ్ధి కోసం కొందరు కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.

# ఎమ్మెల్సీ ఓటర్ దరఖాస్తుల కోరకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు

**కరీంనగర్, నేటిధాత్రి:**
ఎమ్మెల్సీ ఓటర్ నమోదుకై దరఖాస్తుదారులు కట్ ఆఫ్ తేది 01నవంబర్2021 వరకు డిగ్రీ పూర్తిచేసి ఉండాలని, అర్జీదారులు ఫారం-18 (పట్టభద్రులు)తో పాటుగా అర్జీదారు చదివిన ఏదైన డిగ్రీ

# మార్స్‌పై జీవం ఉండొచ్చు.

## శాస్త్రవేత్తల పరిశోధనలు షాకింగ్ విషయాలు..!

ఈ విశ్వంలో మనం ఒంటరి కాదని.. ఎక్కడో ఒక చోట జీవిరాశి ఉండే ఉంటుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఈ క్రమంలో సౌర మండలంలో ఉన్న గ్రహాలతో పాటు సుదూర విశ్వంలో జీవరాశి కోసం అన్వేషిస్తున్నారు. మన భూమికి దగ్గరలో ఉన్న గ్రహాల్లో అంగారక గ్రహం ఒకటి. ఈ గ్రహంపై శాస్త్రవేత్తలను ఆకర్షిస్తున్నది. ఈ గ్రహంపై జీవం ఉంటుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థతో పాటు పలు దేశాలకు చెందిన అంతరిక్ష పరిశోధనా సంస్థలు అనేక ఉపగ్రహాలను పంపాయి. అంగారక గ్రహంలోని మంచు భాగాల్లో గ్రహాంతర జీవులు ఉండే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. మంచు పలకల కింద జీవం ఉండాల్సిందేనని పేర్కొంటున్నారు. అక్కడ పొడి మంచు కింద కిరణజన్య సంయోగక్రియ వంటి ప్రక్రియ జరుగుతూ ఉండాలని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. తాజాగా మరో కొత్త అధ్యయనం వెలుగులోకి వచ్చింది. కిరణజన్య సంయోగక్రియ ప్రక్రియలో, మొక్కలు, ఆల్గే, సైనోబాక్టీరియా రసాయన శక్తిని ఉత్పత్తి చేస్తాయని అధ్యయనం పేర్కొంటుంది. అయితే, నీరు, సూర్యరశ్మి దీనికి అవసరమవుతాయి. భూమి వాతావరణంలోని ఆక్సిజన్‌లో ఎక్కువ భాగం ఇక్కడి నుంచే ఉత్పత్తి అవుతుంది. ఒక కొత్త అధ్యయనం ప్రకారం, అంగారకుడిపై ధ్రువాల దగ్గర మందపాటి మంచుపొర ఉన్నది. దా కింద జీవం ఉండవచ్చని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. సూర్యుడి రేడియేషన్ నుంచి తప్పించుకోవడానికి కిరణజన్య సంయోగక్రియ.. లేదంటే ఇదే విధమైన ప్రక్రియ ద్వారా మంచు పలకల కింద జీవం వృద్ధి చెందిందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. దీన్నే రేడియేటివ్ హాబిటబుల్ జోన్స్ అంటారు. కిరణజన్య సంయోగక్రియకు సరైన మొత్తంలో కాంతి అవసరం. మార్స్‌పై ఇదే జీవం ఉందని చెప్పడం లేదని పేర్కొంటున్నారు. నాసా మార్స్ ఆర్బిటర్, రోవర్, ఎక్స్పోమార్స్ తదితర అంతరిక్ష నౌకలు తీసుకువచ్చిన డేటాను శాస్త్రవేత్తలు విశ్లేషించారు. అయితే, అంగారక గ్రహంపైకి వెళ్లి మంచు కింద పరిశోధిస్తేనే వాస్తవం తెలియనున్నది. నాసా జెట్ ప్రొపల్షన్ లాబొరేటరీ పరిశోధకుడు ఆదిత్య ఖుల్లార్ మాట్లాడుతూ.. అంగారక గ్రహంపై జీవం కనుగొన్నట్లు తాము చెప్పడం లేదని.. అయితే మార్స్ దుమ్ముతో కూడిన పొడి మంచు పలకల కింద జీవం ఉండే అవకాశం ఉందని మాత్రం నమ్ముతున్నామన్నారు. ఇది భవిష్యత్తులో అధ్యయనం చేయవచ్చన్నారు. భూమి, మార్స్ నియోవసయోగ్యమైన జోన్‌లోకి వస్తాయన్నారు. రెండూ సూర్యుడికి చాలాదూరంలో ఉన్నాయని.. ఇక్కడ జీవం అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉందన్నారు. దీనికి భూమే నిదర్శనమన్నారు. ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉంటుందని.. భూమిపై ఉన్నట్లుగా నీరు కూడా ఉంటుందన్నారు. మార్స్ పొడిగా ఉంటుంది.. దానిలో చాలాభాగం వరకు ఎరుపురంగులో పొడిగా ఉంటుందన్నారు. అంగారక గ్రహాన్ని సందర్శించిన చాలా అంతరిక్ష నౌకలు ఎండిపోయిన నదీ పరీవాహక ప్రాంతాలు, సరస్సులు, నదుల శాఖలను రికార్డు చేశాయి. అక్షల సంవత్సరాల కింద ఎర్ర గ్రహంపై నీరు ఉండే అవకాశం ఉంది. మార్స్ రికనైసెన్స్ ఆర్బిటర్ కూడా దీన్ని ధ్రువీకరించింది. మార్స్ మీద అతినీలలోహిత వికిరణం చాలా ఎక్కువగా ఉంటుంది. ఇది జీవానికి ప్రమాదకరంగా మారుతుంది. భూమి తరహాలో మార్స్ మీద ఓజోన్ తరహాలో రక్షణ కవచం లేదని ఆదిత్య ఖుల్లార్ చెప్పారు. దాంతో అక్కడ 30శాతం ఎక్కువ రేడియేషన్ ఉంటుంది. డేటా విశ్లేషణలో అంగారక గ్రహంపై 2 నుంచి 15 అంగుళాల మంచు పలకలు ఉన్నాయని తేలింది. అదంతా కలుషితమైందని.. అందులో 0.1శాతం దుమ్ము కూడా ఉన్నట్లు గుర్తించారు. కాలుష్యంతో కొన్ని చోట్ల మంచు పొర మందం 7 నుంచి 10 అడుగుల వరకు ఉంటుంది. ఈ క్రమంలో పరిస్థితిలో దాని కింద జీవం అభివృద్ధి చెందే అవకాశం పెరుగుతుందని.. ఎందుకంటే సూర్య కిరణాల ప్రభావం తగ్గుతుందని వివరించారు.

# భారత రాజ్యాంగ నిర్మాణంలో సెక్యులరిజం కూడా భాగమే

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**

భారత రాజ్యాంగం మౌళిక రూపకల్పనలో.. లౌకికవాదం అనే భావన కూడా ఉన్నట్లు సుప్రీంకోర్టు తెలిపింది. లౌకికవాదం, సామ్యవాదం పదాలను రాజ్యాంగ పీఠికలో చేర్చడాన్ని సవాల్ చేస్తూ రాజ్యసభ ఎంపీ సుబ్రమణియం స్వామి అత్యున్నత న్యాయ స్థానాన్ని ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో జస్టిస్ సంజీవ్ ఖన్నా, సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం ఇవాళ ఆ కేసును విచారించింది. భారత రాజ్యాంగంలో సెక్యులరిజం అనేది భాగమైందే అని సుప్రీంకోర్టు తెలిపింది. రాజ్యాంగ పీఠికలో ఉన్న సోషలిస్టు, సెక్యులర్ పదాలను పాశ్చాత్య దేశాల కోణంలో చూడాల్సిన అవసరం లేదని ధర్మాసనం పేర్కొన్నది. 42వ సవరణ ద్వారా ఆ రెండు పదాలను రాజ్యాంగంలో చేర్చారు. అయితే భారతీయ కోణంలో ఆ పదాలకు అర్థాలు భిన్నంగా ఉన్నట్లు ధర్మాసనం తెలిపింది. సామ్యవాదం అంటే అందరికీ అవకాశం ఇవ్వడమే అని, సమానత్వం అన్న భావన ఉంటుందని, దీన్ని పాశ్చాత్య కాన్సెప్ట్‌గా భావించవద్దు అని, భిన్నమైన అర్థాలు ఉంటాయని, అలాగే సెక్యులరిజం అన్న పదం కూడా భిన్నమైందని కోర్టు పేర్కొన్నది. ఈ కేసును మళ్లీ నవంబర్‌లో విచారించనున్నట్లు సుప్రీం ధర్మాసనం తెలిపింది.



# ఈవీఎంలను హ్యాక్ చేయొచ్చు.. బ్యాలెట్ పేపరే బెటర్: ఎలాన్ మస్క్

**వాషింగ్టన్, నేటిధాత్రి:** అమెరికా అధ్యక్ష ఎన్నికల వేళ టెస్లా అధినేత, ఎలాన్ మస్క్ 'ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల'(ఈవీఎం)పై మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈవీఎంలు ఎన్నికలను 'రిగ్గింగ్' (ఫలితాన్ని ప్రభావితం) చేస్తున్నాయని, కృత్రిమ మేధ పరిజ్ఞానంతో ఈవీఎంలను హ్యాక్ చేయవచ్చునని అన్నారు. బ్యాలెట్ పేపర్‌తో నిర్వహించటాన్ని, చేత్తో ఓట్ల లెక్కింపు ఎన్నికలను ఎలాన్ మస్క్ సమర్థించారు. పెన్సిల్వేనియాలో ఓ ప్రచార సభలో మస్క్ ప్రసంగిస్తూ, 'నేను ఓ టెక్నాలజిస్ట్‌ను. కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌ను చాలా సులభంగా హ్యాక్ చేయవచ్చు' అని అన్నారు. ఎన్నికల్లో 'డొమినియన్' కంపెనీ ఈవీఎంల వాడకాన్ని మస్క్ వ్యతిరేకించారు. దేశమంతా బ్యాలెట్ పేపర్‌తో ఎన్నికల్ని నిర్వహించాలని అన్నారు.

### ఇంకా చదవల్సిన వార్తలు

### మహా' బరిలో జరాంగే అభ్యర్థులు

జాల్నా, అక్టోబర్ 20: మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో మరాఠాల ప్రాబల్యం ఉన్న చోట అభ్యర్థులను బరిలోకి దింపుతానని మరాఠా రిజర్వేషన్ల ఉద్యమ నేత మనోజ్ జరాంగే ఆదివారం ప్రకటించారు. ఒక సమావేశంలో ఆయన మాట్లాడుతూ మరాఠా వర్గం గెలిచే అవకాశం ఉన్నచోట మాత్రమే మరాఠా అభ్యర్థులను పోటీలో నిలుపుతానన్నారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వ్‌డ్ స్థానా ల్లో మరాఠా రిజర్వేషన్లను సమర్థించే అభ్యర్థులను తన బృందం బలపరుస్తుందన్నారు. మరాఠా సామాజిక వర్గం గెలిచే అవకాశం లేనిచోట మరాఠా రిజర్వేషన్లకు మద్దతిచ్చే అభ్యర్థులకు వారి పార్టీ, కులం, మతం గురించి పట్టించుకోకుండా మద్దతు ఇస్తామన్నారు. బలమైన అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయాలని, వారి అభ్యర్థిత్వంపై ఈ నెల 29న అంతిమ నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. మరాఠా రిజర్వేషన్ ఉద్యమాన్ని డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ అణగదొక్కారని జరాంగే ఆరోపించారు.

# మెక్‌డొనాల్డ్స్‌లో ఫ్రెంచ్ ఫ్రైస్ తయారు చేసిన ట్రంప్

**డేస్క్, నేటిధాత్రి:** అధ్యక్ష ఎన్నికలతో అగ్రరాజ్యం అమెరికాలో రాజకీయాలు వేడెక్కాయి. డెమోక్రాట్స్, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ కొనసాగుతోంది. గెలుపే లక్ష్యంగా ఇద్దరు అభ్యర్థులూ వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తున్నారు. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఒకరిపై ఒకరు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించుకుంటున్నారు. రిపబ్లికన్?పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్? ట్రంప్ తాజాగా ఓ రెస్టారెంట్‌లో పనిచేశారు. పెన్సిల్వేనియాలోని మెక్?డొనాల్డ్? స్టోర్‌లో ఆదివారం కొద్దిసేపు పని చేశారు. అక్కడ ఫ్రెంచ్ ఫ్రైస్ తయారు చేశారు. ఇందుకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. నవంబర్ 5న జరగనున్న అధ్యక్ష ఎన్నికల కోసం ఇరు అభ్యర్థులూ విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఈ ప్రచారంలో భాగంగా యుక్తవయసులో ఉన్నప్పుడు తాను ఓ మెక్‌డొనాల్డ్స్‌లో పని చేశానని డెమోక్రాటిక్?పార్టీ అభ్యర్థి, ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ తెలిపారు. ఈ నేపథ్యంలోనే ట్రంప్.. ఓ మెక్‌డొనాల్డ్స్ స్టోర్‌లో పనిచేసి ఈ విధంగా కౌంటర్? ఇచ్చారు.

# ఉత్తర గాజాపై ఇజ్రాయెల్ బాంబుల వర్షం 87 మంది మృతి



- 87 మంది మృతి.. పాలస్తీనా అధికారుల వెల్లడి
- ఇరాన్‌పై దాడికి ఇజ్రాయెల్ సన్నాహాలు!
- దాడికి సంబంధించిన రహస్య పత్రాలు లీక్

**న్యూయార్క్, నేటిధాత్రి:** ఉత్తరగాజాపై ఇజ్రాయెల్ విరుచుకుపడింది. శనివారం రాత్రి నుంచి ఆదివారం వరకు కొనసాగించిన దాడుల్లో పలు గృహాలు ధ్వంసమయ్యాయని, 87 మంది ప్రజలు మరణించడమో, గల్లంతు కావడమో జరిగిందని పాలస్తీనా ఆరోగ్య శాఖ తెలిపింది. బీట్‌లాహియాలో ఇజ్రాయెల్ పదాతి దళాలు జరిపిన దాడుల్లో 40 మంది పౌరులు గాయపడ్డారని వెల్లడించింది. ఉత్తర గాజాలో శనివారం రాత్రి నుంచి ఇంటర్నెట్ కట్ అయినట్టు అధికారులు తెలిపారు. అయితే దీనిపై ఇజ్రాయెల్ మిలటరీ ఎలాంటి వివరాలు తెలుపలేదు. తమ పదాతి, వాయు దళాలు గాజాలో దాడులు కొనసాగిస్తున్నట్టు మాత్రం పేర్కొంది.

### ఇరాన్‌పై దాడికి ప్లాన్

గత నెలలో ఇరాన్ తమపై చేసిన దాడికి ప్రతీకారం తీర్చుకుంటామని ఇజ్రాయెల్ ప్రకటించింది. ఆ మేరకు ఇజ్రాయెల్ సన్నాహాలు కూడా చేస్తున్నది. అయితే ఇరాన్‌పై దాడికి ఇజ్రాయెల్ చేస్తున్న సైనిక సన్నాహాలను బహిర్గతం చేస్తూ రెండు అత్యంత రహస్యమైన యూఎస్ ఇంటెలిజెన్స్ పత్రాలు లీకయ్యాయని న్యూయార్క్ టైమ్స్ వెల్లడించింది. నేషనల్ జియో స్పేషియల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ (ఎన్‌జీఏ) నుంచి వచ్చిన పత్రాలు, అమెరికన్ గూఢచారి ఉపగ్రహాలు సేకరించిన చిత్రాలు, ఇజ్రాయెల్ సైనిక సన్నాహాలు, కార్యాచరణ తదితర అంశాలు గల ఆ రహస్య పత్రాల గురించి ఇరాన్ అనుకూల టెలిగ్రామ్ గ్రూప్‌లో పోస్ట్ చేశారు. అక్టోబర్ 1న ఇజ్రాయెల్‌పై ఇరాన్ జరిపిన దాడికి ప్రతీకారం తీర్చుకోవడానికే చేస్తున్న సన్నాహాల గురించి అమెరికాతో ఇజ్రాయెల్ పంచుకోగా, అవి అమెరికా నుంచి లీకైనట్టు భావిస్తున్నారు. కాగా తమ రహస్య పత్రాలు లీక్ కావడం పట్ల అమెరికా అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. అయితే ఈ పత్రాలు ఎలా లీకయ్యాయి? అని అమెరికా ఇంటెలిజెన్స్ ఆరా తీస్తున్నది. ప్రభుత్వంలోని కింది స్థాయి ఉద్యోగి ద్వారా ఇది జరిగి ఉంటుందని అనుమాన పడుతున్నది.

### హెజ్బొల్లా కమాండ్ సెంటర్‌పై దాడి

లెబనాన్ రాజధాని బీరుట్‌లో హెజ్బొల్లా కమాండ్ సెంటర్‌తో పాటు అండర్‌గ్రౌండ్‌లో ఆయుధాలు దాచిన స్థావరంపై ఆదివారం దాడులు చేసినట్టు ఇజ్రాయెల్ మిలిటరీ తెలిపింది. అలాగే దక్షిణ లెబనాన్‌లో జరిపిన లక్షిత దాడుల్లో ముగ్గురు హెజ్బొల్లా కమాండర్లు మృతి చెందినట్టు తెలిపింది.

### 100 రాకెట్లతో విరుచుకుపడ్డ హెజ్బొల్లా

లెబనాన్ సుమారు 100 రాకెట్లతో ఇజ్రాయెల్‌పై విరుచుకుపడింది. ఇరాన్ మద్దతున్న హెజ్బొల్లా ఆదివారం ఉదయమే 70 రాకెట్లు ప్రయోగించింది. కొద్ది గంటల తర్వాత మరో 30 రాకెట్లు ఇజ్రాయెల్ వైపు దూసుకుపోయాయి. వీటిలో చాలా వాటిని ఇజ్రాయెల్ వైమానిక దళం అడ్డుకుంది. కాగా, ఈ రాకెట్ల కారణంగా ఇజ్రాయెల్‌లోని కొన్ని ప్రాంతాల్లో మంటలు చెలరేగినట్టు వార్తలొచ్చాయి.

### సిన్వర్ భార్య చేతిలో రూ.26 లక్షల హ్యాండ్ బ్యాగ్

ఇటీవల తాము జరిపిన దాడుల్లో హమాస్ నేత యాహ్యా సిన్వర్‌ను హతమార్చినట్టు ప్రకటించిన ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్) తాజాగా అతనికి సంబంధించిన ఒక వీడియోను విడుదల చేసింది. గత ఏడాది అక్టోబర్ 7 దాడులకు ముందు, ముందు జాగ్రత్తగా సిన్వర్ తన గృహం కింద ఉన్న సొరంగం లోంచి కుటుంబ సభ్యులతో సహా సురక్షిత ప్రాంతానికి వెళ్తున్న ఈ వీడియోను ఉద్దేశించి 'ఒక పక్క ఇజ్రాయెల్ మహిళలు, పిల్లలు, వృద్ధులను చంపమని ఉగ్రవాదులను పంపి, సిన్వర్ తాను, తన కుటుంబ సభ్యులు మాత్రమే క్షేమంగా ఉండాలనుకుంటున్నారు' అని పేర్కొంది. ఈ సందర్భంగా సిన్వర్ భార్య చేతిలోని హ్యాండ్ బ్యాగ్ ఖరీదు 36 వేల డాలర్లు (సుమారు రూ.26 లక్షలు) అని తెలిపింది. తమ సభ్యులను యుద్ధంలోకి పంపి వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్న సిన్వర్, ఆయన కుటుంబం మాత్రం పూర్తి విలాసవంతమైన జీవితాన్ని గడిపారని విమర్శించింది.

# నో ఫ్లై లిస్టులో బాంబు బెదిరింపు నిందితులు

**న్యూఢిల్లీ, నేటిదాత్రి:**

భారతీయ విమానాలకు ఇటీవల బాంబు బెదిరింపులు వస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర సర్కారు కీలక నిర్ణయం తీసుకున్నది. బాంబు బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు పౌరవిమానయాన శాఖ మంత్రి కే రామ్మోహన్ నాయుడు తెలిపారు. నిందితులను నో ఫ్లై లిస్టులో చేర్చనున్నట్లు ఆయన వెల్లడించారు. గడిచిన వారం రోజుల్లో భారతీయ విమానాలకు సుమారు వందకుపైగా బాంబు బెదిరంపు కాల్స్ వచ్చాయి. ఢిల్లీలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. పౌరవిమానయాన భద్రతకు చెందిన రూల్స్‌లో సవరణలు తీసుకురానున్నట్లు ఆయన తెలిపారు. సివిల్ ఏవియేషన్ యాక్టు 1982 చట్టాన్ని కూడా మార్పు చేయనున్నట్లు చెప్పారు. విమానాలకు వస్తున్న బాంబు బెదిరింపుల విషయంలో కేంద్ర హోంశాఖతో బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూర్టీ(బీసీఏఎస్) నిరంతరం టచ్‌లో ఉన్నట్లు ఆయన చెప్పారు.




# అదిరిపోయిన ప్రభాస్ 'రాజా సాబ్' కొత్త పోస్టర్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న తాజా చిత్రాలలో ఒకటి రాజా సాబ్. భలే భలే మొగాడివోయ్ ఫేమ్ మారుతి దర్శకత్వంలో ఈ సినిమా వస్తుండగా.. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ సాలిడ్ అప్‌డేట్ ఇచ్చారు. అక్టోబర్ 23న రెబల్ స్టార్ ప్రభాస్ బర్త్‌డే కానుకగా రాజా సాబ్ నుంచి క్రేజీ అప్‌డేట్ ఉండబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా మూవీ నుంచి ప్రభాస్ కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ పోస్టర్‌లో ప్రభాస్ గళ్ళ కోటు, నల్ల ప్యాంటు.. లోపల టీ షర్ట్‌తో అదిరిపోయాడు. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటో వైరల్‌గా మారింది. ఈ సినిమాలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. రిద్ధి కుమార్, సంజయ్ దత్ కీలక పాత్రల్లో మెరవనున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్?పై టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

# సల్మాన్‌ఖాన్‌కి బెదిరింపులు పెరిగిన భద్రత

గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ వరుస బెదిరింపుల నేపథ్యంలో సల్మాన్‌ఖాన్‌కి ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసింది. కృష్ణజింకలను వేటాడిన కేసు నేపథ్యంలో సల్మాన్‌ఖాన్‌కు లారెన్స్ బిష్ణోయ్ ముఠా నుంచి పలుమార్లు బెదిరింపులు ఎదురయ్యాయి. రీసెంట్‌గా సల్మాన్ స్నేహితుడు, ఎన్సీపీ నేత బాబా సిద్ధిఖీ దారుణహత్యకు గురయ్యారు. దీంతో మళ్లీ లారెన్స్ బిష్ణోయ్ పేరు తెరమీదకు వచ్చింది. దీనికి తగ్గట్టు సల్మాన్‌కు బెదిరింపులు కూడా తీవ్రమవ్వడంతో ఆయనకి భద్రత పెంచినట్టు తెలుస్తున్నది. అయితే.. సల్మాన్ సూపర్‌స్టార్ కావడంతో, ఇప్పటికే ఒప్పుకున్న కమిట్‌మెంట్స్ కారణంగా ఆయన ఇంట్లో నుంచి బయటకు రాకుండా ఉండలేని పరిస్థితి. అందులో భాగంగానే ఆయన బిగ్‌బాస్ షూట్‌లో పాల్గొన్నారు. శనివారం ప్రసారమైన ఈ ఎపిసోడ్‌లో ముందున్నంత యాక్టీవ్‌గా సల్మాన్ కనిపించలేదు. ఆయన ఫేస్‌లో ఆందోళన ప్రస్ఫుటంగా కనిపిస్తున్నదని పలువురు అభిప్రాయపడుతున్నారు. దీనికి తగ్గట్టే కంటెస్టెంట్స్ తప్పొప్పుల గురించి మాట్లాడుతూ సర్కాస్టిగ్గా స్పందించారు సల్మాన్. 'హౌస్‌లో ఉన్న సభ్యుల భావాలను హెూస్ట్‌గా నేను పట్టించుకోకూడదు. నిజానికి నేనిక్కడకు రాకూడదనుకున్నా. రావాలని అనిపించలేదు కూడా. మీతోనే కాదు, ఎవరితో కలవకూడదనుకున్నా. కానీ నా వృత్తి అందుకు అంగీకరించదు. అందుకే రాక తప్పలేదు. వృత్తి పట్ల ఉన్న నిబద్ధత వల్లే ఇక్కడికొచ్చా.' అన్నారు సల్మాన్. అందుతున్న సమాచారం ప్రకారం 60మంది భద్రతా సిబ్బంది ప్రస్తుతం సల్మాన్‌ఖాన్‌ని పర్యవేక్షిస్తున్నారు. షూటింగ్ స్పాట్‌లో ఉన్నవాళ్లను బయటకు, బయట వాళ్లను షూటింగ్ స్పాట్‌లోకి అనుమతించడం లేదని సమాచారం.

# వింటేజ్ గ్యాంగ్‌స్టర్

వరుణ్‌తేజ్ 'మట్కా' చిత్రం నవంబర్ 14న విడుదల కానున్న నేపథ్యంలో ఈ సినిమాకు చెందిన ప్రచారాన్ని వేగవంతం చేశారు నిర్మాతలు డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని కరుణకుమార్ తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమాలోని వరుణ్‌తేజ్ వింటేజ్ బ్రాండ్ లుక్‌ని మేకర్స్ విడుదల చేశారు. బ్లాక్ అండ్ బ్లాక్ సూట్‌లో సీరియస్‌గా చూస్తున్న వరుణ్‌తేజ్‌ని ఈ లుక్‌లో చూడొచ్చు. ఇందులో ఆయన గ్యాంగ్‌స్టర్‌గా నటిస్తున్నారని సమాచారం. మీనాక్షి చౌదరి, నోరా ఫతేహీ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రంలో నవీన్‌చంద్ర, అజయ్‌ఘోష్, కన్నడ కిశోర్, రవీంద్రవిజయ్, పి.రవిశంకర్ ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: ఎ.కిశోర్‌కుమార్, సంగీతం: జి.వి.ప్రకాశ్‌కుమార్.

# అది పచ్చి అబద్ధం..

## ఆ సినిమాలో మేం విలన్లుగా చేయట్లే

ప్రభాస్, సందీప్‌రెడ్డి వంగా కాంబినేషన్‌లో రూపొందనున్న భారీ పాన్ ఇండియా సినిమా 'స్పిరిట్'. ఈ ప్రెస్టేజియస్ ప్రాజెక్ట్‌లో బాలీవుడ్ క్రేజీ కపుల్ కరీనాకపూర్, సైఫ్ అలీఖాన్‌లు విలన్లుగా నటిస్తున్నారంటూ ఓ వార్త గత కొన్ని రోజులుగా మీడియా సర్కిల్‌లో ఓ రేంజ్‌లో హల్‌చల్ చేస్తున్నది. దీనిపై ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో క్లారిటీ ఇచ్చేసింది కరీనా కపూర్. 'ఇప్పటివరకూ 'స్పిరిట్' సినిమాకు సంబంధించిన ఏ ఒక్కరూ మమ్మల్ని కలవలేదు. మా మధ్య చర్చలు జరిగాయి అన్నది పచ్చి అబద్ధం.' అని తేల్చి చెప్పేసింది కరీనా. ఇంకా మాట్లాడుతూ 'సౌత్ సినిమాలో నటించాలని నాకు బలంగా ఉంది. అయితే.. నాకు తగ్గ పాత్ర రావాలి. ఆ పాత్రకు కథలో మంచి ప్రాధాన్యత ఉండాలి. అలాంటి పాత్ర వస్తే తప్పకుండా నటిస్తా. అందరూ అనుకుంటున్నట్టు 'స్పిరిట్' ఆఫర్ నా దగ్గరకు వచ్చినా.. పాత్ర నచ్చితేనే చేస్తా. మాకైతే ఎలాంటి సమాచారం లేదు' అంటూ చెప్పుకొచ్చింది కరీనా.

# బరువు తగ్గేందుకు ఉపకరించే పానీయాలివే..!

ఇంటర్‌మిటెంట్ ఫాస్టింగ్‌కు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పెరుగుతున్నది. అయితే భోజన సమయాల మధ్య విరామంలో నిర్దిష్ట పానీయాలను తీసుకోవడం ద్వారా జీవక్రియల వేగం పెరిగి, ఆకలి తగ్గించడంతో పాటు హైడ్రేషన్ లెవెల్స్ సరిగ్గా మెయింటెన్ చేసేందుకు ఉపకరిస్తుంది. ఈ డ్రింక్స్‌తో బరువు తగ్గే ప్రక్రియ కూడా సులభతరమవుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

ఇంటర్‌మిటెంట్ ఫాస్టింగ్‌ను అనుసరిస్తూనే ఈ డ్రింక్స్ తీసుకోవడం ద్వారా బరువు తగ్గడంతో పాటు పలు ఆరోగ్య ప్రయోజనాలు సొంతం చేసుకోవచ్చు. జీవక్రియలు వేగం పుంజుకునేందుకు తగినంత నీరు తీసుకోవడం తప్పనిసరి. నీరు అధికంగా తీసుకోవడం ద్వారా ఎక్కువసేపు ఆకలి వేయకుండా ఉండటంతో అతిగా తినేందుకు మొగ్గుచూపరు. ఇక కెటచిన్స్, కేఫిన్ వంటి మెటబాలిజం ప్రేరేపించి, కొవ్వును కరిగించే పదార్థాలు పుష్కలంగా ఉండే గ్రీన్ టీ శరీరానికి మేలు చేస్తుంది.

మీల్స్ మధ్య గ్రీన్ టీ తీసుకోవడం ద్వారా బరువు తగ్గవచ్చు. ఇక బ్లాక్ కాఫీ షుగర్, క్రీమ్ లేకుండా తీసుకుంటే తక్కువ క్యాలరీలు, కేఫిన్ అధికంగా ఉండటం వల్ల మెటబాలిజం మెరుగై బరువు తగ్గేందుకు ఉపకరిస్తుంది. తక్షణ శక్తినిచ్చే కొబ్బరి నీళ్లు కూడా బరువు తగ్గేందుకు, మెటబాలిజం వేగం పుంజుకునేందుకు ఉపకరిస్తాయి. ఇంటర్‌మిటెంట్ ఫాస్టింగ్ అనుసరించే సమయంలో తీసుకోవాల్సిన పానీయాల విషయానికి వస్తే..

**వాటర్‌జి**
**గ్రీన్ టీ**
**బ్లాక్ కాఫీ**
**వాటర్ సైడర్ వినిగర్ వాటర్**
**హెర్బల్ టీ**
**ఎలక్ట్రోలైట్ వాటర్**
**కొబ్బరి నీరు**
**లెమన్ వాటర్**

## పిల్లల్లో మైగ్రేన్ నివారణ ఇలా

మైగ్రేన్ (పార్శ్వపునొప్పి) చిన్నపిల్లలకు ఓ సవాలు లాంటిది. పార్శ్వపునొప్పి కారణంగా బడి వేళల్లో పిల్లలు చాలా ఇబ్బందిపడతారు. తరగతిలో ఏకాగ్రత కుదరదు. మూడ్ పాడైపోతుంది. దీన్ని తట్టుకోవడం పిల్లలకు తలకుమించిన పనైపోతుంది. కొన్ని చిట్కాలను అనుసరిస్తే పిల్లలు మైగ్రేన్ బాధ, అసౌకర్యం నుంచి తప్పించుకోవచ్చు.

కారణాలు గుర్తించాలి

మైగ్రేన్ కొన్ని ప్రత్యేకమైన కారణాల వల్ల వస్తుంది. తీవ్రమైన కాంతి, పెద్ద శబ్దాలు, శరీరంలో డీహైడ్రేషన్ వంటివాటితోపాటు చాక్లెట్లు, ప్రాసెస్ చేసిన పదార్థాలతో తయారుచేసిన స్నాక్స్ లాంటివీ కారణం కావొచ్చు. వీటిని గుర్తించి తగినచర్యలు తీసుకోవాలి. తీవ్రమైన కాంతినిచ్చే బల్బులకు దూరంగా కూర్చోవడం, తక్కువ శబ్దం వచ్చేలా పరిసరాలను మార్చుకోవడంతో బడి వేళల్లో మైగ్రేన్ ముప్పును తగ్గించుకోవచ్చు.

### తగినంత హైడ్రేషన్

పిల్లలు తరగతులు, ఆటల్లో పడిపోయి సరిగ్గా నీళ్లు తాగడం మర్చిపోతారు. కాబట్టి బడికి వెళ్లేటప్పుడు నీళ్లోసీసా వెంట తీసుకెళ్లమని గుర్తుచేయాలి. రోజులో తరచుగా నీళ్లు తాగుతూ ఉండమని సూచించాలి. బడిలో కూడా నీళ్లు తాగడానికి విరామం ఇవ్వాలి. శరీరంలో తగినంత హైడ్రేషన్ ఉంటే తలనొప్పికి ఆస్కారం ఉండదు.

### విరామం తీసుకోవాలి

తలనొప్పిగా అనిపించినప్పుడు పిల్లలు కాసేపు విరామం తీసుకోవాలి. నిశ్శబ్దంగా ఉండే ప్రదేశంలో కూర్చోవాలి. నొప్పి పోయేవరకు కండ్లకు విశ్రాంతినివ్వాలి.

### ఉపశమన పద్ధతులు

మైగ్రేన్స్‌కు ఒత్తిడి కూడా ఓ కారణమే. బళ్లలో కూడా పిల్లలకు ఒత్తిడి వాతావరణం ఉంటుంది. కాబట్టి, గట్టిగా గాలి పీల్చుకోవడం, విజువలైజ్ చేసుకోవడం లాంటి వ్యాయామాలను పిల్లలు చేస్తూ ఉండాలి. దీంతో ఒత్తిడి కాస్త తగ్గిపోతుంది. తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.

### ఆరోగ్యకరమైన స్నాక్స్

తిండి సరిగ్గా తినకపోవడం, చక్కెరలు ఉన్న ఆహారం, ప్రాసెస్డ్ చిరుతిండ్లు కూడా మైగ్రేన్‌కు దారితీస్తాయి. అందుకని పిల్లలకు ఆరోగ్యకరమైన పోషకాలతో కూడిన ఆహారాన్నే పెట్టాలి. మెగ్నీషియం పుష్కలంగా ఉండే గింజలు, ఆకుకూరలు లాంటివి మైగ్రేన్‌ను నివారిస్తాయి. మంచి ఆహారాన్ని నియమిత వేళల్లో తీసుకుంటే తలనొప్పి ముప్పు తగ్గిపోతుంది.

## శనగలకు శాస్త్రీయత ఏమిటి?

హలో మేడం. మొలకెత్తిన శనగలను శ్రావణ మాసంలో వాయనంగా ఇస్తారు. వర్షాకాలం, వేడుకలు నోములు ఎక్కువగా ఉండే ఈ సమయంలో వీటిని పంచడం, తినడం వెనుక ఏమైనా శాస్త్రీయత ఉందంటారా! ఈ సమయంలో ఇలా శనగలు తినడం ఆరోగ్యాన్ని ఏ విధంగా ప్రభావితం చేస్తుంది.

### ఓ పాతకురాలు

వానకాలంలో వ్యాధులు త్వరగా వ్యాపిస్తాయి. అపరిశుభ్ర వాతావరణం వల్ల ఆహారం త్వరగా కలుషితం అవుతుంది. ముఖ్యంగా మాంసాహారంతో ఈ సమస్య ఎక్కువ. బహుశా అందుకే ఈ పూజల కాలంలో దీన్ని దూరం పెట్టమని పెద్దలు చెప్పి ఉంటారు. చాతుర్మాస్య దీక్షల్లో భాగంగా ఒక నెల ఆకుకూరలు, ఒక నెల పాల పదార్థాలు%ొ% ఇలా కొన్నిటిని నిషేధించడంలోనూ ఇదే మూలంగా చెప్పొచ్చు. ఎందుకంటే వానకాలం ఆకుకూరలు కూడా బాగా కలుషితం అవుతాయి. నేలకు తక్కువ ఎత్తులో ఉండే వీటి ఆకులు ఎక్కడెక్కడి నుంచో కొట్టుకొచ్చే వాన నీళ్లలో మునుగుతుంటాయి. ఇది ప్రమాదం కలిగించే విషయం. ఇక, సాధారణంగా వానకాలంలో జీర్ణశక్తి మందగిస్తుంది. మాంసం తినం కాబట్టి, ఆ స్థానంలో శరీరానికి శాకాహార ప్రొటీన్ అందించాలి. దానికి శనగలు చక్కని పరిష్కారం.

ఇందులో మాంసకృత్తులతో పాటు, పీచు ఎక్కువగా ఉంటుంది. ఐరన్, కాల్షియం, జింక్, మెగ్నీషియంలాంటి సూక్ష్మపోషకాలూ అందుతాయి. నానబెట్టడం వల్ల ఇందులోని ఫైటిక్ యాసిడ్ స్థాయులు తగ్గిపోతాయి. మాంసకృత్తుల్ని శరీరం శోషించుకోవడాన్ని ఈ యాసిడ్ తగ్గిస్తుంది. నానబెట్టి, ఉడికించి తింటే గ్యాస్ కూడా రాదు. ముఖ్యంగా శనగలు మొలకెత్తడం వల్ల అందులోని పోషక విలువలు అధికమవుతాయి. ఇక, శ్రావణ మాసంలో పూజలు, వేడుకలు అధికంగా ఉంటాయి. ఉపవాసాలు, వేళకు తినలేకపోవడాలు కూడా ఎక్కువే కాబట్టి.. శాకాహారులకు మరింత బలాన్ని చేకూర్చేందుకు శనగలను ఆహారంలో భాగం చేశారని చెప్పొచ్చు. ఇక ఈ శనగల్ని ఎలా తిన్నా మేలే. కాస్త ఉడికించి కీర, క్యారెట్ ముక్కలు జతచేసి సలాడ్‌లాగా తినొచ్చు. లేదంటే పసుపు, జీలకర్ర, ఆవాలు, ఇంగువ, అల్లం ముద్దతో తాలింపు వేసి%ొ% గుగ్గిళ్లు చేసుకోవచ్చు. ఈ సమయంలో అల్లం, జీలకర్ర, ఇంగువలాంటివి జీర్ణాశయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. అలాగే హంగ్‌కర్డ్‌లో%ొ% ఉడకబెట్టిన శనగలు, క్యారెట్ తురుము, బీట్‌రూట్ తురుము, జీలకర్ర పొడి, ఇంగువ, ఉప్పు, మిరియాల పొడి కలుపుకొని తిన్నా రుచిగా ఉంటుంది. ఇలా రోజుకు ఒక చిన్నకప్పు తినొచ్చు. శనగలు పొట్ట నిండిన భావనను కలిగించి, బరువు తగ్గేందుకూ సాయపడతాయి.

## ఆరోగ్యాన్ని తెంచుకు తిందాం.. సీతాఫలంతో ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలో!

శావణం వెళ్లింది. భాద్రపదం వచ్చింది. వినాయకుడి పాలవెల్లికి పచ్చిగా వేలాడే సీతాఫలాలు%ొ% మళ్లీ వారానికల్లా తియ్యగా మారి నోరూరిస్తాయి. మధుర ఫలం అన్నపేరు మామిడి తర్వాత సీతాఫలానికే ఇవ్వాలన్నది ఈ పండు అభిమానుల డిమాండ్. ఇంకోమాట చెప్పాలంటే రెంటికి రెండూ మధుర ఫలాలే%ొ% అంటారు కూడా. లోపల నలుపు తెలుపులో కనిపించే ఈ పండు ప్రయోజనాలు మాత్రం హోళీ రంగులంత వైవిధ్యం.

ఆరోగ్యం చెట్లకు కాస్తుందా%ొ% మనం సంపాదించుకోవాలిగానీ అన్నమాట మనకు నిజమే అనిపిస్తుంది. కానీ, సీతాఫలం విషయంలో మాత్రం దీన్ని కాస్త సడలించవచ్చు. నిజంగా చెట్టుకు తెంచుకు తిని ఆరోగ్యాన్ని సంపాదించుకునేలా బోలెడు పోషకాలు

ఉన్నాయిందులో. యవ్వనంగా కనిపించేందుకు, రోగనిరోధక శక్తి పెంచుకునేందుకు, క్యాన్సర్లను నివారించేందుకు, ఒత్తిడిని చిత్తు చేసేందుకు ఇది ఎంతగానో తోడ్పడుతుంది.

ఈ పండులో పుష్కలంగా ఉండే విటమిన్-సి, యాంటి ఆక్సిడెంట్లు చర్మాన్ని నునుపుగా యవ్వనంగా ఉంచేందుకు, చర్మ కండరాలను బిగుతుగా ఉండేలా చూసేందుకు సాయపడతాయి.

ఇందులో ఉండే విటమిన్ బి6 మూడ్ బూస్టర్‌గా ఉపయోగపడుతుంది. దిగులు, కుంగుబాటు, ఒత్తిడిలాంటి వాటిని దూరం చేస్తుంది.

ఈ ఫలంలోని పొటాషియం, మెగ్నీషియం రక్తపోటును నియంత్రణలో ఉంచుతాయి. ఒక కప్పు గుజ్జులో.. రోజువారీ తీసుకోవలసిన దాంట్లో 10 శాతం పొటాషియం, 6 శాతం మెగ్నీషియం ఉంటాయి. ఇవి గుండె కవాటాలను వెడల్పు చేసేందుకు తోడ్పడతాయి. దీనివల్ల అధిక రక్తపోటును నియంత్రించవచ్చు. తద్వారా గుండె ఆరోగ్యానికి మేలు జరుగుతుంది.

ఇందులో పీచు పదార్థాలు ఎక్కువ. చక్కని జీర్ణ వ్యవస్థకు ఇవి తోడ్పడుతాయి. సీతాఫలంలోని కరిగే పీచులు మంచి బ్యాక్టీరియా పెరుగుదలకు, తద్వారా జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి తోడ్పడుతాయి.

ఈ పండులో ఉండే క్యాటచీన్, ఎపిక్యాటచీన్, ఎపిగాలో క్యాటచీన్ లాంటి ఫ్లేవనాయిడ్లు క్యాన్సర్ నివారణకు ఉపకరిస్తాయి. మూత్రాశయం, రొమ్ము, పొట్ట, పెద్దపేగు క్యాన్సర్లను నివారించడంలో బాగా సహకరిస్తాయి. ఇందులో ఉండే కారెనాయిక్ యాసిడ్ దీర్ఘకాలికంగా ఉండే వాపుల్ని తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. క్యాన్సర్, గుండెజబ్బుల నియంత్రణలో ఉపయోగపడుతుంది.

నిండైన రంగుల్లో

సాధారణంగా మనం సీతాఫలాన్ని ఆకుపచ్చ రంగు చెక్కు, తెలుపు గుజ్జు, నలుపు గింజలతోనే చూస్తాం. కానీ ఎరుపు రంగులో ఉండే రెడ్ కస్టర్డ్ యాపిల్, ఊదా రంగులో ఉండే పర్పుల్ కస్టర్డ్ యాపిల్, నారింజ గులాబీల కలబోతగా కనిపించే పింక్ బ్లష్ రకాలు ఇందులో చూసేందుకు విభిన్నంగా కనిపిస్తాయి.

ఉష్ణమండల, సమ సీతోష్ణమండల ప్రాంతాల్లో పండే వీటి శాస్త్రీయ నామం అనోనా స్క్వామోసా. ఈ పండ్లను నేరుగా తినడంతో పాటు జ్యూస్‌లు, స్మూతీలు, ఐస్‌క్రీంలు, మిల్క్ షేక్‌లు, స్వీట్ల తయారీలో వాడతారు. వీటి గింజల నూనెను తలకు ఉపయోగిస్తారు. చర్మ సౌందర్య ఉత్పత్తులు, గాయాలకు రాసే పూతల తయారీలోనూ వాడతారు.

రావణుడు ఎత్తుకుపోయేటప్పుడు సీతమ్మ ధారాపాతంగా ఏడవడం వల్ల నేల మీద పడ్డ కన్నీటి బొట్ల నుంచి ఈ చెట్టు పుట్టడం వల్ల సీతాఫలం అని పిలుస్తారని ఓ జానపద కథ. వనవాస సమయంలో సీతమ్మ ఈ పండ్లను ఇష్టంగా తినడం వల్ల ఆమె పేరు వచ్చిందని మరో గాథ. చలవ చేసే స్వభావం ఉన్నది, చల్లగా ఉండే కాలంలో వచ్చేదీ కనుక శీ(సీ)తాఫలం అంటారనీ చెబుతారు.

## రోజు ఒక అరటిపండును నెల రోజులు వరుసగా తినండి..

అరటి పండ్లు పోషకాహారంలో భాగంగా తీసుకుంటారు. చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తినగలిగే పండు అరటి పండే. అరటిపండ్లలో విటమిన్-బి3, బి6, బి12 వంటి పోషకాలు

ఉంటాయి. ఇవి మాత్రమే కాకుండా మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలు కూడా ఉంటాయి. రోజూ ఒక అరటిపండును నెల రోజులు క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఊహించని ఫలితాలు ఉంటాయని, కొన్ని వ్యాధులు నయం అవుతాయని అంటున్నారు ఆహార నిపుణులు. అవేంటో తెలుసుకుంటే..

అరటి పండును నెలరోజులు తింటే..

అరటిపండును ఒక నెలపాటు నిరంతరం తినడం వల్ల పొట్టకు చాలా ప్రయోజనం చేకూరుతుంది. ఇది జీర్ణ శక్తిని మెరుగుపరుస్తుంది. మలబద్ధకానికి సంబంధించిన సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది.

అరటిపండు బీపీని అదుపులో ఉంచుతుంది. రోజూ ఒక అరటిపండు తింటే కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. ఇది మూత్రపిండాల పనితీరును కూడా మెరుగుపరుస్తుంది.

అరటిపండు రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇందులో మెగ్నీషియం, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకల ఆరోగ్యానికి సహాయపడతాయి.

పోషకాలు..

ఒక మీడియం సైజ్ అరటిపండును రోజూ తింటే దాన్నుండి లభించే పోషకాలు కింది విధంగా ఉంటాయి.

కేలరీలు.. 105
కార్బోహైడ్రేట్స్.. 27గ్రాములు
ఫైబర్.. 3 గ్రాములు
చక్కెరలు.. 14 గ్రాములు
ప్రోటీన్.. 1గ్రాము
సోడియం.. 1.18 మి.గ్రా
పొటాషియం.. 4.22మి.గ్రా

అరటిపండులో కొవ్వులు ఏమీ ఉండవు.

(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు అందించడం జరుగుతుంది. ఏదైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించండి.)

## రాగులు తింటే ఎన్నో లాభాలు?

రాగులు చిరు ధాన్యాలలో ఒకటి. వీటిని ఫింగర్ మిల్లెట్ అని పిలుస్తారు. రాగులలో కాల్షియం, ఐరన్ తో పాటూ బోలెడు పోషకాలు ఉంటాయి. కొన్ని ప్రాంతాలలో రాగులను రాగి సంగటి, రాగి అంబలి తయారు చేసుకుని తీసుకుంటారు. మరికొందరు రాగి రొట్టెలు, రాగి లడ్డులూ, రాగి పిండితో వివిధ రకాల ఆహార పదార్థాలు తయారు చేసుకుని తింటారు. అయిచే రాగులను ఆహారంలో తీసుకుంటే కలిగే ప్రయోజనాలేంటి? తెలుసుకుంటే..

రాగులలో ఐరన్, కాల్షియం, ప్రోటీన్, భాస్వరం, అధిక ఫైబర్ ఉంటాయి. ఇది శరీరానికి ఆరోగ్యాన్ని చేకూర్చడంతో పాటూ మలబద్ధకాన్ని నివారిస్తుంది.

రాగులు సహజమైన గ్లూటెన్ ఫ్రీ ఆహారం. గ్లూటెన్ సైడ్ ఎఫెక్ట్స్ లేదా అలెర్జీ ఉన్నవారు, ఉదరకుహర వ్యాధి ఉన్నవారు రాగులను తీసుకోవచ్చు. ఇది పోషకాల శోషణను పెంచుతుంది. పాలు తీసుకోలేని వారు రాగులు తీసుకోవండ వల్ల మంచి ఫలితాలు ఉంటాయి. కాల్షియం, పాస్పరస్, మెగ్నీషియం ను ఇది అందిస్తుంది.

రాగులలో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. ఈ కారణంగా ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఇది చక్కెరను నెమ్మదిగా రక్తప్రవాహంలోకి విడుదల చేస్తుంది. ఎక్కువసేపు కడుపు నిండుగా ఉన్న ఫీల్ ఇస్తుంది. అతిగా తినడాన్ని నియంత్రిస్తుంది.

మధుమేహం ఉన్నవారికి రాగులు చాలా అద్భుతమైన ధాన్యం. ఇందులో ఉండే ఫైబర్ కంటెంట్ కార్బోహైడ్రేట్స్ ను నెమ్మదిగా గ్రహించేలా చేస్తుంది. ఇది రక్తంలో షుగర్ లెవల్స్ బ్యాలెన్స్ గా ఉండటంలో సహాయపడుతుంది. ఇందులో ఉండే అమైనో యాసిడ్స్ ఇన్సులిన్ నిరోధకతను మెరుగుపరుస్తుంది. డయాబెటిస్ నియంత్రణకు సహాయపడుతుంది.

రాగులలో పాలీఫెనాల్స్, టానిన్లు, ఫైటేట్స్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని, మెదడు దెబ్బతినడానికి కారణమయ్యే ఫ్రీ రాడికల్స్ ను తొలగించడంలో సహాయపడతాయి. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గించడం ద్వారా క్యాన్సర్, గుండె జబ్బులు, న్యూరోడెజెనరేటివ్ డిజార్డర్స్ వంటి వ్యాధులను నివారించడంలో సహాయపడతాయి.

(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు అందించడం జరుగుతుంది. ఏదైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించండి.)

## రోజూ ఉదయాన్నే ఓట్ మీల్ తింటే ఏం జరుగుతుంది?

### ఆహార నిపుణులు చెప్పిన నిజాలివీ..!

ఆహారం శరీరానికి శక్తి వనరు. ప్రతి ప్రాణికి ఆహారం తప్పనిసరిగా ఉండాల్సిందే. అయితే ఆరోగ్యకరమైన ఆహారంలో చాలా ఎంపికలు ఉన్నాయి. వాటిలో ఓట్ మీల్ కూడా ఒకటి. ఈ మధ్య కాలంలో డైటింగ్ చేసేవారు ఎక్కువగా ఓట్ మీల్ ను తీసుకుంటున్నారు. అయితే ఓట్ మీల్ ను ప్రతి రోజూ ఉదాయాన్నే తీసుకుంటే చాలా ప్రయోజనాలు ఉంటాయని ఆహార నిపుణులు చెబుతున్నారు. అవేంటో తెలుసుకుంటే..

### పోషకాలు..

ఓట్ మీల్ లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో ఫైబర్, ప్రోటీన్, ఐరన్, జింక్, మెగ్నీషియం వంటి అనేక విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. ఇవి శరీరానికి పోషణను ఇస్తాయి.

### జీర్ణశక్తి..

ఓట్ మీల్ లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను సాఫీగా ఉంచుతుంది. మలబద్ధకం వంటి సమస్యలను దూరం చేయడంలో సహాయపడుతుంది. ప్రతిరోజూ ఓట్ మీల్ తీసుకునే వారి జీర్ణశక్తి బలంగా ఉంటుంది.

### బరువు..

బరువు తగ్గాలని అనుకునేవారు ఓట్ మీల్ తీసుకుంటే చాలా మంచిది. ఇందులో ఉండే ఫైబర్ ఎక్కువ సేపు కడుపును నిండుగా ఉంచుతుంది. అతిగా తినడాన్ని నివారిస్తుంది. ఓట్ మీల్ లో భాగంగా తీసుకునే పండ్ల వల్ల శరీరానికి అదనపు ఫైబర్, విటమిన్లు కూడా అందుతాయి. ఇవన్నీ బరువు తగ్గడంలో సహాయంగా ఉంటాయి.

### గుండె ఆరోగ్యం..

ఓట్ మీల్ లో కరిగే ఫైబర్ ఉంటుంది. ఇది శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. తద్వారా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

### ఎనర్జీ..

ఓట్ మీల్ లో కార్బోహైడ్రేట్లు కూడా ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని అందించడంలో సహాయపడతాయి. ఉదయాన్నే ఓట్ మీల్ తీసుకుంటే రోజంతా ఎనర్జిటిక్ గా ఉండవచ్చు.

(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు అందించడం జరుగుతుంది. ఏదైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించండి.)

మీ
కట్టా శివసుబ్రమణ్యం, డైరెక్టర్
8520007444

20 YEARS నేటిధాత్రి ANNIVERSARY

20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 ఏళ్ల వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు, ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...

మీ
కట్టా రాఘవేంద్ర రావు, ఎడిటర్
9908658888, 8297779999


# "సివిల్ సప్లై" ప్రక్షాళన జరిగే(నా)..!

# కలుపుతున్నారా! విడదీస్తున్నారా!!

భీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

## మిల్లర్ల మధ్య అగాధం పెంచుతున్నారా!

రా రైస్ మిల్లర్లు

- డిఫాల్టర్లు ఎక్కువగా బాయిల్డ్ మిల్లర్లే వున్నారు.
- వారితో మాత్రమే చర్చలు జరిపి ఏం సంకేతాలు పంపిస్తున్నారు.

- హాలు సరిపోదని బాయిల్డ్ మిల్లర్ల సమావేశంతో మమ అనిపించారు.
- హాలు చిన్నదన్న సాకుతో రా రైస్ మిల్లర్లను దూరం పెడుతారా!

బాయిల్డ్ రైస్ మిల్లర్లు

- తక్కువ సంఖ్యలో వున్న యూనియన్ తో చర్చలతో ఏం సందేశమిస్తున్నారు.
- కమిషనర్ తో చర్చలకు హాజరైన యూనియన్ లీడర్లే వేల కోట్ల బకాయిలు న్నారు.

- కమిషనర్ నిర్ణయం ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తుంది.
- మంత్రులను రాజకీయంగా ఇబ్బందుల పాలు చేస్తుంది.
- మిల్లర్ల తో మాట్లాడితేనే వారి సమస్యలు మంత్రులకు తెలుస్తుంది.
- కమిషనర్ మాత్రమే జోక్యం చేసుకుంటే మొదటికే మోసం వస్తుంది.

- సబ్ కమిటీ మిల్లర్లందరినీ ఏకతాటిపైకి తేస్తుందా లేదా!
- రా రైస్ మిల్లర్లు వేరు, బాయిల్డ్ రైస్మిల్లర్లు వేరు.
- రెంటికీ వేరు వేరు సంఘాలున్నాయి.
- బాయిల్డ్ మిల్లర్ల యూనియన్‌తో చర్చలు జరిపితే సరిపోతుందా!
- రా రైస్ మిల్లర్లతో చర్చలు చేయరా!
- రా రైస్ మిల్లర్లు అడిగితే రేపు పిలుస్తామన్నారు.
- ఆ రేపు వెళ్లిపోయి వారం రోజులకొస్తోంది.
- ప్రభుత్వం వడ్లు సేకరించే పని మొదలు పెట్టింది.
- తెలంగాణలో రా రైస్ మిల్లర్ల సంఖ్య ఎక్కువ.
- బాయిల్డ్ రైస్ మిల్లర్లు తక్కువ.
- డిఫాల్టర్లకు వడ్లు ఇవ్వము అని మళ్లీ వారితోనే చర్చలు జరిపడాన్ని సబ్ కమిటీ ఎలా సమర్థించుకుంటుంది.
- సబ్ కమిటీ నిర్ణయం మిల్లర్ల మధ్య మరింత దూరం పెంచదా!
- ఆధిపత్యపోరుకు దారి తీయదా!
- వారిని కూడా పిలిచి మాట్లడలేరా!
- ప్రతిపక్షాలకు మళ్ళీ ఆయుధమిచ్చినట్లౌతుంది.
- ప్రభుత్వం విమర్శల పాలౌతుంది.
- పెద్ద ఎత్తున ఆరోపణలు ఎదుర్కోవాల్సి వస్తుంది.
- రెండు రకాల మిల్లర్ల సమావేశం మంత్రుల సాక్షిగా జరగాలి.
- ఏక కాలంలో ఒకే వేదికపై సమస్యలు వినాలి.
- రా రైస్ మిల్లర్ల సమస్యలు కూడా తెలుసుకునే ప్రయత్నం చేయాలి.
- మిల్లర్ల వ్యవస్థలో ఆధిపత్య దోరణికి ఫుల్ స్టాప్ పడాలి.
- మొత్తంగా ప్రభుత్వానికి రావాల్సిన బకాయిలు వసూలు కావాలి.
- మిల్లర్ల దోపిడీకి అడ్డుకట్ట వేయాలి.
- దళారులు దోచుకుపోకుండా చూడాలి.
- మిల్లర్ల మధ్య విభజన లేకుండా సమన్వయపర్చాలి.

హైదరాబాద్,నేటిధాత్రి:
రాష్ట్ర ప్రభుత్వం మిల్లర్లతో జరిపే చర్చల్లో కొన్ని తప్పులు దొర్లుతున్నాయి. మిల్లర్ల మధ్య అగాధాలకు కారణమౌతున్నాయి. వారి మధ్య దూరం మరింత పెంచేందుకు దారి తీస్తున్నాయి. తెలంగాణలో మిల్లర్లు రెండు రకాలు. మిల్లర్లతో సబ్ కమిటీ సాగించిన చర్చల్లో వారిని కలుపుతున్నారా? విడదీస్తున్నారా? అన్న సందేహాన్ని మిల్లర్లు వ్యక్తం చేస్తున్నారు. కమిటీకి చైర్మన్‌గా వ్యవహరిస్తున్న కమీషనర్ చర్యలు పరోక్షంగా సబ్ కమిటీకి చెడ్డపేరు తెచ్చేలా వుందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. తెలంగాణలో రా రైస్ మిల్లర్లు, బాయిల్డ్ రైస్ మిల్లర్లు వున్నారు. రెండు దశాబ్దాల క్రితం వరకు బాయిల్డ్ రైస్ మిల్లులే తెలంగాణలో ఎక్కువగా వుండేది. కాని ఇప్పుడు రా రైస్ మిలర్ల సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది. రా రైస్ మిల్లుల సంఖ్యతో పోల్చితే బాయిల్డ్ రైస్ మిల్లులు నాలుగో వంతు కూడా వుండవు. కాని యూనియన్ మాత్రం బాయిల్డ్ రైస్ మిల్లర్ల చేతిలోనే వుంది. ఆ విషయంలో ఎప్పుడూ రా రైస్ మిల్లర్లు కూడా పెద్దగా పట్టించుకోలేదు. కాని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చర్చలకు పిలిచిన సందర్భంలో బాయిల్డ్ రైస్ మిల్లర్లను మాత్రమే పిలిచారు. వారితో కమీషనర్ చర్చలు జరిపారు. ఈ విషయం తెలుసుకున్న రా రైస్ మిల్లర్లు మాతో సమావేశం ఎందుకు నిర్వహించలేదని ప్రశ్నించారు. అప్పుడు కమీషనర్ చెప్పిన సమాధానం విని రా రైస్ మిల్లర్లు ఆశ్చర్యపోయారట. మిల్లర్లతో సమావేశానికి అవసరమైన హాలు చిన్నది కావడం వల్ల బాయిల్డ్ రైస్ మిల్లర్లను మాత్రమే ఆహ్వానించడం జరిగిందన్నారట. పైగా ఒకటి రెండు రోజుల్లో రా రైస్ మిల్లర్లతో కూడా సమావేశం వుంటుందని చెప్పి పంపించారట. కాని ఇంత వరకు రా రైస్ మిల్లర్లకు ప్రభుత్వం నుంచి పిలుపు రాలేదు. సబ్ కమిటీ పేరుతో ఎలాంటి సమచారం అందలేదంటున్నారు. అసలు సమావేశానికి హాలే సమన్య అయినప్పుడు ఎక్కడైనా నిర్వహించుకోవచ్చు. ఏ హోటల్‌లోనైనా సమావేశం నిర్వహించుకోవచ్చు. మిల్లర్లతో ప్రభుత్వం జరిపే చర్చల్లో రహస్యం ఏమీ లేదు. రహస్య మంతనాలు చేసేదేమీ వుండదు. అలాంటప్పుడు ప్రభుత్వం ఎక్కడైనా మిల్లర్లతో సమావేశం నిర్వహించుకోవచ్చు. అంతే కాదు ప్రజా భవన్‌లో వేలాది మంది కూర్చునే హాల్స్ కూడా వున్నాయి. అక్కడ ఏర్పాటు చేసినా సరిపోయేది. కాని కేవలం హాల్ పేరు చెప్పి రా రైస్ మిల్లర్లను సబ్ కమిటీ పిలవకపోవడాన్ని రా రైస్ మిల్లర్లు తప్పు పడుతున్నారు. తమకు ప్రభుత్వంలో గుర్తింపు లేదా? అని ఆందోళన చెందుతున్నారు. రేపే మీతో సమావేశం ఏర్పాటు చేస్తామని మాట ఇచ్చిన కమీషనర్ నుంచి ఇంత వరకు ఎలాంటి సమాచారం అందలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓ వైపు రైతులు రైతువేదికల వద్ద వడ్లు అమ్ముతున్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసింది. ఇంకెప్పుడు తమతో ప్రభుత్వం సమావేశం ఏర్పాటు చేస్తుందని వారు ప్రశ్నిస్తున్నారు. ఇక ప్రభుత్వం బకాయిదారులైన మిల్లర్లకు వడ్లు ఇవ్వొద్దని నిర్ణయం తీసుకున్నది. దానిపై అధికారిక ప్రకటన కూడా చేసింది. మళ్లీ డిఫార్టర్లు ఎక్కువగా వున్న బాయిల్డ్ రైస్ మిల్లర్లనే చర్యలకు ఆహ్వానించడం వెనుక ఉద్దేశ్యమేమిటని రా రైస్‌మిల్లర్లు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వంతో చర్చలకు హాజరైన బాయిల్డ్ రైస్ మిల్లర్ల ప్రతినిధులే డిఫార్టర్లలో వున్నారని అంటున్నారు. సబ్ కమిటీతో సమావేశమైన మిల్లర్లు నాయకులే ప్రభుత్వానికి వేల కోట్లు బాకీ వున్నారన్న విషయాలు కూడా వెలుగులోకి వస్తున్నాయి. అలాంటి వారితో చర్చలు జరిపి ప్రభుత్వం ఏం సందేశం పంపుతోందని రా రైస్ మిల్లర్లు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వానికి బాకీ పడిన మిల్లర్లలో ఎక్కువ శాతం బాయిల్డ్ రైస్ మిల్లర్లే అధికంగా వున్నారని తెలుస్తోంది. ఎక్కువగా వున్న రా రైస్ మిల్లర్లలో తక్కువ డిఫాల్టర్లు వుంటే, తక్కువ సంఖ్యలో వున్న బాయిల్డ్ రైస్ మిలర్లలో ఎక్కువ డిఫాల్టర్లు వున్నారని అంటున్నారు. అలాంటి సమయంలో అసలు డిఫాల్లర్లను చర్చలకు పివడం వెనుక ఆంతర్యమేమిటని ప్రశ్నిస్తున్నారు. ఒక వేళ ప్రభుత్వం మిల్లర్లతో చర్చలు జరపాలనుకుంటే రెండు రకాల మిల్లర్లతో ఏక కాలంలో సమావేశం నిర్వహించాలి. కాని కేవలం బాయిల్డ్ రైస్ మిల్లర్లనే సమావేశానికి ఆహ్వానించడంతో రా రైస్ మిల్లర్ల మీద అపోహలు ఏర్పడే ప్రమాదముంది. డిఫార్టర్లు రా రైస్ మిల్లర్లు వున్నారనే సంకేతాలు వెళ్లే అవకాశం వుంది. అందుకే తాము కూడా ప్రభుత్వంలో జరిగే చర్చల్లో పాల్గొంటే ఈ విషయం సబ్ కమిటీకీ తెలిసేదని రా రైస్ మిల్లర్లు వాపోతున్నారు. ఇక్కడ కూడా తమకు అన్యాయమే జరగడం బాదాకరమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వానికి ఈ విషయం తెలిసి చేసిందా? లేక తెలియక చేసిందా? అదే స్పష్టతనివ్వాలని కోరుతున్నారు. కమీషనర్ మిల్లర్లకు పిలుపులో ఈ వివక్షత ఎందుకు ప్రదర్శించారన్నదానిపై వివరణ కావాలని రా రైస్ మిల్లర్ల కోరుతున్నారు. ఈ సీజన్‌లో ఇక రా రైస్ మిల్లర్లతో సమావేశం లేదని చెప్పదల్చుకుంటే ఆ విషయమైనా స్పష్టంగా చెప్పాలని కోరుతున్నారు. ఒక వేళ మిర్లర్లలో రెండు రకాలు వున్నాయని తెలిసినా, యూనియన్ పరంగా ఒకే వర్గాన్ని పిలిస్తే సరిపోతుందని అనుకున్నారా? లేక ఆ యూనియన్‌లోనే అన్ని రకాల మిల్లర్లు వున్నారన్న సమాచారంతో చర్చలకు పిలిచారా? తెలియాల్సిన అవసరం వుందన్నారు. ఎందుకంటే అటు రా రైస్ మిల్లర్ల సంఘం వేరు. ఇటు బాయిల్డ్ రైస్ సంఘం వేరుగా వున్నాయి. ఏ రకమైన మిల్లర్లు వారి సమస్యలను వ్యక్తం చేస్తారు. వారి వారి సమస్యలు వేరుగా వుంటాయి. ఒకరి సమస్యలు మరొకరు ప్రస్తావించే అవకాశం వుండదు. రాదు. అలాంటప్పుడు రెండు యూనియన్లకు ఏక కాలంలో పిలుపులు రావాల్సి వుండే. కాని రాలేదు. ప్రభుత్వానికి రా రైస్ మిల్లర్లు తమను కూడా చర్చలకు పిలవాలని కోరారు. అయినా ప్రభుత్వం నుంచి గాని, సబ్ కమిటీ నుంచి ఇంత వరకు ఎలాంటి స్పందన రాలేదు. రేపు మీతో సమావేశమౌతామని కమీషనర్ చెప్పి ఇప్పటికి వారం రోజులు దాటిపోతుంది. అయినా ఎలాంటి స్పందన రాలేదు. తెలిసి చేసినా తెలియకుండా చేసినా సబ్ కమిటీ సమావేశం మూలంగా రెండు యూనియన్ల మధ్య మరింత దూరం పెరిగే అవకాశం వుంది. ఇది తెలిసి జరిగినా తెలియక జరిగినా ఇరు వర్గాలకు నష్టమే జరుగుతుంది. పైగా రెండు యూనియన్ల మధ్య అగాధానికి దారి తీస్తుంది. ఆధిపత్యపోరుకు మరింత ఆజ్యం పోసినట్లౌతుందంటున్నారు. ప్రభుత్వం రెండు యూనియన్ల మధ్య సయోధ్య కుదిర్చాల్సిన సమయంలో సబ్ కమిటీతో జరిగిన చర్చలకు బాయిల్డ్ రైస్ మిల్లుల సంఘానికే ప్రాధాన్యతనిచ్చినట్లైంది. వారికి పెద్ద పీట వేసినట్లైంది. ఇది రెండు యూనియన్లపై ప్రభావం చూపుతుందని రా రైస్ మిల్లర్లు అంటున్నారు. నిజానికి మిల్లర్ల సమస్యలు మంత్రులకు రాజకీయ నాయకులకు తెలుస్తుంది. కాని కమీషనర్‌కు తెలిసే అవకాశం లేదు. మంత్రులకు నేరుగా మిల్లర్లతో ప్రజా సంబంధాలు, రాజకీయ సంబంధాలుంటాయి. దాంతో ఎప్పటికప్పుడు వారి వారి సమస్యలు మంత్రుల దృష్టికి వెళ్ల అవకాశం వుంటుంది. మిల్లర్లతో సమావేశంలో కమీషనర్ మాత్రమే జోక్యం చేసుకుంటే మొదటికే మోసం వస్తుందనే అభిప్రాయాన్ని మిల్లర్లు వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి చర్యల వల్ల ప్రతిపక్షాలకే ప్రభుత్వమే ఆయుధం అందించినట్లౌతుంది మిలర్లు సూచిస్తున్నారు. ప్రభుత్వం విమర్శలపాలౌతుంది. పెద్దఎత్తున ఆరోపణలు ఎదుర్కొనే అవకాశం వుంది. రెండు రకాల మిల్లర్ల యూనియన్ ప్రనిధులతో ఏక కాలంలో మంత్రుల సాక్షిగా సబ్ కమిటీ సమావేశం సాగాలని రా రైస్ మిల్లర్లు కోరుతున్నారు. కేవలం బాయిల్డ్ రైస్ మిల్లర్ల సమస్యలు ఒక్కటే తెలుసుకుంటే సరైంది కాదు. రా రైస్ మిల్లర్ల సమస్యలు కూడా అదే వేదిక మీద తెలుసుకుంటే బాగుండేందని అభిప్రాయపడుతున్నారు. అలా జరిగితే మిల్లర్ల మధ్య వుండే ఆధిపత్యపోరుకు కూడా తెరపడే అవకాశం వుండేంటున్నారు. రెండు రకాల మిల్లర్ల ఏక కాల సమావేశంలో అసలు బకాయి దారులు ఎవరు? ఎవరెవరు ఎంతెంత బకాయిలు వున్నాయన్న సంగతి కూడా అప్పుడే వెలుగులోకి వచ్చే పరిస్థితి వుండేది. కాని సబ్ కమిటీని తప్పు దోవ పట్టించి ఇలాంటి సమావేశం నిర్వహించడం మూలంగా బకాయిలు పేరుకుపోయిన వారిలో భయం లేకుండాపోయే ప్రమాదం వుంది. అందువల్ల ఇప్పటికైనా సబ్ కమిటీ గాని, కమీషనర్‌గాని రా రైస్‌మిల్లర్లను కూడా పిలిచి చర్చలు జరిపితే బాగుంటుందని వారు కోరుతున్నారు.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999